



# వీరులు
# విశ్వాసపు

రండ ష్వాల్

**ఉపాధ్యాయుని పుస్తకం**

అన్ని వయసుల వారి కొరకు.

# విశ్వాసపు వీరులు

"పిల్లలు ముఖ్యం (చిల్డ్రస్ ఆర్ ఇంపార్టంట్)" నుండి ఆదివారపు బడి (సండే స్కూల్) యొక్క పాఠ్య ప్రణాళిక.

ఉపాధ్యాయుని పుస్తకం

అన్ని వయసుల వారి కొరకు.

యూనిట్ 1: పాఠాలు 1-13

వెబ్:

www.ChildrenAreImportant.com/heroes/


## “పిల్లలు ముఖ్యం (చిల్డ్రస్ ఆర్ ఇంపార్టంట్)" బృందం మొత్తానికి మా ధన్యవాదాలు!

**ముఖ్య సంపాదకుడు:** Kristina Krauss

**క్రియేటివ్ టీం:** Abril Palacios Camacho, Dwight Krauss, Jennifer Sánchez Nieto, Julio Sánchez Nieto, Mike Kangas, Monserrat Duran Díaz, Suki Kangas, Verónica Toj, and Vickie Kangas.

Thanks to Rubén Dario for the wonderful music in this program.

**అనువాద బృందం:** Ali Atuha, Aline Xavier, Annupama Wankhede, Aroma Publications, Blessy Jacob, Carla Mayumi, Chrisbresnahan, David Raju, Ephraim Njuguna Mirobi, Finny Jacob, Geenav, Jacob Kuruvilla, Krauz1, Marcos Rocha, Mathew Das, Nassim Bougtaia, Paul Mwangi, Paul Septan, Rubina Rai, Sabrina Benny John, and SubtitleMe.

# పరిచయం

విశ్వాసపు వీరుల ఆదివారపు బడికి (హీరోస్ ఆఫ్ ఫెయిత్ సండే స్కూల్) స్వాగతం! హెబ్రీయులకు 11లో చెప్పబడిన విశ్వాసపు వీరులని మనకి చూడబోతున్నాము. మన శారీరక జీవితం కంటే మన ఆత్మీయ జీవితం ముఖ్యమైనది కాబట్టి, మనం ఒక విశ్వాసపు జీవితాన్ని ఎలా పొందాలో నేర్చుకోబోతున్నాము. జీవితంలోని సాధారణ నిర్ణయాల కంటే ఆత్మీయ నిర్ణయాలు ఎందుకు ముఖ్యమైనవో మనము పరిశీలించబోతున్నాము. దేవుని యందు విశ్వాసము ఉంచిన, దేవునితో మాట్లాడిన, మరియు దేవుని కొరకు జీవించిన పురుషులు మరియు స్త్రీల యొక్క జీవితాలను మనం పరిశీలించే సమయంలో ఈ ప్రశ్నలకు మనం ప్రతిస్పందించబోతున్నాము. వారు మన కొరకు ఒక ఉదాహరణ. కొన్ని సార్లు మనుషులు చేసే మంచి పనులు మనం చూస్తాము, ఇంకొన్ని సార్లు మనం వారు చేసే తప్పుల నుండి ఏంతో నేర్చుకుంటాము.

మేము ఈ తరగతులను చిన్న పిల్లల దగ్గరి నుండి పెద్ద పిల్లల వరకూ బోధిస్తున్నప్పటికీ, పాత నిబంధనలోని కొన్ని వినోదపూరిత విషయాలను వాళ్లతో పాటు మీరు కూడా నేర్చుకోవడంలో వున్న అందాన్ని చవిచూస్తారు. అన్నింటికీ మించి, ఈ సూత్రాలను మన రోజువారి జీవితాలకి ఏ విధంగా వర్తింపజేయాలో తెలియజెప్పే వినూత్న ఆలోచనలని చూడడం కూడా ఒక అద్భుతమైన విషయమని చెప్పవచ్చు. ఈ మొత్తం మెటీరియల్‌ని రాసే సమయంలో కూడా దేవుని గురించి మరియు క్రైస్తవ జీవితం గురించి నేర్చుకోవడంలో ఎంతో వినోదాన్ని పొందాము.

దేవుని యందు విశ్వాసము గురించి మనం మాట్లాడుకుంటున్నాము కాబట్టి, దాన్ని నిర్వచించడం ద్వారా మనం దీన్ని ప్రారంభిద్దాం. మనం ఉపయోగించే ప్రధానమైన వచనం ఏంటంటే, హెబ్రీయులకు 11:1 "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది." దేవుని యందు విశ్వాసము ఉంచడానికి మార్గం ఏంటంటే మనం ఆయనని చూడని సమయంలో కూడా ఆయన ఉనికి వుందనే విషయాన్ని ఖచ్చితంగా నమ్మడమే. విశ్వాసము దేవుని నుండి, సాధారణంగా బైబిల్ నుండి మనకి వస్తుంది. ఆ విశ్వాసముతోనే మనము ఆయనని, ఆయన యొక్క వాగ్దానాలని విశ్వసించి, ఆయన కోరిన పనులని-"దేవుని చిత్తాన్ని" నెరవేర్చగలము.

బైబిల్ అనేది క్రైస్తవులందరికీ అతి ముఖ్యమైన గ్రంథం, కాని ఇదొక పెద్ద గ్రంథం. మనలో అందరూ కూడా బైబిలుని పూర్తిగా చదవలేదు. కొన్ని సంఘటనలు ఎక్కడ, ఎప్పుడు జరిగాయో తెలుసుకోలేకుండా మన బోధకులం కూడా వాటి గురించి అయోమయానికి గురయ్యేటంతటి పెద్ద గ్రంథం ఇది. మరి ఇక పిల్లలకి ఎలా వుంటుందో ఊహించండి! కాబట్టి ఈ

విషయంలో మనకి తోడ్పడే విధంగా, మనం పాత నిబంధనని మరియు హెబ్రీయులకు 11లోని కథల యొక్క సమీక్షని చేయబోతున్నాం. ఇది మనం నేర్చుకొని, తరువాత దీన్ని మన ఆత్మీయ జీవితాల్లో ఒక భాగంగా చేయడం నేర్చుకుంటాము. పిల్లలు తేదీల గురించి మరియు సంఘటనల గురించి అయోమయానికి గురయ్యే వీలు లేకుండా వారు పాత నిబంధనలోని గ్రంథాల పేర్లు మరియు ముఖ్యమైన సంఘటనలను ఒక చారిత్రాత్మక క్రమపద్ధతిలో నేర్చుకుంటారు.

పాత నిబంధనని అధ్యయనం చేయదానికి ప్రధానమైన కారణం ఈనాడు మన జీవితానికి నేరుగా వర్తించే అద్భుతమైన కథలు మరియు సూచనలు మనకు లభిస్తాయి కాబట్టి. దేవునికి మరియు ఇతరులకి సేవ చేస్తూ మన రోజువారి జీవితంలో మనం సూపర్ హీరోలుగా వుండే విధంగా దేవుడు మనకి ఈ వ్యాక్యాన్ని ఇచ్చాడు.

మీరు దీన్ని అంగీకరించినట్లయితే, చిన్న పిల్లలు మరియు టీనేజి పిల్లల కొరకు ఉదాహరణగా ప్రతీ పాఠాన్ని ఇంటి దగ్గర, తరగతి గదిలో మరియు చర్చిలో మీ రోజువారి జీవితంలో వర్తింపజేయడమే మీ ప్రధాన లక్ష్యం. మీ విద్యార్థులు బైబిల్లోని విషయాలని కంఠస్థం చేయబోతున్నప్పటికీ, ప్రతీవారం వాటిని వారి చేత వాస్తవంగా జీవింపజేయడమే ప్రధాన లక్ష్యం. వారు తమ రోజువారి జీవితంలో ఈ పాఠాలను ఎలా ఆచరించగలరో అనే దాని మీద దృష్టి పెట్టడమే మీ పని. ఇప్పుడు మాకు మీ జవాబు కావాలి. ఈ గమనిక 10 సెకండ్లలో మాయమవుతుంది. ఈ "విశ్వాసపు వీరులు" బోధన ద్వారా మీ చుట్టున్న పిల్లలకి మీరు మార్గదర్శనం చేస్తున్న సమయంలో మీ జీవితాన్ని దేవుడు ఆశీర్వదించు గాక.

ప్రేమతో


"పిల్లలు ముఖ్యం (చిల్డ్రన్ ఆర్ ఇంపార్టంట్)" యొక్క క్రియేటివ్ టీం.



# ఈ మెటీరియల్‌ని ఎలా ఉపయోగించాలి

## అవసరం అనే కథ/పరిష్కారము

*"తమ విద్యార్థులకి జ్ఞానాన్ని అందించేవాడు మాత్రమే గొప్ప ఉపాధ్యాయుడు కాదు, కాని వారికి ఆ జ్ఞానం మీద ఆసక్తిని రేకెత్తించి వారంతట వారే దాన్ని అన్వేషించేలా చేసేవాడు గొప్ప ఉపాధ్యాయుడు." -ఎం.జె. బెర్రిల్.*




మీ విద్యార్థులకి సంబంధించినంత వరకు తరగతి గదిలో కేవలం వారు శ్రద్ధ వహించడం మాత్రమే కాదు, ఈ బోధనని వారి జీవితాల్లో వర్తింపజేయడనేది చాలా ముఖ్యం, దీని కోసం వారికి ఒక ప్రేరణ అవసరం. పిల్లలకి మిఠాయిలు మరియు బహుమతులు పంచి పెట్టడం ద్వారా లేదా వారు శ్రద్ధ వహించనప్పుడు శిక్షించడం ద్వారా పిల్లలకి ప్రేరణ కలిగించే ప్రయత్నాలు చాలా మంది చేస్తారు. ఈ రెండు పద్ధతులు వారు తరగతిలో మంచి ప్రవర్తనని కలిగివుండేలా చేస్తాయేమో గాని, ఒక్కసారి వారు ఇంటికి తిరిగి వెళ్ళిన తరువాత ఈ సూత్రాలని వారు వారి జీవితాల్లో ఆచరించేలా మాత్రం వారిని ప్రేరేపించవు. క్రైస్తవ చర్చీలలోని ఉపాధ్యాయుల రూపంలో పిల్లలు పెద్దవాళ్ళ సమావేశాలని భంగపరచకుండా ఉండటానికి వాళ్ళనేం మనం వినోదపరచడం లేదు. కాని దానికి బదులుగా, దేవుడిని అనుసరించి, తెలుసుకొని ఆయనకి సేవ చేసే ఒక కొత్త తరం విశ్వాసులని పెంచడానికి మనం ప్రయత్నిస్తున్నాము. ఇది మనకి కొంచెం కష్టతరమైన పని అయినప్పటికీ అద్భుతమైన విషయం ఏంటంటే, దేవుడు మన కన్నా ఎక్కువగా ప్రతీ పిల్లవాడినీ సంరక్షిస్తాడు. అంతేకాకుండా ఈ కార్యాన్ని కొనసాగించడానికి మనకి తన శక్తినీ, ప్రతీ పిల్లవాడి యొక్క జీవితాన్ని ప్రేరేపించి వారికి సాయం చేయడానికి వీలుగా తన జ్ఞానాన్ని మనకి ధారపోస్తాడు.

విద్యార్థులకి మీరు ప్రేరణ కలిగించడంలో మీకు సాయం చేయడానికి వీలుగా మరియు విద్యార్థులు తమకు గల దేవుని అవసరాన్ని అనుభూతి చెంది, వారు నేర్చుకుంటున్న దానిని ఇంటి దగ్గరి వారి నిజ జీవితాలకి వర్తింపజేసుకోవడానికి సహాయపడేలా "అవసరం అనే కథని" ప్రతీ పాఠం యొక్క ఆరంభంలో మేము పొందుపరిచాము. ప్రతీ కథలో మేము

సృష్టించిన 5 కల్పిత పాత్రలుంటాయి. ఆ పాత్రల పేర్లని మీరు నిరభ్యంతరంగా మార్చుకోవచ్చు. ఒక మంచి ఆలోచన ఏంటంటే ప్రతీ వారం స్వచ్ఛంద సేవకుల్ని ఆ పాత్రల్లో నటించమని కోరడం. అది సాధ్యం కాకపోతే, మీరు ఆ కథని పిల్లలకి వినబడేటట్లుగా గట్టిగా కూడా చదవవచ్చు. ఆ సమస్యని పరిష్కరించడానికి మీరు పిల్లలను కొన్ని ఉపాయాలని కూడా ఆలోచించమని చెప్పవచ్చు. వారి ఉపాయాలు మంచివో, చెడ్డవో, లేదా తప్పో, ఒప్పో అనే మాటలు వాళ్లకి చెప్పవద్దు. అంతేకాకుండా ఎటువంటి పరిష్కారాన్ని కూడా అప్పుడే అందించొద్దు. పాఠం మీద శ్రద్ధ పెట్టడం వైపు వారిని ప్రేరేపించే విధంగా పరిష్కారం కాకుండా వున్న ఆ ఉత్సుకతని మీరు ఉపయోగించండి.

పరిష్కారానికి సంబంధించిన విభాగం పాఠం పూర్తయిన తరువాత వస్తుంది. పిల్లలు చాలా సేపటి నుండి కూర్చొని వుంటే గనుక, ఈ పరిష్కార విభాగానికి ముందు కూడా ఏదైనా కార్యకలాపాన్ని చేయించండి. వారు సిద్ధపడిన తరువాత, ఆ అవసరం అనే కథ గురించి పిల్లలకి గుర్తు చేసి అందులో నటించిన నటీనటులు పరిష్కారం కోసం బయటకి వచ్చేలా లేదా మీరే దాన్ని చదివేలా చూడండి. ఇది ఆ కథ సృష్టించిన ఉత్సుకతని పరిష్కరించి పిల్లలు వారి ఇంటి వద్ద మరియు పాఠశాలలో ఎదుర్కొనే సమస్యలని పరిష్కరించేలా వారికి సహాయ పడుతుంది. ఈ విధంగా పిల్లలు వారి నిజ జీవితాలకి ఈ పాఠాలను వర్తింపజేసేలా మీరు వారికి ప్రేరణ కలిగిస్తారు!



## ప్రధాన పాఠం


ఈ పాఠ్య ప్రణాళిక పాత నిబంధన అధ్యయనం యొక్క సమీక్ష అని చెప్పవచ్చు. బైబిల్లోని ఒక మనిషి లేదా వీరుడి గురించిన మొత్తం జీవితాన్ని మనం ఒకసారి చూడబోతున్నాము. ఉపాధ్యాయుని పాత్రలో మీరు కూడా దీన్ని ఒక అధ్యయనం లాగా ఉపయోగించి కాలానికి ముందే నిర్వచించబడిన గ్రంథ వాక్యాలని చదివి ఒక నూతన వివేకాన్ని సంపాదించవచ్చు. ప్రతీ హీరో యొక్క జీవిత సారాంశం ప్రధాన పాఠంలో పొందుపరచబడుతుంది. వాళ్ళలో ఆసక్తిని కొనసాగించడానికి ఆ హీరో జీవితానికి సంబంధించిన ఎక్కువ వివరాలేమైనా వారికి గుర్తున్నాయేమో అడగండి.

ప్రధాన అంశమైనటువంటి "వర్తింపు" ని తెలియజేయడానికి మీకు సమయం దొరకడం కోసం కథ యొక్క భాగాన్ని చిన్నగానే వుంచండి. పాఠం చివరలో పిల్లలు తీసుకోవడానికి ఒక నిర్ణయం వుంటుంది. ఈ నిర్ణయం ఫుట్‌బాల్ ఆటలోని ఒక గోల్‌లాగా పాఠం మొత్తంలో ఒక ప్రధాన అంశంగా వుంటుంది. బంతిని మిగతా టీం సభ్యులకి చేరవేస్తూ, దాన్ని ప్రత్యర్థి టీం సభ్యులకి చిక్కకుండా చూస్తూ ఆడినప్పటికీ, మీరు ఆ బంతిని తన్నకపోతే గనుక మీరు ఎప్పటికీ ఆటను గెలవలేరు. పిల్లలు దీనిని వారి జీవితాల్లో ఆచరణకి పెట్టడానికి వారికి సాయం చేసే విధంగా ఈ పాఠం యొక్క ప్రధాన వర్తింపుని ఎత్తి చూపేలా నిర్ధారించుకోండి. యాకోబు గ్రంథం 1:22-24 వాక్యాలలో మనకి ఈ విధంగా కనబడుతుంది, "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునైయుండుడి. ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దానిప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవునుగదా." 1 కొరింథీయులకు గ్రంథం 10వ అధ్యాయంలో, పాత నిబంధనలోని కథలన్నీ కూడా మనం ఏమి చెయ్యాలో, ఏమి చెయ్యకూడదో మనకి తెలియజెప్పే ఉదాహరణలని కలిగి వుంటాయి. మన పురాతన వీరులని చూడటం అంటే మనల్ని మనం అద్దంలో చూసుకోవడం లాంటిది. అది వారి జీవితాల్లోంచి పాఠాలను మనం నేర్చుకునే అవకాశాన్ని మనకి ఇస్తుంది. వారి జీవిత ఉదాహరణలని పిల్లలు అనుసరించేలా మనం వారికి బోధించి, వారి తప్పుల నుండి పాఠాలు నేర్చుకునేలా చేసి, దేవుని కొరకు వారు జీవించేలా చేద్దాం!

## కాలక్రమం

బైబిల్ కథలోని హీరోల జీవితాలను సూచిస్తూ ప్రతీవారం పిల్లలు తమ పుస్తకాలలోని కాలక్రమ పట్టిక మీద ఒక గీత గీస్తారు. ఉదాహరణకి, 1వ పాఠంలో, 1 సంఖ్య ద్వారా గుర్తించబడిన గీత మీద ఆదాము యొక్క జీవితాన్ని అనుసరిస్తారు. దీని ముఖ్య ఉద్దేశం ఏంటంటే, పాఠంలో పొందుపరచబడిన సంఖ్యలను ఉపయోగించి ఆ గీత ఎప్పుడు మొదలవ్వాలి మరియు ఎంత పొడవు వుండాలి అనేది పిల్లలు లెక్కించాలి. ప్రతీ చతురస్రపు గది ఒక 100 సంవత్సరాలని సూచిస్తుంది. ఉదాహరణకి, ఆదాము యొక్క జీవితం సృష్టి క్రమంలోని 6వ రోజున మొదలయ్యి 930 సంవత్సరాల్లో లేదా 9 మరియు 1/3 చతురస్రపు గడులలో ముగుస్తుంది. ప్రతీ హీరో యొక్క జీవితాన్ని మరియు ఆశ్చర్యం గొలిపే వివరాలను చూడడం

చాలా సరదాగా వుంటుంది. ఉదాహరణకి, ఆదాము నుండి నోవహు మరణం వరకు గల కాలం అబ్రాహాము నుండి ఏసు క్రీస్తు వరకు గల కాలం ఒకే పరిమాణంలో వున్నాయి.





## అప్పగించబడిన పని

పిల్లలు పాఠాల్ని ఆచరణలో పెట్టేలా చేసే ఇంకొక సాధనం ప్రతీవారం వారికి అప్పగించేటటువంటి హోంవర్క్. ప్రతీ పాఠంలో ఒక కార్యకలాపం వుంటుంది, దానిని పిల్లలు వారం మధ్యలో చేయవచ్చు.

యోహాను సువార్త 14:23లో ఏసు క్రీస్తు ఈ విధంగా అంటాడు, *"ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము."*

ఈ అప్పగించిన పనుల ద్వారా పిల్లలు చర్చిలో మాత్రమే కాకుండా వారం మధ్యలోనే దేవుడిని వారి జీవితాల్లోకి తెచ్చుకుంటారు. పెద్ద విద్యార్థుల కొరకు బైబిల్లోనే ఏదైనా చదివే పని కూడా అప్పగించవచ్చు. హోంవర్కుని చర్చించడానికి తరగతిలో కొన్ని నిమిషాలు కేటాయించి, దానిని తరగతిలోనే సాధన చేసే అవకాశం వారికి ఇవ్వండి. గత వారం అప్పగించిన పనిని పూర్తి చేసిన పిల్లలకు చాక్లెట్లు మొదలైనవి బహుమతి గాని ఇవ్వండి.

## హాజరు/ హీరోస్ ఆట





ప్రతీవారం హాజరయ్యే పిల్లలకి బహూకరించడానికి వీలుగా ఈ మెటిరియల్‌తో పాటు కార్డుల జత కూడా లభిస్తుంది. ఏదేమైనప్పటికీ, అవి ఒక ఆట రూపంలో కూడా వుంటాయి! యూనిటు ముగింపులో (13 పాఠాలు, లేదా 3 నెలలు), ఈ కార్డులతో పిల్లలు ఒక ఆట కూడా ఆడవచ్చు. అధిక సమాచారం కొరకు ఆట యొక్క సూచనలను చదవండి.

ప్రత్యామ్నాయ ఆట:

ఒక కాగితం మీద పిల్లలని 1 నుండి 10 వరకు సంఖ్యలని రాయమని చెప్పండి. తరువాత ఉపాధ్యాయుడు ఆట యొక్క సూచనలలోని పొందుపరచబడ్డ ప్రశ్నలలోని ఏవైనా 10 ప్రశ్నలని అడుగుతాడు. తలకట్టు కామాల మధ్య వున్న విశేషాన్ని చెప్పకండి. ప్రతీ ప్రశ్నకి, ఆ సందర్భంలో ఏ లక్షణం లేదా విశేష గుణం అవసరమో పిల్లలు రాస్తారు. ఉదాహరణకి, బలము, యదార్థత, విధేయత, వినయము, హృదయము, లేదా విశ్వాసము. ఎవరు ఎక్కువ సరైన సమాధానాలు చెబుతారో వారు చాకేట్లని గాని బహుమతిని గాని గెలుచుకుంటారు.



# 1. దేవుని విశ్వసించుట



**బైబిల్ కథ: సృష్టి**

**ఆదికాండము** 1:1-2:3, **హెబ్రీయులకు** 11:1-3

## కంఠస్థ వాక్యము 1

**"విశ్వాసం అంటే ఒక వ్యక్తి నమ్మకంగా ఎదురు చూసే వాటిని గూర్చిన నిశ్చయత. కంటికి కనిపించని వాటి ఉనికి గూర్చిన నమ్మకం." హెబ్రీయులకు11:1**

## అవసరము అనే కథ 1



**ఆదివారపు బడిలో రాజుకి ఉపాధ్యాయులు సృష్టి గురించి బోధించారు. దేవుడు ఈ మొత్తం ప్రపంచాన్ని కేవలం ఆరు రోజుల్లోనే సృష్టించాడని అతనికి చెప్పారు. కాని కొన్ని రోజుల తరువాత పాఠశాలలో వారి ఉపాధ్యాయుడు జీవశాస్త్ర పుస్తకాలను తీయమని చెప్పి, మనం అందరం కోతి నుండి పుట్టామని చెబుతూ వారికి జీవ పరిణామ సిద్ధాంతాన్ని చూపించాడు. ఇది రాజు మీద గొప్ప ప్రభావాన్ని చూపించింది. అతను ఇలా అనుకున్నాడు మనసులో "చర్చిలో ఏమో ఒకటి నేర్పిస్తారు. బడిలో ఇంకొకటి చెప్తారేంటి?."**

## 1వ ప్రధాన పాఠం

**"విశ్వాసపు వీరులు (హీరోస్ ఆఫ్ ఫెయిత్)", ఒక కొత్త ఆదివారపు బడి యొక్క పాఠ్య ప్రణాళికకి స్వాగతం, ఇందులో మనం హెబ్రీయులకు గ్రంథం** 11 **వ అధ్యాయపు కోణము నుండి పాత నిబంధన యొక్క సమీక్ష చేస్తాము. అందులో పౌలు విశ్వాసపు వీరుల యొక్క జాబితాను మనకి ఇస్తాడు. ఈ పాత నిబంధన యొక్క అధ్యయనంలో అక్కడ ఏంతో మంది ఎన్నో వృత్తులు మరియు ఉద్యోగాలతో ఉండటాన్ని మనం చూస్తాము. అక్కడ ఎంతో మంది రైతులు, తల్లులు, పాస్టర్లు, వంటగాళ్ళు, రాజులు మరియు సేవకులు వున్నారు. అయినప్పటికీ, ఆ ప్రతీ ఒక్కరి జీవితాల్లో వారు రోజు తీసుకునే ఆత్మీయ నిర్ణయాలు వారి శారీరక జీవితాలు లేదా వారి ఉద్యోగాల కంటే ఎక్కువనే విషయాన్ని మనం గమనిస్తాము. నీవు పెద్దయ్యాక ఏమౌతావో నీకు తెలుసా? నువ్వు అగ్నిమాపక దళ సభ్యునిగా, ఇంజనీరుగా, పాస్టరుగా, ఉపాధ్యాయునిగా, లేదా ఒక మెకానిక్‌గా అవ్వాలనుకుంటున్నావా? మనం మన జీవితాల గురించి అలోచించినప్పుడల్లా మనం సమాజంలో మన వృత్తి గురించో, స్థితి గురించో లేదా స్థాయి గురించో ఆలోచిస్తాము. ఏదేమైనా, మన హృదయాలు మరియు మనకి దేవునితో గల సంబంధంతో పోలిస్తే ఇవేవి దేవునికి ముఖ్యమైనవి కావు. దేవుడు మీ జీవితం కొరకు ఒక ప్రత్యేక ప్రణాళికను కలిగివున్నాడు!**

ఈనాటి బైబిల్ కథలో మనం సృష్టి గురించి తెలుసుకోబోతున్నాం. ఏ ఒక్క వారంలో అయితే దేవుడి మాట ప్రకారము ప్రపంచం ఉనికిలోకి వచ్చిందో దాని గురించి తెలుసుకోబోతున్నాం. బైబిల్ చెప్పేదేమనగా, ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవని, అందువలన కనబడుతున్నవి కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదని విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము. (హెబ్రీయులకు 11:3). ఆదికాండము 1వ మరియు 2వ అధ్యాయాల్లో తెలిపినట్లుగా దేవుడు ప్రారంభము దినములలో భూమిని ఆరు రోజుల్లో సృష్టించాడు.

1వ రోజు: రాత్రి మరియు పగలు

2వ రోజు: ఆకాశము మరియు సముద్రము

3వ రోజు: నేల మరియు చెట్లు

4వ రోజు: నక్షత్రములు, సూర్యుడు మరియు చంద్రుడు

5వ రోజు: సముద్ర జంతువులూ మరియు పక్షులు

6వ రోజు: నేల మీది జంతువులు మరియు మానవులు

ఈ ప్రపంచము యొక్క ఆరంభము గురించి మరియు మనం సృష్టించబడ్డ విధానము గురించి దేవుని యొక్క వివరణని బైబిలు మనకి అందించింది. దేవుడు మన ప్రపంచమును మరియు ఈ విశ్వమును కేవలం 6 రోజులలో సృష్టించాడు. అంతే కాకుండా మొట్టమొదటి మనుషులైన ఆదాము మరియు హవ్వని సృష్టించి వారిని ఏదెను తోటలో ఉంచాడు. 7వ రోజున దేవుడు తన ఈ పని నుండి విశ్రాంతి తీసుకున్నాడు.

మనుషులు ఎన్నో రకాల విషయాలను విశ్వసించారు. రాజు లాగానే, మీరు కూడా పాఠశాలకి వెళ్ళినపుడు అక్కడ జీవపరిణామ సిద్ధాంతం గురించి మరియు మన ప్రపంచం ఏ విధంగా వందల కోట్ల సంవత్సరాల పాతదో మొదలైన విషయాల గురించి చాలానే వింటారు. కొన్నిసార్లు కొందరైతే దేవున్ని విశ్వసించడాన్ని నివారించే విధంగా వుండే మన ఉనికి యొక్క వివరణలని చర్చలకి తీసుకొస్తారు, అంతేకాకుండా దాన్ని నిరూపించడానికి సైన్సుని సైతం వక్రీకరిస్తారు. మన క్రైస్తవులందరమూ గతాన్ని చూడలేనంత గుడ్డివాళ్ళమేం కాదు, ఎందుకంటే మన దగ్గర బైబిల్ అనే ఒక గ్రంథం వుంది, దానిలో ఈ ప్రపంచపు ఆరంభం యొక్క చారిత్రక వివరణ ఇవ్వబడింది.

నేను దేవున్ని విశ్వసిస్తున్నాను, ఆయన ఈ విశ్వాన్ని సృష్టించాడని మరియు చరిత్రకి సంబంధించిన ఖచ్చితమైన వివరమును నాకు బైబిల్ ఇస్తుందని నేను విశ్వసిస్తున్నాను. దేవుడు నా జీవితం కొరకు ఒక ప్రణాళికను కలిగివున్నాడు, మరియు నేను ఆయనను విశ్వసించడానికే ఎంచుకుంటాను.

## 1వ పరిష్కారము



**మనుషులు ఎన్నో రకాల విషయాలని నమ్ముతారని రాజు తెలుసుకోగలడు. ఉదాహరణకి, భూమి బల్ల పరుపుగా వుండేదని ఇంతకు ముందు మనుషులు నమ్మేవారు, కాని ఇప్పుడు అలా మనం నమ్మడం లేదు. దేవుడు ప్రపంచాన్ని, అందులో ప్రతీదీ సృష్టించాడని ఈరోజు మనం నేర్చుకుంటున్నాము.**

## 1వ కార్యకలాపం

**మీకు అత్యంత ఇష్టమైనది ఏమిటి?**



**ప్రతీ పిల్లవాడిని సృష్టి జరిగిన ప్రతీ రోజు గురించి అతనికి ఏది ఇష్టమో, ఆరోజు అతను ఏది చేస్తాడో అడగండి.**

1వ రోజు నీవు ఎక్కువగా దేనిని కోరుకుంటున్నావు: చీకటా లేదా వెలుగా?

2వ రోజు నీవు చేపలాగా ఈదుతావా లేక ఎగురుతావా?

3వ రోజు నీవు ఎక్కువగా దేనిని కోరుకుంటున్నావు, పగలునా లేక రాత్రినా?

4వ రోజు నీకిష్టమైన మొక్క లేదా చెట్టు ఏది?

5వ రోజు నీకు ఎక్కువగా ఏ పక్షులు లేదా చేపలంటే ఇష్టం?

6వ రోజు నీకిష్టమైన జంతువు ఏది?

7వ రోజు విశ్రాంతి దినమున నువ్వు ఏమి చేస్తావు?

## 1వ కాలక్రమం

**ఆదాము జీవితానికి సంబంధించి ఒక గీత గీయండి.**


**ప్రశ్న: ఆదాము ఎప్పుడు జన్మించాడు? జవాబు: సృష్టి జరిగిన 6వ రోజున.**

**ప్రశ్న: ఆదాము ఎంత కాలము జీవించాడు? జవాబు: 930 సంవత్సరాలు.**

## పజిల్ జవాబులు 1

ఆదియందు దేవుడు వెలుగును సృష్టించెను, వెలుగు మంచిదైనట్టు చూచెను, వెలుగునకు "పగలనియు," చీకటికి "రాత్రి" అనియు పేరు పెట్టెను. రెండవ దినమున దేవుడు ఆకాశమును సృష్టించెను. మూడవ దినమున, దేవుడు ఉపరితలాన్ని సృష్టించి, జలమునకు "సముద్రమని" మరియు ఆరిన నెలకు "భూమి" అని పేరు పెట్టెను. మరియు ఆయన చెట్టూ చేమలను పుట్టించెను; విత్తనములిచ్చు చెట్లను, ఫలములిచ్చు ఫలవృక్షములను సృష్టించెను. నాలుగవ దినమున ఆయన నక్షత్రములను, సూర్యుడిని మరియు చంద్రుడిని సృష్టించెను. ఐదవ దినమున, అయన సముద్ర జంతువులను మరియు ఆకాశ పక్షులను సృష్టించెను. ఆరవ దినమున, ఆయన అడవి జంతువులను మరియు సాదు జంతువులను సృష్టించెను; ఆయన మనిషిని మరియు స్త్రీని సృష్టించెను. వారిని ఆశీర్వదించి, తాను చేసిన దానంతటి పైనా వారికి అధికారమిచ్చెను.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| దే | వు | మ | ష్టిం | ర్యు | ర్యు | డు | ప్ర | శా | ము |
| చం | వు | మ | ని | షి | ద్రు | మ | పం | ద్ర | సృ |
| ప్ర | మ | డు | ర్యు | చం | ష్టిం | ర్యు | చ | మ | ష్టిం |
| త్యే | సృ | జు | శా | ము | 6 | స | ము | ద్ర | ము |
| క | ష్టిం | ర్యు | ఆ | వు | మ | క్ష | షి | శా | ము |
| శా | సృ | ష్టి | సృ | కా | ర్యు | త్ర | చం | ద్ర | సృ |
| ద్ర | ష్టిం | శా | ము | వు | శా | ము | వు | మ | ష్టిం |
| మ | చె | ర్యు | జం | తు | వు | లు | షి | శా | డు |
| సృ | ను | చం | ద్ర | చం | వు | ద్ర | సృ | ర్యు | ర్యు |
| 6 | రో | జు | లు | ర | షి | శా | సూ | షి | శా |



## ప్రశ్నలు జవాబులు 1

1. ఒకవేళ దేవుడు మనల్ని మర మనుషులుగా సృష్టిస్తే ఎలా వుండేవాళ్ళం? (ఎవరూ మద్యం తాగేవాళ్ళు కాదు, సిగరెట్ తాగేవాళ్ళు కాదు, కాని అది మన ఆనందాన్ని చంపి వుండేది మనం బానిసల్లగా వుండేవాళ్ళం, మనం స్వేచ్ఛగా వుండేవాళ్ళం కాదు).

2. భవిష్యత్తులో మీరు దేవునికి ఎలా సేవ చేయాలనుకుంటున్నారు? (ఈ విషయాన్ని చర్చించడానికి విద్యార్థులను ప్రోత్సహించండి. ప్రతీ ఒక్కరికి వివిధ రకాల బహుమతులను దేవుడు ఇచ్చాడనే విషయం గుర్తుంచుకోండి, అంతేకాకుండా, దేవుని శరీరము యొక్క చేయి ఆయన కన్ను కంటే గొప్పది కాదు, అలాగే దీనికి విరుద్ధంగా కూడా కాదు)

3. మన జీవితాల్లో అతి ముఖ్యమైన నిర్ణయాలు ఏవి? (ఆత్మీయమైన నిర్ణయాలు, దేవుని యందు విధేయత, ఎవరిని పెళ్ళి చేసుకోవాలి, చిన్న విషయాల్లో కూడా దేవుని ఆజ్ఞ పాటించడం.).

4. మనుషులు దేని నుండి పుడతారు, ఒక కోతి నుండి, ఒక విస్ఫోటనం నుండి లేదా దేవుడి నుండా? (సరైన జవాబుని సంపాదించే ముందు చర్చని ప్రోత్సహించండి).

## 1వ ఆట

**రుమాలు ఆట**



వ్యాక్యాన్ని చిన్న చిన్న విభాగాలుగా విభజించడం ద్వారా ఒక పెద్ద పోస్టర్ బోర్డుని సిద్ధం చేయండి. ఈ ఆటలో పిల్లలు వాక్యాన్ని పలకడం సాధన చేస్తారు.

- ఒక పిల్లవాడి చేతిలోకి బంతిని లేదా రుమాలుని విసిరేయడం ద్వారా ఉపాధ్యాయుడు ఆటను ప్రారంభిస్తాడు. ఆ పిల్లవాడు వెంటనే నిలుచొని వాక్యములోని మొదటి భాగాన్ని గట్టిగా చెప్పాలి.
- ఈ పిల్లవాడు తన వాక్యాన్ని చెప్పిన వెంటనే ఆ బంతిని ఇంకొక పిల్లవాడి చేతిలోకి విసిరేయ్యాలి. ఆ పిల్లవాడు ఆ బంతిని అందుకొని వాక్యములోని మిగతా భాగాన్ని చెప్పాలి.
- ఈ క్రింది విధంగా చేస్తే పిల్లవాడు ఆటలోంచి వైదొలగాల్సి వుంటుంది:
    - o అతను వాక్యాన్ని త్వరగా చెప్పకపోతే.
    - o అతను నిలబడకపోతే.
    - o వాక్యాన్ని గట్టిగా చెప్పకపోతే (మరీ మెల్లిగా పలికితే).
    - o లేదా ఇంతకు ముందరి పిల్లవాడు చెప్పిన వాక్యాన్నే ఇతనూ పలికితే.
- అందరూ ఆట పూర్తి చేసుకున్న తరువాత, ప్రతీ సారి వేగాన్ని పెంచుతూ మళ్ళీ మళ్ళీ ఈ ఆటను ఆడొచ్చు.

## 1వ హాజరు




**తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి, తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:**

**సృష్టి**

## 1వ హోంవర్క్

**అప్పగించబడిన పని**

**ఈ వారం మీకు అప్పగించబడిన పని ఏంటంటే ఒక సెల్ఫీ తీసుకోవడం లేదా దేవుడు సృష్టి చేసిన వారంలోని విషయాలను ఒక చిన్నపాటి చిత్రంగా గీయడం.**

**సోమవారం:** ఒక సెల్ఫీ/పగలుని మరియు రాత్రిని చూపిస్తూ ఒక చిత్రాన్ని గీయడం.

**మంగళవారం:** ఒక సెల్ఫీ/ఆకాశాన్ని, వీలయితే సముద్రాన్ని, సరస్సుని లేదా నదినీ చూపిస్తూ ఒక చిత్రాన్ని గీయడం.

**బుధవారం:** ఒక సెల్ఫీ/మొక్కలని మరియు చెట్లను చూపిస్తూ ఒక చిత్రాన్ని గీయడం.

**గురువారం:** ఒక సెల్ఫీ/సూర్యుడు మరియు చంద్రుడు లేదా ఇతర నక్షత్రాల చిత్రాన్ని గీయడం.

**శుక్రవారం:** ఒక సెల్ఫీ/వీలయితే చేపలు మరియు పక్షుల చిత్రాన్ని గీయడం.

**శనివారం:** ఒక సెల్ఫీ/జంతువులు మరియు మనుషుల చిత్రాన్ని గీయడం.

**ఆదివారం:** మీ హోంవర్కు నుండి విశ్రాంతి తీసుకోవడం.

**చదవడం**

1వ **రోజు: ఆదికాండము** 3:1-10

2వ **రోజు: ఆదికాండము** 3:11-19

3వ **రోజు: ఆదికాండము** 3:20-4:2

4వ **రోజు: ఆదికాండము** 4:3-16

5వ **రోజు: ఆదికాండము** 4:17-26

# 2. ఆయనకి మీ హృదయాన్ని అర్పించండి



**వీరుడు: హేబెలు**

**ఆదికాండము** 4:1-16, **హెబ్రీయులకు** 11:4

## కంఠస్థ వ్యాక్యము 2

**"పూర్ణ హృదయంతో, పూర్ణ ఆత్మతో, పూర్ణ మనసుతో, పూర్ణ బలంతో నీ దేవుడైన ప్రభువును ప్రేమించాలి.' ఇది ప్రధాన ఆజ్ఞ." మార్కు12:30**

## అవసరము అనే కథ 2



**ఒకానొక శనివారం ఉదయం రవి వాళ్ళ నాన్నగారు రవి యొక్క పడక గదికి వచ్చి, రవిని నిద్రలేపి ఇలా అన్నాడు, "అరేయ్ బాబు, నా కారు కొంచెం శుభ్రం చెయ్యి. నేను కొంత సేపటి తరవాత బయటకి వెళ్ళాలి, ఈ పని చేసుకునేంత సమయం నాకిప్పుడు లేదు." రవి నిద్ర లేచి తన హోంవర్క్ చేయడం ప్రారంభించాడు, ఇంటి వాకిలి శుభ్రం చేసాడు, చెత్తంతా బయట పారేశాడు. అన్ని పనులూ చేసాడు కాని, వాళ్ళ నాన్న కారు మాత్రం శుభ్రం చేయలేదు. ఎందుకంటే ఆ పని చేయడం అతనికి ఇష్టం లేదు. ఇవన్ని పనులు చేసిన తరువాత దుకాణానికి వెళ్లి వాళ్ళ నాన్న కోసం ఒక బహుమతి తీసుకొని వచ్చాడు. వాళ్ళ నాన్న ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే ఆయనని తలుపు దగ్గరే కలిసి ఆయన కోసం కొన్న బహుమతిని ఇచ్చాడు. కాని వాళ్ళ నాన్న అతనికి థ్యాంక్స్ చెప్పడం గాని కౌగిలించుకోవడం గాని చేయలేదు. ఎందుకంటే తాను అడిగిన పనిని తన కొడుకు చేయనందుకు బాధపడ్డాడు.**

## 2వ ప్రధాన పాఠం

**"విశ్వాసపు వీరులకి" స్వాగతం! నిన్న మనం దేవున్ని విశ్వసించడం నేర్పించాము. మనం దేవునిని విశ్వసిస్తున్నామని చూపే విధంగా మనం జీవించాలి. దేవుని యందు తమ విశ్వాసాన్ని చూపెట్టిన ఇద్దరు సోదరుల గురించి మనం ఈరోజు తెలుకుంటున్నాము. కాని అందులో ఒకరు మాత్రమే దేవునిని సంతోష పరిచారు, ఇంకొక వ్యక్తీ అలా చేయలేదు.**

**మనకి తెలుసు ఆదికాండము 4వ అధ్యాయములో ఆదాము మరియు హవ్వకి ఇద్దరు కుమారులు జన్మిస్తారు. అందులో కయీను రైతుగా, హెబేలు గొర్రెల కాపరిగా మారతారు. వారు చేసే పనుల నుండి ఇద్దరూ కూడా దేవునికి బహుమతులు అర్పించారు. కయీను తన పొలములో కొంత పంటను దేవునికి అర్పించగా, హెబేలు "తన మందలో తొలుచూలున**

పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్నింటిని దేవునికి అర్పించాడు. హెబేలు యొక్క అర్పణని దేవుడు ఇష్టమని స్వీకరించి కయీను చేసిన అర్పణని తిరస్కరించినందు వలన కయీనుకి హెబేలు మీద విపరీతమైన కోపం వచ్చింది. దేవుడు అతనిని హెచ్చరించాడు, కాని దేవుని మాటను వినడానికి బదులు కయీను హెబేలును చంపివేశాడు!! తన సోదరుడిని చంపినందుకు అతనిని కుటుంబం నుండి వెళ్ళగొట్టి, కష్టతరమైన పనిని అతనికి ఇవ్వడం ద్వారా దేవుడు కయీనుని శిక్షిస్తాడు.

కొన్నిసార్లు మనం దేవుడిని అనుసరించే సమయంలో ఆయనని ఏది ఆనంద పరుస్తుందో దానిని చేయడానికి బదులు కేవలం ఆదేశాలని మాత్రమే పాటించడం చేస్తాము. సరిగ్గా ఇంతకు ముందు చెప్పిన కథలోని రవి లాగే, మనం దేవునిని ఆనంద పరచడానికి ప్రతీదీ చేస్తాము గాని, ఆయన ఎక్కువగా కోరుకునేది మాత్రము చేయము. చెడ్డ మాటలు మాట్లాడకుండా జాగ్రత్త పడతాము లేదా సిగరెట్ తాగడం మానివేస్తాము, ప్రతీవారం చర్చికి వెళతాము. కాని కొన్నిసార్లు మిగతా క్రైస్తవులు మన గురించి ఏమనుకుంటారో అనే భయంతో ఇదంతా చేస్తాము. మనము ఒకరి వలన ఒకరము మెప్పును పొందకపోతే నమ్మము కాని, మనము దేవునిని ఆనందపరిచడానికి ప్రయత్నిస్తాము (యోహాను సువార్త 5:. 44). ఏమి చేయడానికి ప్రయత్నిస్తున్నావని దేవుడు అతన్ని నిలదీసినపుడు, దేవునిని ఆనందపరచడానికి కయీను తన ప్రవర్తనని మార్చుకొని ఉండవలసింది. దానికి బదులు కయీను తన సోదరుడు దేవుని దయని పొందడం మీదే ఎక్కువ శ్రద్ధ చూపాడు. దేవుని మీద శ్రద్ధ కంటే అతను తన స్థాయి మరియు దెబ్బతిన్న తన ఆత్మ గౌరవం మీదే శ్రద్ధ చూపాడు!

పూర్ణ హృదయముతోను, పూర్ణాత్మతోను, పూర్ణవివేకముతోను, పూర్ణబలముతోను తనని ప్రేమించమని దేవుడు మార్కు సువార్త 12:30లో మనకి చెప్పియున్నాడు (ద్వితియోపదేశకాండము 6:5, లూకా సువార్త 10:27లో కూడా అదే చెప్పాడు). హెబేలు దేవునికి తన హృదయాన్ని అర్పించాడు; ఎందుకంటే అతను దేవునిని ఎంతగానో ప్రేమించాడు. తన దగ్గరున్న ప్రతీదాంట్లో గొప్ప దానిని దేవునికి అర్పించాడు. మీరు కూడా కయీను లాగే వట్టి బహుమతి ఇస్తారా, లేదా హెబేలు లాగ దేవునికి మీ హృదయాన్ని అర్పిస్తారా?

దేవుడు కోరిన దానిని నేను దేవునికి ఇవ్వాలనుకుంటున్నాను: అది నా హృదయం మాత్రమే!

## 2వ పరిష్కారము

వాళ్ళ నాన్నగారు ఏ విధంగానూ స్పందించకపోయే సరికి, రవి చాలా బాధతో తిరిగి తన గదికి వెళ్ళాడు. వాళ్ళ నాన్న గురించి చేసిన ప్రతీ పనిని తలచుకొని రవి చాలా కోపంతో వున్నాడు, కాని వాళ్ళ నాన్నగారు మాత్రం అతనికి కనీసం ధన్యవాదాలు కూడా చెప్పలేదు.



## 2వ కార్యకలాపము

**ప్రేమ వంటకము**

**తరగతిలోని ప్రతీ పిల్లవాడికి వచ్చేటట్లుగా వంట చిత్రం యొక్క ఎక్కువ కాపీలను ఏర్పాటుచేయండి. పిల్లలు వాటికి రంగులు వేసి ఇంటికి కూడా తీసుకొని వెళ్ళవచ్చు.**




2 **కప్పుల దయామయ క్రియలు**

2 **కప్పుల విధేయత**

4 **చంచాలుగా మీరు ఒకటిగా చేరే నాణ్యమైన సమయం**

1 **గ్లాసు నీరు దాహముతో ఉన్న వారి కొరకు**

1 **గ్లాసు వాత్స్యల్యము**

1 **చంచాడు "లోకము యొక్క ఉప్పు"**

## 2వ కాలక్రమం

**హెబేలు జీవితము కొరకు ఒక గీత గీయుము.**

**ప్రశ్న: హెబేలు పుట్టినప్పుడు ఆదాముకి ఎంత వయసు?**

**జవాబు: ఖచ్చితమైన సమయం అందుబాటులో లేదు. కాని అంచనా ప్రకారం ఆదాముకి అప్పటికి** 50 **సంవత్సరాలు.**


**ప్రశ్న: హెబేలు ఎంత కాలం జీవించియున్నాడు? జవాబు: ఖచ్చితమైన సమయం అందుబాటులో లేదు, కాని అంచనా ప్రకారం అతను** 50 **సంవత్సరాలు జీవించాడు.**

## పజిల్ జవాబులు 2

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| గో | ర్రె | ల | మం | ద | బ | శా | ఇ | ద్ర | డ |
| జా | నె | ర్రె | మం | చం | య | డు | ష్టిం | వ్వ | మం |
| ర్యు | ప | ల | ము | వు | టి | రు | కో | ర్యు | డం |
| డు | డ | మం | యం | పా | కి | ద | పో | డు | మ |
| స | న్ని | ధి | యం | షో | స్మృ | షో | ద్రి | డం | హే |
| ర్యు | హ్మా | డ | రు | వు | ష్టిం | క | కు | ర్రె | బె |
| హ్మా | ద | యం | ష్టిం | డు | డం | పా | డ | డం | లు |
| డం | యం | వు | క | డం | యం | ష్టిం | వ | ని | ప |
| ర్రె | భు | మం | యూ | యం | నే | ర | డం | ము | యం |
| ప్ర | యం | క | ను | నే | తి | పా | డ | డం | నే |

తప్పయితే ఈ గుర్తుతో, సరైనదే అయితే ఈ గుర్తుతో గుర్తు పెట్టండి.

1. హేబెలు ఆదాము మరియు హవ్వ యొక్క రెండవ కుమారుడు.
2. కయీను హేబెలు కంటే ఎక్కువగా గొర్రెలను చూసుకొనుటకు ఇష్టపడెను.
3. కయీను మరియు హేబెలు చేసిన రెండు అర్పణల గురించి దేవుడు సంతోషంగా వున్నాడు.
4. కయీను అతని తమ్ముని మీద కోపంతో అతనిని చంపివేసెను.
5. హేబెలు చనిపోవడం దేవుడు గుర్తించలేదు.



## ప్రశ్నలు మరియు జవాబులు 2


**1. ఏ పరిస్థితులలో దేవుడిని మోసము చేయుట సాధ్యము? (వారికి వివిధ రకాల సందర్భాలను సూచించడానికి ప్రయత్నించండి, ఏమీ లేవు అని మాత్రం అనవద్దు, అదే సరైన జవాబు అయినప్పటికీ కూడా).**

**2. నీతిమంతులు అందరూ పరలోకానికి వెళతారు, అవునా? (కాదు. కేవలం నీతిమంతులము అయినందున మనకి పరలోక ప్రవేశం వుండదు. మారు మనసు పొందడమే మనలని పరలోకములోనికి అనుమతిస్తుంది).**

**3. క్రీస్తు కొరకు నేనొక అవివేకియై వుండాలా? (క్రీస్తుని అనుసరిస్తున్న అన్ని వృత్తులలోని మనుషులలో వివేకులు మరియు అవివేకులు వున్నారు)**

## 2వ ఆట


**లక్ష్యాన్ని చేదించడం**



ఒక పోస్టరు బోర్డు మీద ఒక పిల్లవాడి చిత్రాన్ని గీయండి. లక్ష్యం కొరకు రంధ్రాలు చేయడానికి నల్ల చాయలతో గుర్తు పెట్టబడిన భాగాలని కత్తిరించండి.

- కాగితాన్ని ముద్దలా నలపడం ద్వారా ప్రతీ పిల్లవాని కొరకు కాగితపు బంతులను తయారు చేయండి.
- హృదయం ఆకారంలో వున్న రంధ్రంలోనికి వారి బంతిని వేయమని వారికి వివరించి చెప్పండి. అందులో కాకుండా వేరే చోట పడితే అది లెక్కించబడదు.
- బంతి హృదయంలోకి చేరినప్పుడు, ఆ పిల్లవాడు ఒక పాయింటు సంపాదిస్తాడు. ఎవరికైతే ఎక్కువ పాయింట్లు వస్తాయో వాళ్ళే విజేత.

## హాజరు 2




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి!
ఈరోజు కార్డు ఏంటంటే:

హెబేలు

## 2వ హోంవర్క్

**అప్పగించిన పని**

మీ హృదయము నుండి ఏదైనా ఇవ్వడమే ఈ వారము మీకు అప్పగించిన పని. ఇతరుల కొరకు మనము చేసే ప్రతీది, మనము క్రీస్తు కొరకు చేసినట్టేనని బైబిల్ చెబుతోంది (మత్తయి సువార్త 25:40), కాబట్టి ఎవరికైనా సహాయం చేయడానికి ఒక అవకాశం కోసం ఎదురుచూడండి లేదా ఎవరికైనా అవసరమైంది వారికి ఇవ్వండి. దానికి మీ తల్లిదండ్రుల అనుమతి ఉండేలా చూసుకోండి. ఎటువంటి ప్రమాదకరమైన పని చేయకండి. మీరు ఇవ్వడం ద్వారా మీకు తిరిగొచ్చే అవకాశం వుంటే అలాంటివేవి ఇవ్వకండి.

**చదవడం**

**1వ రోజు: ఆదికాండము:** 5:1-8

**2వ రోజు: ఆదికాండము:** 5:9-16

**3వ రోజు: ఆదికాండము:** 5:17-24

**4వ రోజు: ఆదికాండము:** 5:25-32

**5వ రోజు: ఆదికాండము:** 6:1-8

# 3. దేవునిని ఆనందింపజేయుట



వీరుడు: హనోకు

**ఆదికాండము** 5:21-24, **హెబ్రీయులకు** 11:5-6

## కంఠస్థ వ్యాక్యము 3

**“యేసు జవాబిస్తూ, “ఎవడైనా నన్ను ప్రేమిస్తే వాడు నా మాట ప్రకారం చేస్తాడు. నా తండ్రి అతణ్ణి ప్రేమిస్తాడు. మేము అతని దగ్గరికి వచ్చి అతనితో నివాసం చేస్తాము."**

**యోహాను14:23**

## అవసరం అనే కథ 3



**ఎస్తేరా యొక్క స్నేహితురాలు తనని ఇబ్బంది పెడుతున్న ఒక సమస్య గురించి సలహా అడగడానికి ఎస్తేరా వద్దకి వచ్చింది. ఆమె తనతో ఇలా అంది, "మా తల్లిదండ్రులు నన్ను మా పిన్ని వాళ్ళింటికి వెళ్ళనివ్వరు. కాని నేను వారి వద్దకి వెళ్ళి దేవుని వాక్యాన్ని వారితో పంచుకోవాలని అనుకుంటున్నాను. అనుమతి లేకుండా వెళ్ళాలో లేదో నాకు తెలియడం లేదు. వెళ్ళాలని నాకు తెలుసు, కాని దేవునిని నిజంగా ఏది ఆనందింపజేస్తుందో నాకు తెలియడం లేదు. ఇప్పుడు నేను ఏమి చెయ్యాలి? సామాజిక మాధ్యమంలో(**Social Media**) దీని గురించి అడుగుదామనుకుంటున్నాను. నాకు ఏది మంచిదో అది చేయమని సూచించే ఒక చిత్రాన్ని చూశాను, అంతేకాకుండా, మా పిన్ని వాళ్ళింటికి వెళ్ళడం నాకు మంచిదే అనిపిస్తోంది."**

## ప్రధాన పాఠం 3

**విశ్వాసపు వీరులకి తిరిగి స్వాగతం! మనం దేవునిని విశ్వసించి ఆయనకి పూర్తి హృదయాన్ని ఇవ్వడం నేర్చుకున్నాము. మనము దీన్ని ఇంకొంత ముందుకు తీసుకొని వెళదాం. మీరెప్పుడైనా మీ ఉపాధ్యాయున్ని గాని, మీ నాన్నని గాని లేదా అమ్మని గాని ఆనందపరిచారా? నువ్వు చాలా మంచి పని చేశావు అని ఎవరైనా నీతో అంటే చాలా బాగుటుంది కదా? నీ మొహంపై చిరునవ్వు వచ్చేంతటి వరకు నీలోని సంతోషం పొంగుతుంది. దేవునిని ఆనందింపజేసిన ఒక వ్యక్తిని గురించి తెలుసుకొని మనము కూడా ఆయనని ఎలా ఆనందింపజేయాలో తెలుసుకుందాం.**

**అనగనగా హనోకు అనే ఒక వ్యక్తి ఉండేవాడు. అతని గురించి మనకు ఎక్కువ సమాచారం తెలియదు. కాని తెలిసినంత వరకైతే చాలా గొప్ప విషయాలే తెలుసు. "హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక**

అతడు లేకపోయెను," ఆదికాండము 5:24. దేవుడు అతనిని ఎంతగా ఇష్టపడ్డాడంటే అతనిని తనతో తీసుకొని వెళ్ళాడు! ఎంతటి ప్రత్యేకం! ఏదో ఒకరోజు మనమందరం ఆయనని పరలోకంలో కలిసి చక్కని సమయాన్ని గడపగలము. హెబ్రీయులకు 11:5-6లో ఈ విధంగా వుంటుంది "అతడు కొనిపోబడకమునుపు దేవునికి ఇష్టుడై యుండెనని సాక్ష్యము పొందెను." దేవునిని చూడటం అతనికి ఎలా వుండి వుంటుందో ఊహించగలరా? అది హనోకుకి సంబంధించి అతి పెద్ద చిరునవ్వై వుండి వుంటుంది!

హనోకు లాగా దేవునిని విశ్వసించి, దేవునితో నడవడమే ఆయనని ఆనందింపజేసే ఏకైక మార్గం. హెబ్రీయులకు 11:6లో ఇలా రాయబడింది, "విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా." మనము దేవునిని విశ్వసించుచున్నాము, అంతేకాక బైబిల్ అను ఆయన వాక్యమును విశ్వసించి పాటించడం ద్వారా మనము ఆయనని వెదకుచున్నాము.

ఇంతకు ముందు కథలో ఎస్తేరా యొక్క స్నేహితురాలు తను ఏమి చేస్తే బాగుంటుందోనని తెలుకోవాలనుకుంది. తల్లిదండ్రుల ఆజ్ఞల్ని పాటించి వారిని గౌరవించమని బైబిల్ చెప్తోంది, కాబట్టి ఆమె చేయాల్సింది కూడా అదే.

మనకి బైబిల్ దేవుని వాక్యము. బైబిలుని తప్పులు లేని ఒక దేవుని వాక్యముగా మనము విశ్వసిస్తాము. (అందులో తప్పులనేవే లేవు) ఈ విధంగా దానిని చదివి, అది ఏమి చెప్తుందో అది నిజమని మనము విశ్వసించవచ్చు. అంతేకాదు, బైబిల్ అనునది దేవుని యొక్క సజీవ వాక్యము!!

అది ఏ విధంగా సజీవమై ఉండగలదు? ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై ఉండెను (హెబ్రీయులకు 4:12). మీరెప్పుడైనా బైబిల్ చదివినప్పుడు, మీకు ఆరోజుకి కావలసిన అద్భుతమైన వాక్యములు మీరు కనుగొన్నారా? ప్రపంచంలో వున్న క్రైస్తవులందరికీ ఇది ఇప్పుడూ జరుగుతూనే వుంటుంది. యోహాను సువార్త 1:14 చెప్పేదేమనగా, ఏసు క్రీస్తు వచ్చినపుడు, బైబిలే శరీరధారియై ఒక మనిషి రూపంలో మన మనుషులతో నడిచినట్టుగా అనిపించాడు! మనము బైబిలుని చదివి విశ్వసిస్తున్నప్పుడు, మనము హనోకు లాగానే దేవునితో నడుస్తున్నట్లే!

నేను దేవునిని ఆనందింపజేయాలనుకుంటున్నాను. కాబట్టి క్రైస్తవ జీవితం కొరకు ఎటువంటి తప్పులు లేని నాయొక్క సూచనల గ్రంథంగా నేను బైబిలుని విశ్వసిస్తున్నాను.

## 3వ పరిష్కారము



"చూడు ఫ్రెండ్," ఎస్తేరా మాట్లాడటం ప్రారంభించింది, "మీ తల్లిదండ్రులని గౌరవించి, వారి ఆదేశాలని పాటించమని బైబిల్ చెప్తోంది. అంతేకాకుండా, మీ అధికారులకు లోబడి యుండవలెనని కూడా చెప్తోంది.

నన్ను లేదా సామాజిక మాధ్యమాలని అడగడం ద్వారానో దేవుని చిత్తము నీకు తెలియదు, కేవలం బైబిలుని చదవడం వల్లనే తెలుస్తుంది. అందులోనే తనకి కావాల్సింది నీవు చేస్తావని దేవుడు అంటున్నాడు."

## 3వ కార్యకలాపము

**నాయకున్ని అనుసరించడం**



ఈ కార్యకలాపం కోసం పిల్లలు జంటలుగా మారి పనిచేస్తారు. హనోకు దేవునితో నడిచాడని బైబిల్ చెబుతోంది, ఇది దేవుడు హనోకుతో నడిచాడని చెప్పడం కంటే భిన్నమైనది. మీరు ఒకరితో నడవాలని అనుకుంటే, వాళ్ళని అనుసరించి ముందుకు వెళ్ళాలి, లేదా వారు మరలినపుడు మీరు కూడా మరలాలి. పిల్లలని జంటలుగా ఏర్పరచి, కొన్ని నిమిశాలు ఒక పిల్లవాడు ఇంకొక పిల్లవాన్ని తీసుకొని నడిచేటట్టుగా చేయండి. తరువాత పద్ధతి మారుస్తూ ఈ పిల్లవాడు ఆ పిల్లవాన్ని కూడా నడిపించేటట్టుగా చేయండి. ఒకర్ని అనుసరించడం అంత తేలికైన విషయం కాదనే విషయాన్ని గుర్తించి అప్రమత్తంగా వుండండి.


## 3వ కాలక్రమం

హనోకు కొరకు గీత గీయండి.


ప్రశ్న: హనోకు జన్మించినపుడు ఆదాముకు ఎంత వయసు? జవాబు: 622 సంవత్సరాలు.

ప్రశ్న: హనోకు ఎంత కాలం జీవించియున్నాడు? జవాబు: 365 సంవత్సరాలు.

## పజిల్ జవాబులు 3



| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| దే | క | హా | చం | ధ్ర | ప్ర | డం | ఆ | ష్టిం | కొ |
| మె | వు | నే | నో | ష్టిం | పం | యం | క | దా | డం |
| తూ | చం | డు | సం | కు | చం | వి | శ్వా | స | ము |
| షె | వు | డం | తో | మా | చం | ధ్ర | కొ | డి | ష్టిం |
| ల | పా | యం | షిం | క | య | సు | డం | చి | ఇ |
| స్వ | క | రిం | చ | డం | తీ | మ | యం | యుం | ది |
| వు | మ | ష్టిం | డం | చం | ధ్ర | క | వ | డ | క |
| డం | క | ము | జీ | విం | చి | యుం | డ | డం | నం |
| యం | క్ష్య | మ | ష్టిం | ర్యు | వు | మ | ష్టిం | న | డం |
| సా | వు | క | నే | రై | చం | ధ్ర | జ | ష్టిం | యం |



## ప్రశ్నలు మరియు జవాబులు 3

1. దేవుడు బైబిల్ రాశాడనే విషయం నిజమా? (దేవుడు రాయలేదు, కాని ఎవరైతే రాశారో వారికి ఆలోచనలని ఇచ్చాడు. 1500 సంవత్సరాల కాలంలో 40 మంది చేత బైబిల్ రాయబడింది.)

2. నేను ఎందుకు పరిపూర్ణంగా లేను? (మనం మన జీవితాలని ఏ విధంగా ఆనందంగా గడపాలని దేవుడు అనుకున్నాడో దాని గురించి మాట్లాడండి, అందుకనే మనల్ని మర మనుషులుగా పుట్టించలేదు. మనుషులందరూ తప్పులు చేస్తారు, కాని తనని అనుసరించిన వారికి దేవుడు సాయం చేస్తాడు. ఆత్మ గౌరవం గురించి, దేవుని ప్రేమ మరియు కృప గురించి కూడా మాట్లాడండి).

3. దేవునిని మనం ఎలా ఆనందింపజేయాలి? (మన హృదయాలని ఆయనకి అర్పించడం, ఆయన అజ్ఞని పాటించడం, మరియు ఆయనతో సమయాన్ని గడపడం ద్వారా).

## 3వ ఆట

**పెంటట్యూక్ (తోరా) రిలే**

ఐదు కాగితాల పైన మొదటి ఐదు పుస్తకాలలోని ఒక పేరుని వ్రాసి దానికి తగ్గట్టుగా క్రింద సూచించబడిన కదలిక యొక్క బొమ్మను కూడా గీయండి.



ఇంకొక కాగితం పైన "పెంటట్యూక్ (తోరా)" అని రాయండి. ఒక రిబ్బను ముక్కతో గాని లేదా ఒక కుర్చీతో గాని ప్రారంభ గీతగా ఒక గుర్తు పెట్టి "పెంటట్యూక్" అని రాసిన కాగితాన్ని ఒక గోల్‌ని సూచించే విధంగా వుంచండి.

బైబిల్ పుస్తకాలతో సహా ఈ ఐదు కాగితాలను వేరు వేరు చోట్లలో, గోల్‌కి దూరంగా మీకు మీ స్థలం సహకరించేంతటి దూరంలో పెట్టండి.

కదలికలు

- ఆదికాండము: అవయలను స్ట్రెచ్ చేయడం.
- నిర్గామకాండము: గుంజిళ్ళు తీయడం.
- లేవీకాండము: దూకడం.
- సంఖ్యాకాండము: గిరగిర తిరగడం.
- ద్వితియోపదేశకాండము: ఒక కాలు మీద గెంతడం.

ఆడటం

- రిలే రేసుని ఆడించడానికి 2 జట్లను ఏర్పరచండి.
- ప్రతి జట్టు నుండి ఒక విద్యార్థి ఒకేసారి మార్గం గుండా పరుగెత్తుతాడు.
- ప్రతీ కాగితాన్ని చేరుకున్న తరువాత, విద్యార్థి ప్రతీ అక్షరానికి ఒకసారి సూచించబడిన కదలికని చేస్తూ బైబిల్లోని ఆ పుస్తకం యొక్క పేరుని అరుస్తాడు.
- అలా పెంటట్యూక్లోని (తోరా) ప్రతీ పుస్తకం పూర్తి చేసిన తరువాత, తిరిగి ఆ విద్యార్థి పరిగెత్తి గోల్‌ని తాకుతాడు. ఆ తరువాత తరువాతి జట్టు సభ్యుడు దాన్ని మొదలు పెడతాడు.
- అప్పటివరకు తాకిన పుస్తకాన్ని కాకుండా వేరొక పుస్తకం కొరకు జట్టు సభ్యులు పరిగెత్తాలి.
- మొత్తం ఐదు పుస్తకాలని తాకి, గోల్‌ని తాకిన మొదటి జట్టు విజేతగా నిలుస్తుంది.

బైబిల్లోని మొదటి ఐదు పుస్తకాల మొత్తం పేర్లను పిల్లలు నేర్చుకోనేదాక మళ్ళీ మళ్ళీ ఈ ఆటను ఆడించండి.

## 3వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:

పెంటట్యూక్ (తోరా)

## 3వ హోంవర్క్

**అప్పగించబడినన పని**

**కొత్త నిబంధనలోని కొన్ని కథలు చదివి ఏసు మీతో నడవడాన్ని చూడటమే ఈ వారం మీకు అప్పగించబడినన పని. మీరు ఆయనని కోరిన వెంటనే మీకు గాని లేదా ఇతరులకు గాని సహాయం చేసిన సందర్భాల గురించి రాయండి. కొన్నిసార్లు ఆయన మనకి ఉపాయాలను కూడా అందిస్తాడు. కాబట్టి ఏసు ఇచ్చే అవకాశాలు వున్న ఆ ఉపాయాలను మీరు రాయవచ్చు. ఆ ఉపాయాలు బైబిలుతో ఏకీభవిస్తున్నాయని నిర్ధారించుకోవడానికి మీ ఉపాధ్యాయున్ని సంప్రదించండి.**

**చదవడం**

1వ **రోజు: ఆదికాండము** 6:9-22

2వ **రోజు: ఆదికాండము** 7:1-12

3వ **రోజు: ఆదికాండము** 7:13-24

4వ **రోజు: ఆదికాండము** 8:1-12

5వ **రోజు: ఆదికాండము** 8:13-22

# 4. దేవుని ఆజ్ఞ పాలించుట



వీరుడు: నోవహు

ఆదికాండము 6:9-9:17, హెబ్రీయులకు 11:7

## కంఠస్థ వాక్యము 4

“వాక్కు ప్రకారం నడుచుకునే వారుగా ఉండండి. వాక్కు వినేవారిగా మాత్రమే ఉంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే.” యాకోబు 1:22

## అవసరము అనే కథ 4



శీను వాళ్ళ తల్లిదండ్రులు ఒక పర్యటనకి వెళ్ళారు, కాబట్టి శీనుకి వాళ్ళ పిన్ని వాళ్ళ ఇంట్లో ఉండాల్సి వచ్చింది. రాత్రిళ్ళు బయటకి వెళ్ళొద్దని, అది కొంచెం ప్రమాదకరమని పర్యటనకి వెళ్ళే ముందు శీను వాళ్ళ నాన్నగారు శీనుతో అన్నారు. ఇతను రాత్రిళ్ళు బయటకి వెళ్ళడం లేదనే విషయాన్ని గుర్తుంచుకొని వాళ్ళు పర్యటనలో ప్రశాంతంగా వుండాలనుకున్నారు. "సరే నాన్న, నేను ఎక్కడికీ వెళ్ళనులే," అని శీను వాళ్ళ నాన్నగారితో అన్నాడు. వాళ్ళ అమ్మా నాన్నలు వెళ్లిపోయిన తరువాత, అదే రాత్రి అతని బంధువులు పిల్లలు కొందరు వారితో పట్టణానికి రమ్మని అతన్ని ఆహ్వానించారు. "సరే, వెళదాం పదండి," అని ప్రతీ ఒక్కరూ అన్నారు.

## 4వ ప్రధాన పాఠం

"నాకు సాలీడు పురుగులంటే అస్సలు భయం లేదు," అని మీరెప్పుడైనా అని, ఒక పురుగుని చూడగానే గట్టిగా అరిచి పరుగెత్తారా? వాళ్ళు ఏది చెప్పినా చేస్తానని మీ అమ్మా నాన్నతో చెప్పి తరువాత వాళ్ళ ఆజ్ఞని పాటించకుండా చేసారా? గత వారం మనము దేవుని వాక్యమును విశ్వసించడాన్ని నేర్చుకున్నాం. కాని అది చెప్పడానికి సులభమైనది కాని అది చేయడం మాత్రం అంత సులభమైన విషయం కాదు! యాకోబు 2:26వ వచనం క్రియలు లేని మన విశ్వాసము మృతమైనది (ప్రాణం లేనిది) అని చెబుతోంది. జీవించియున్న మిక్కిలి విశ్వాసమును కలిగివున్న ఒక మనిషి గురించి మనము తెలుసుకొనబోతున్నాం.

మనుషులందరూ చెడ్డవారిగా మారిపోగా భూమి యావత్తు మీదకి దేవుడు జలప్రళయమును రప్పించాడనికి నిర్ణయించాడని బైబిల్ చెబుతోంది. ఒక ఓడని (ఒక అతి పెద్ద ఓడ) నిర్మించమని భూమి మీద ఒకే ఒక నీతిమంతుడైన నోవహుకి దేవుడు ఆదేశించాడు.

వివిధ కారణాల వలన దేవుని ఆజ్ఞలు పాటించడం కష్టతరమైన పని. కొన్నిసార్లు మనం అలా పాటించడానికి ఇష్టపడము. నోవహు ఆ సమయంలో ఏమి ఆలోచించాడో బైబిల్ మనకు చెప్పలేదు. కాని ఊహ ప్రకారం అతను అంతకు ముందు పడవలను నిర్మించలేదు. కాని దేవుని ఆజ్ఞని పాలించడానికి తగ్గట్టుగా అతను మారవలసి వచ్చింది.

కొన్నిసార్లు దేవుని ఆజ్ఞని పాటించడం చాలా కష్టం, ఎందుకంటే అప్పుడు మనకు ఏమీ అర్థం కాదు కాబట్టి. ఆ ఓడని నిర్మించడానికి 100 సంవత్సరాలు పట్టింది, ఆ సమయంలో నోవహు  స్పష్టమైన నీలి ఆకాశాల్ని, జలప్రళయం యొక్క జాడలే లేని పరిస్థితుల్ని గమనించి ఉంటాడు! ఒక చిన్న పిల్లవాడు కిక్కిరిసిన వీధి యొక్క ప్రమాదాన్ని అర్థం చేసుకోలేకపోవచ్చు. కాని అతను వాళ్ళ తల్లిదండ్రుల యొక్క ఆజ్ఞను పాటించి దాని నుండి దూరంగా వుండాలి. మీకు అర్థం కానిదాన్ని ఎప్పుడైనా మీ తల్లిదండ్రులు చేయమని చెప్పారా?

కొన్నిసార్లు ఆజ్ఞని పాటించడం కష్టం ఎందుకంటే జనం మన గురించి ఏమనుకుంటారోనని భయపడతాం. మిగతా వారికి నోవహు ఎంత విచిత్రంగా కనిపించాడో మీరు ఊహించగలరా? కాని వారు భవిష్యత్తు చూసి వుంటే గనుక అతనికి సాయం చేసి, ఆ ఓడలో ఎక్కించుకొమ్మని కోరేవారు!

అది అసాధ్యమని కొన్నిసార్లు మనము భావిస్తాము. ప్రతీ జంతు జాతిలో రెండింటిని ఓడలోకి ఎక్కించమని దేవుడు నోవహుతో అన్నాడు. పిల్లులకు నీళ్ళంటే ఇష్టం లేదు, ఇక పడవల్లాంటి కదిలే వస్తువులలో అవి అస్సలు ఎక్కడానికి ఇష్టపడవు! నోవహు ఒక పిల్లులనే కాదు, సింహాలని, గొర్రెలని మరియు అన్ని జంతువులనీ కలిపి ఎక్కించేశాడు!

ఏదోవిధంగా నోవహు దేవుని ఆజ్ఞని పాలించి ఓడని నిర్మించాడు. జంతువులు కూడా దేవుని ఆజ్ఞని పాలించి వాటంతట అవే అక్కడకు చెరుకున్నాయి! ఒక సంవత్సరము పైన 10 రోజుల వరకు భూమి మొత్తాన్ని జల ప్రళయము ముంచెత్తి, ప్రతీదీ తుడిచిపెట్టుకొని పోయింది! ఆజ్ఞని కాపాడుకొనేవాడు బ్రతుకుతాడని బైబిల్ మనకి చెబుతోంది (సామెతలు 19:16). నోవహు విధేయత వలన అతను మాత్రమే కాదు, అతని కుటుంబం మరియు మిగతా జంతువులన్నీ కూడా రక్షించబడ్డాయి. మీరు దేవుని ఆజ్ఞని పాటిస్తే, అది మిగతా వారిని కూడా రక్షించగలదు. మనము ఇంతకు ముందు శీను అనే అబ్బాయి గురించి విన్నాము. అతన్ని బయటకి రమ్మని పిలిచిన బంధువుల పిల్లలతో బయటకి వెళ్ళేటప్పుడు, వాళ్ళ తల్లిదండ్రులు చెప్పిన విషయం గుర్తుకుతెచ్చుకొన్న శీను తను రానని వాళ్ళతో చెప్పాడు.

ఇంద్రధనుస్సుని గుర్తుగా వుంచి ఇక భూమిపై ఎప్పుడూ జల ప్రళయమును రప్పించనని దేవుడు వాగ్దానము చేశాడు. మీరు ఆకాశంలో ఇంద్రధనుస్సుని చూసిన ప్రతీసారి దేవుని వాగ్దానము గురించి మరియు నోవహు లాగే దేవుని ఆజ్ఞని ఏ విధంగా పాలించడము గురించి ఆలోచించండి.

దేవుని ఆజ్ఞను పాలించడాన్నే నేను ఎంచుకుంటాను, ఎందుకంటే అదే విలువైనది.

## 4వ పరిష్కారము



సరిగ్గా వెళ్ళబోయే ముందు, శీను వాళ్ళ తల్లిదండ్రులు చెప్పిన మాటలను గుర్తుకు తెచ్చుకొని, తను రానని వాళ్ళ బంధువుల పిల్లలతో చెప్పాడు. శీను వాళ్ళ తల్లిదండ్రుల యొక్క ఆజ్ఞని పాలించడానికే నిర్ణయించుకున్నాడు.

## 4వ కార్యకలాపము

నోవహు చెప్పేదేమనగా



"నోవహు చెప్పేదేమనగా" అనే ఒక కార్యకలాపాన్ని చేద్దాం, అందులో పిల్లలు నోవహు ఆజ్ఞని పాటించవలసి వుంటుంది. (ఇది తెలిసిన ఆటలాగే వుంటుంది, "సీమోను అంటున్నాడు") నోవహు పాల్గొనేవారి ముందు నిల్చొని వారిని వివిధ రకాల పనులు చేయమని ఆదేశిస్తాడు. "నోవహు చెప్పేదేమనగా, ఎగిరి దూకండి," అని నోవహు గనుక అంటే, అప్పుడు పిల్లలు ఆ పని చెయ్యాలి. ఒకవేళ ముందర "నోవహు చెప్పేదేమనగా" అనే మాట వాడకుండా "ఎగిరి దూకండి" అని అంటే గనుక, పిల్లలు ఏమీ చేయాల్సిన అవసరం లేదు. ఆటగాడు నోవహు ఇచ్చే ఆదేశాలని పాటించడంలో విఫలం చెందినా లేదా "నోవహు చెప్పేదేమనగా" అనే మాట వినక ముందే కదలిక చేసినా, అతడు అనర్హుడు అవుతాడు. చివరకు ఒకే పిల్లవాడు మిగిలినపుడు లేదా పిల్లలందరూ అనర్హులు అయినపుడు ఆట ముగుస్తుంది.

## కాలక్రమం 4


నోవహు జీవితం కొరకు ఒక గీత గీయండి.

ప్రశ్న: హనోకు పుట్టుక నుండి నోవహు పుట్టుక వరకు ఎన్ని సంవత్సరాలు గడిచిపోయాయి? జవాబు: 434 సంవత్సరాలు.

ప్రశ్న: నోవహు ఎంత కాలము జీవించియున్నాడు? జవాబు: 950 సంవత్సరాలు.

## పజిల్ జవాబులు 4

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| డ | ఇం | సృ | శా | డం | భూ | ధ్ర | డ | డం | లు |
| మం | ద్ర | డం | ధ్ర | యం | మి | మ | క | వు | ర్యు |
| కు | ధ | జ | మ | డ | డ | డం | తు | డ | డు |
| టుం | ను | ల | డ | మం | మ | జం | డం | మం | డం |
| బం | స్సు | ప్ర | మం | ఘ | న | త | నొం | దు | టు |
| డ | డం | వా | గ్దా | న | ము | ధ్ర | ధ్ర | న్యా | ధ్ర |
| క | నో | హ | ధ్ర | వు | క | మ | మ | య | మ |
| పా | వ | ము | మ | సో | మం | యం | డ | మై | డ |
| డం | హు | ఆ | జ్ఞా | పిం | చ | బ | డి | న | ది |
| పా | డ | డం | డు | వు | క | నే | రై | వి | క |





## ప్రశ్నలు మరియు జవాలు 4

1. నేను ఏమేమి చేయ్యాలో ఎప్పుడూ మా తల్లిదండ్రులు ఎందుకు నాకు చెప్తారు? (ఎందుకంటే వారు నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నారు, అంతేకాక నీకు ఏదైనా సరే గొప్పగానే జరగాలని వారు కోరుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా మనుషులేనని, వారు కూడా తప్పులు చేస్తారనే విషయాన్ని చర్చించుకోవడం కూడా ఉత్తమం).

2. మరి దేవుడి ఆజ్ఞని తిరస్కరించడం నన్ను ప్రజాదారణ పొందేలా మరియు నాగరికంగా కనబడేలా చేస్తే ఏమి చెయ్యాలి? (దీనిని గురించిన వివిధ సందర్భాల గురించి మాట్లాడండి. కొన్ని సమయాల్లో దేవుని ఆజ్ఞని పాలించడం లేదా ప్రజాదారణ పొందడం, ఈ రెండింటిలో ఒకదాన్నే నిర్ణయించుకోవాల్సి వస్తుందని గుర్తించేలా మీ విద్యార్థులకు సాయం చేయండి).

3. తరువాతి జీవితమంతా కూడా సంతోషంగా జీవిస్తానా? (చిన్న నాటి కథల గురించి, భౌతిక విషయాలతో ఆనందం గురించి, భూమి మీద గొప్ప జీవితం అంటే ఎలా వుంటుంది, నిత్యజీవము యొక్క ఆనందము ఎలా వుంటుంది, వీటన్నింటినీ చర్చించండి).


## 4వ ఆట

రాజు మరియు రాణి అడగడం!



- రాజు మరియు రాణి యొక్క పాత్రని పోషించడానికి ఇద్దరు పిల్లలను ఎంచుకోండి.
- మిగతా పిల్లల ముందు రెండు కుర్చీలను వారి సింహాసనాలుగా వేసి అందులో వారిని కూర్చోబెట్టండి.
- వారు ఒకసారి సిద్ధమైన తరువాత, ఉపాధ్యాయుడు రాణిని ఇలా అడుగుతాడు, "మీకు ఏమి కావాలి?"
- రాణి ఆ గదిలో వున్న ఏదో ఒక వస్తువు కావాలని చెప్తుంది. వెంటనే పిల్లలందరూ పరుగెత్తి ఆ వస్తువుని తేవడానికి వెళతారు, అమ్మాయిలు రాణి కోసం, అబ్బాయిలు రాజు కోసం తీసుకొస్తారు.
- తరువాత ఉపాధ్యాయుడు రాజుని కూడా తనకి ఏమి కావాలని అడుగుతాడు. వెంటనే రాజు లేదా రాణి కోసమో ఆ వస్తువుని తీసుకొని రావడానికి పిల్లలు ప్రయత్నిస్తారు.
- కేటాయించిన సమయం వరకూ ఆటని కొనసాగించండి.
- ఏ జట్టు అయితే వేగంగా, ఎక్కువ గౌరవప్రదంగా, విధేయతతో వుంటుందో అదే విజేతగా నిలుస్తుంది.

## హాజరు 4




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:

నోవహు

## 4వ హోంవర్క్

అప్పగించిన పని

**దేవుడు నిన్ను చేయవద్దని కోరిన వాటిని నువ్వు చేయడానికి ఉత్సుకతని చూపి, చివరికి దానికి దేవుడినే అనుసరించాలని నిర్ణయించుకున్న ఒకటి లేదా ఎక్కువ సందర్భాలని రాయడమే మీకు ఈ వారం అప్పగించిన పని.**

**చదవడం**

**1వ రోజు: ఆదికాండము** 15:1-6

**2వ రోజు: ఆదికాండము** 15:7-21

**3వ రోజు: ఆదికాండము** 21:1-6

**4వ రోజు: ఆదికాండము** 22:1-10

**5వ రోజు: ఆదికాండము** 22:11-19

# 5. పరీక్షలో ఉత్తీర్ణుడవటం



**వీరుడు: అబ్రాహము**

**ఆదికాండము** 12:1-7, 15:1-6, 21:1-3, 22:1-19, **హెబ్రియూలకు** 11:8-19

## కంఠస్థ వాక్యము 5

**"పరీక్షను ఓర్పుతో భరించేవాడు ధన్యుడు. ఆ పరీక్షలో గెలుపొందిన తరవాత దేవుణ్ణి ప్రేమించిన వారికి వాగ్దానంగా ఇచ్చే జీవ కిరీటం అతడు పొందుతాడు."**

**యాకోబు1:1**2

## అవసరము అనే కథ 5

**ఇది చాలా చాల ముఖ్యమైన పరీక్ష. ప్రతీ ఒక్కరు ఈ పరీక్ష కొరకు సిద్ధంగా వుండాలి, ఎందుకంటే ఈ పరీక్షా ఫలితాలని ఉపయోగించి జ్ఞానానికి సంబంధించిన ఒలంపిక్స్‌లోకి ఎవరు వెళతారో ఎన్నుకుంటారు. అందుకని జెస్సీ కనీసం ఆడుకోవడానికి కూడా వెళ్ళకుండా దీని కోసమే రోజంతా చదువుకుంటూ వుంది. తనకే మొదటి స్థానం రావాలనుకుంది. ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. ప్రతీ ఒక్కరూ తమ పదునైన పెన్సిళ్ళతో కూర్చీల్లో కూర్చొని సిద్ధంగా వున్నారు. ఉపాధ్యాయుడు వచ్చి వారికి పరీక్ష నిర్వహించాడు. జెస్సీ ఆశ్చర్యపోయే విధంగా, తను చదివిన సబ్జెక్టు మీద కాకుండా వేరొక దాని మీద పరీక్ష వచ్చింది.**

## 5వ ప్రధాన పాఠం



**మన విశ్వాసపు పితామహుడిగా పిలువబడే మనిషి గురించి తెలుసుకుందాం. ఒకరోజు దేవుడు అబ్రాహామును తన తండ్రి గారి పట్టణమును విడిచిపెట్టి తనతో రమ్మని పిలిచాడు, ఆ ఆజ్ఞను అబ్రాహాము పాటిస్తాడు. అబ్రాహాము, అతని భార్యకు పిల్లలు పుట్టరు. అతని జీవితంలోనే అతి గొప్ప క్షణాలలో, అతను ముసలివాడు అయినప్పటికీ అతనికి ఒక బిడ్డని ప్రసాదిస్తానని దేవుడు వాగ్దానము చేస్తాడు. అంతేకాదు, అతని వారసులు ఒక పెద్ద రాజ్యాంగా ఏర్పడతారని, ప్రపంచము మొత్తము అతని ద్వారా ఆశీర్వదించబడుతుందని అన్నాడు. అబ్రాహాము దేవునిని విశ్వసించాడు, దేవుడు దీనిని నీతియని పిలిచాడు.**

**సంవత్సరాల తరువాత, అబ్రాహాము మరియు శారాకు ఇస్సాకు అను ఒక కుమారడు జన్మించాడు. అది జరిగిన కొన్ని సంవత్సరాల తరువాత, దేవుడు అబ్రాహాము యొక్క సొంత కుమారున్ని బలిగా అర్పించమని కోరతాడు, తాను ఎంతగానో ప్రేమించే, దేవుడిచ్చిన నెరవేరిన వాగ్దానము ద్వారా జన్మించిన తన కుమారున్ని బలిగా కోరతాడు! ఇస్సాకుని**

కాపాడదామనే ఆలోచనని దేవుడు కలిగివున్నాడు, కాని అబ్రాహాముకి అంతవరకూ చెప్పలేదు. అతన్ని ఎంత ఎక్కువగా ప్రేమిస్తున్నాడో చూడటానికి దేవుడు ఎదురు చూసాడు.

కొన్నిసార్లు దేవుడు మన జీవితాల కొరకు గొప్ప ఆలోచనలని కలిగివుంటాడు, కాని అవి నిజంగా మారే ముందే ఒక పరీక్ష వచ్చి చేరుతుంది. మనము ఆయనని ఎంతగా ప్రేమిస్తున్నామో దేవుడు తెలుసుకోవాలనుకుంటున్నాడు. ఈరోజు దేవుడు నిన్ను దేని కోసం కోరుతున్నాడు? కొన్నిసార్లు ఒక చెడ్డ దాన్ని మార్చుకోవలసి వస్తుంది, ఉదాహరణకి ఒక చెడ్డ అలవాటు, నీ మీద చెడు ప్రభావం చూపెట్టే ఒక స్నేహితుడు, అబద్ధమాడటాన్ని మానివేయడం, లేదా మీ అమ్మగారికి ఇంటి పనులు చేసి పెట్టడం. అన్ని సమయాల్లో చెడ్డది కాని మరేదైనా కూడా. అబ్రాహాము కుమారుడు ఇస్సాకు చెడ్డవాడు కాదు. కొన్నిసార్లు మంచి విషయమే దేవుని యందు మీయొక్క ప్రేమతో పోటీ పడుతుంది. కొందరి విషయంలో, వారు ఉన్నత పేరు పొందాలనుకున్నప్పటికీ వారిని ఉన్నత విద్యను చదవడం వదిలేయమని దేవుడు వారిని అడుగుతాడు, ఇంకొందరి విషయంలో, వారికి ఉన్నత విద్య చదవడం ఇష్టం లేకపోయినప్పటికీ వారిని దానిని కొనసాగించమని కోరతాడు. అదొక సంగీత వాయిద్యం కావొచ్చు, మీకిష్టమైన వ్యక్తి కావచ్చు, మీకిష్టమైన కార్టూన్ కావచ్చు. చాలా మంది క్రైస్తవులు ఏదో ఒకటి విడిచిపెట్టడానికి ఇష్టపడరు, అలా వారు వారి విశ్వాసంలోనే చిక్కుకొని వుండి ఎదగడం మానివేస్తారు, సరిగ్గా తప్పుడు సబ్జెక్టుని ఎంచుకున్న జెస్సీ లాగే. దేవుడిని లేదా ఇంకొక దానిని ఎంచుకోవాల్సిన సమయం వస్తే, మీరు దేనిని ఎంచుకుంటారు?

అతి కష్టతరమైన మార్గంలో అబ్రాహాము దేవుని ఆజ్ఞని పాటించాడు. అతను ఇస్సాకుని వెంటబెట్టుకుని ఒక పర్వతము శిఖరము పైకి చేరి, అక్కడ అతనిని కట్టివేసి బలిపీఠము మీద ఉంచాడు. అబ్రాహాము తన కుమారున్ని వధించడానికి కత్తిని తీయబోగా, దేవుడు అతన్ని ఆపివేశాడు! దేవుడు అతనికి దగ్గరి పొదలో చిక్కుకొని వున్న ఒక పొట్టేలుని చూపించగా, అతని కుమారునికి బదులు దానిని బలిగా అర్పించాడు. ఈ విధంగా అబ్రాహాము దేవున్ని ప్రపంచంలో మరే ఇతర దానికంటే ఎక్కువగా ప్రేమించాడనే విషయము ఇక్కడ స్పష్టమవుతున్నది.

తన స్వంత కుమారుడైన ఏసు క్రీస్తుని మన స్థానంలో మరణించడానికి పంపి దేవుడు కూడా అదే రకమైన త్యాగం చేసాడు. ప్రతీదాంట్లో ఇతరులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి అని ఏసు క్రీస్తు ప్రభువు వారు సెలవిచ్చారు (మత్తయి సువార్త 7:12), అంతేకాకుండా తన జీవితాన్ని మనకి అర్పించడం ద్వారా ఆ మాటలను వాస్తవంగా ఆచరణలోకి పెట్టాడు. దేవుడు తన దగ్గరున్న ప్రతీది మనకిచ్చాడు, అంతేకాకుండా మనలని తనకోసం అదే చేయమని చెప్పాడు.

నేను ప్రపంచంలో మరే ఇతర దానికంటే కూడా ఎక్కువగా నేను దేవున్ని ప్రేమిస్తున్నాను, మరియు నన్ను కోరిన ప్రతీది ఆయనకి ఇవ్వడానికి నేను ఎంచుకుంటున్నాను.


## 5వ పరిష్కారము



పరీక్ష రాసేటప్పుడు ఆమె చాలా భయపడింది. ప్రతీ ఒక్కరు పరీక్ష రాసిన తరువాత దానిని ఉపాధ్యాయుడు సరిచూసి వాళ్ళ ఫలితాన్ని ప్రకటించాడు. ప్రతీ ఒక్కరూ పరీక్షలో ఉత్తీర్ణత పొందారు, కాని ఒక జెస్సీ తప్ప. తన తరగతి సహా విద్యార్థులందరూ ఆమెని ఎగతాళి చేసినప్పుడు జెస్సీ చాలా బాధపడింది.

## 5వ కార్యకలాపము

**త్వరిత పరీక్షలు**



భౌతికమైన మరియు ఆత్మీయమైన వస్తువులలో పిల్లలు దేనిని ఎక్కువగా కోరుకుంటారో కనిపెట్టడానికి ఈ కార్యకలాపం ఉద్దేశించబడింది. తరగతిలో మూడు త్వరిత పరీక్షలు ఉంటాయని పిల్లలతో చెప్పండి; వారికి ఆ పరీక్ష ఎప్పుడు వుంటుందో తెలియకూడదు.

పరీక్షలు:

1. తరగతి గదిలో అందరికీ కనిపించే విధంగా మరియు అందరికీ అందుబాటులో వుండే చోటులో కొన్ని నాణేలను వుంచండి. తరగతి జరుతున్నప్పుడు, ఎవరైనా వాటిని తీసుకుంటారో, లేదా వాటిని చూసిన తరువాత ఏం చేస్తారో గమనించండి. ఆ నాణేలను తీసుకొని పిల్లవాడు పరీక్షలో ఉత్తీర్ణుడవుతాడు.

2. ప్రతీ పిల్లవాడి కోసం కొన్ని చిరుతిండ్లు తీసుకొని రండి, కాని అవన్నీ సమానంగా లేకుండా చూడండి. కొన్ని ఎక్కువ రుచికరమైనవి కొన్ని తక్కువ రుచికరమైనవి లాగా వుండాలి. వారి వారి చిరుతిండ్ల కొరకు ముందుకు వచ్చి వాటిని స్వీకరించమని పిల్లలకు చెప్పండి. ఏ పిల్లవాడైతే గొప్ప చిరుతిండిని తీసుకొని వెళ్ళడో, అతను పరీక్షలో ఉత్తీర్ణుడవుతాడు.

3. సేవ చేసే అవకాశాన్ని వారికి ఇవ్వండి. తరగతి పూర్తైన తరువాత తరగతి గదిని శుభ్రం చేయడంలో సాయం చేయమని పిల్లలను కోరండి. ఏ పిల్లవాడైతే చక్కగా శుభ్రం చేస్తాడో అతను పరీక్షలో ఉత్తీర్ణుడవుతాడు.

ముగింపు: మూడు పరీక్షలు పూర్తి అయిన తరువాత, సాక్ష్యమేంటో, ఎవరు ఉత్తీర్ణులయ్యారో పిల్లలకు చెప్పండి, ఎందుకు అయ్యారో వివరించి చెప్పండి.


## కాలక్రమం 5

అబ్రాహాము జీవితమూ కొరకు ఒక గీత గీయండి.

ప్రశ్న: అబ్రాహాము జన్మించినపుడు నోవహుకి ఎంత వయసు? జవాబు: 890 సంవత్సరాలు

ప్రశ్న: అబ్రహాము ఎంత కాలం జీవించాడు? జవాబు: 175 సంవత్సరాలు.

## పజిల్ జవాబులు 5




| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వృ | ప | చం | ద్ర | క్ర | షి | శా | అ | ద్ర | స్పృ |
| ప | రి | క్ష | వృ | మ | చం | ద్ర | ధ్య | డం | మ |
| స్పృ | శో | మ | ష్టిం | శి | ఆ | త్మ | య | మై | న |
| ష్టిం | ధిం | డ | డం | క్ష | శ్చ | మ | నం | వృ | ము |
| డం | చు | మం | యం | ణ | ర్య | డ | ద్ర | స్పృ | జు |
| యం | ము | ఖ్య | మై | న | ప | మం | జీ | వి | తం |
| నీ | డం | శా | ము | వృ | ర | క్రై | వృ | ఓ | క |
| వృ | వృ | ద్ర | స్పృ | జు | చు | మ | స్త | డం | డు |
| తె | లు | సు | కో | ను | ట | డ | ద్ర | వృ | రై |
| వృ | మ | ష్టిం | ర్యు | మ | ష్టిం | మం | దే | క | లు |



## ప్రశ్నలు మరియు జవాబులు 5

1. మీరు పొందే అత్యుత్తమ స్థానాన్ని ఇంకెవరో భర్తీ చేస్తే, ఎందుకంటే వారు మీకన్నా బాగా చేశారు కాబట్టి, అప్పుడు మీరేం చేస్తారు? (బాధపడటానికి బదులు ఆ ఇతర వ్యక్తిని లేదా ఉపాధ్యాయున్ని క్షమించేలా ఏ విధంగా దేవునిని సహాయం కోరాలో చర్చించండి. ఇక తరువాతి అవకాశం కొరకు మీరు ఏ విధంగా చదవాలో, ఏ విధంగా కష్టపడాలో కూడా చర్చించండి.).

2. దేవుని నుండి మీకు ఎదురైన చివరి పరీక్ష ఏది? (వారు చిన్న పిల్లలు కావచ్చు లేదా పెద్ద పిల్లలు కావచ్చు, ఖచ్చితంగా దేవుడు సాయం చేశాడని లేదా వారిని సవాలు చేశాడని అనుకునే సమయాన్ని వారందరూ ఎదుర్కొని వుంటారు. అలాంటి సందర్భాన్ని అందరితో పంచుకోవడానికి వారికి ఒక అవకాశం ఇవ్వండి. ఈ పాఠ్యంశాన్ని రాసిన క్రిస్టినా జీవితంలోని ఒక ఉదాహరణ: నేను యుక్త వయసులో వున్నపుడు చిన్న చిన్న పరీక్షలు ఎదుర్కోవడం నాకు గుర్తుంది. నేను నృత్య ప్రదర్శనలు ఇక చేయనని దేవునితో ఒకసారి వాగ్దానము చేసాను. అప్పుడు అది చాలా సులభమైన పని అనుకున్నాను, కాని అంతలోనే మా చర్చిలో ఒక నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు! ఎంతటి ఆశ్చర్యం! నా వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ, ఒక క్రైస్తవ కార్యక్రమానికి వెళ్లకపోవడం చాలా కష్టంగా అనిపించింది).

3. మన ఆత్మీయ జీవితాలలో మంచి మార్కులు ఎలా సంపాదించాలి? (ఇతరులు చూడటం కోసం కేవలం "మతపరమైన" పనులే చేసే పరిసయ్యుల లాగా మారేలా మన విద్యార్థులకు శిక్షణ ఇవ్వకుండా మనం చాలా జాగ్రత్త వహించాలి. మతపరంగా ఉండటానికి మరియు ఏసుని హృదయముతో అనుసరించడానికి మధ్య గల వ్యత్యాసాన్ని వారు చూసేలా వారికి సాయం చేయండి. మనుషులు చూడగలిగేది మాత్రమే మీరు చేస్తున్నారా? లేదా ఎవరూ చూడక పోయినా దేవుడు దాన్ని చేయమని నన్ను కోరుతున్నట్టు నాకు అనిపిస్తున్నందు వలన నేను దాన్ని చేస్తున్నానా?)


## 5వ ఆట

వస్తువుని ఊహించండి.



- కొన్ని వస్తువులని సమకూర్చండి (పువ్వు, కలము, గుండీలు, బంతి, ధనుస్సు, చెవి కమ్మ, మొదలైనవి...). పిల్లలకి వాటిని చూపించకండి.
- పిల్లల కళ్ళకి గంతలు కట్టి, ఆ వస్తువు యొక్క వాసన చూడటం, దాన్ని చేత్తో బాగా పరిశీలించడం చేసిన తరువాత అదేంటో చెప్పమని వారిని అడగండి.
- పిల్లలు వీలైనన్ని వస్తువులని తాకి ఊహించి చెప్పేటట్టుగా పిల్లలను బృందాలుగా ఏర్పరచి, ఆ వస్తువులని ఒక సంచిలో పెట్టి ప్రతీ బృందానికి ఆ సంచిని మీరు అందజేయవచ్చు.

## 5వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:

అబ్రాహాము

## 5వ హోంవర్క్

**అప్పగించిన పని**

**మీ కలల గురించి, మీరు మీ జీవితంలో చేయాలనీ ఆశిస్తున్న పనుల గురించి రాయడమే ఈ వారం మీకు అప్పగించచన పని. అవి మీకిష్టమైనవి కావచ్చు, ఉదాహరణకి వ్యోమగామి కావడం, సైనికుడు కావడం, వైద్యుడు కావడం, లేదా ఒక వ్యాపారవేత్తగా మారడం. గొప్పగా ఆలోచించండి---ఎందుకంటే మీ దేవుడు కూడా చాలా గొప్పవాడు. అప్పుడు దేవుడి కొరకు మీరేదైనా వదిలి పెట్టాలేమో ఆయనని అడగండి, దాని గురించి మీ ఉపాధ్యాయున్ని సంప్రదించి ఈ వారము దానిని పూర్తి చేయండి.**

**చదవడం**

1వ **రోజు: ఆదికాండము** 25:19-26


2వ **రోజు: ఆదికాండము** 25:27-34

3వ **రోజు: ఆదికాండము** 27:1-17

4వ **రోజు: ఆదికాండము** 27:18-29

5వ **రోజు: ఆదికాండము** 27:30-45

# ౬. ఆత్మీయతకు విలువనిచ్చుట



**వీరుడు: ఇస్సాకు**

**ఆదికాండము** 25:19-34, 27:1-40, **హెబ్రీయులకు** 11:20

## కంఠస్థ వాక్యము 6

**"¿ఒక మనిషి ప్రపంచమంతా సంపాదించి, తన ప్రాణాన్నే పోగొట్టుకుంటే ఆ వ్యక్తికి ఏం లాభం?" మార్కు 8:36**

## అవసరము అనే కథ 6



**పొద్దున్నే జీవస్ వాళ్ళ అమ్మగారు జీవస్‌ని వాళ్ళ అమ్మమ్మ వాళ్ళింటికి వెళ్లి ఒక కప్పు చక్కర తీసుకొని రమ్మని చెప్పింది. అతను నిద్రలేచి వాళ్ళ అమ్మమ్మ వాళ్ళింటికి వెళ్ళాడు. అతను అక్కడకు వెళ్ళిన వెంటనే మొట్ట మొదటగా అతను టేబుల్ మీద ఒక నాణేన్ని చూశాడు. "అమ్మమ్మా, అమ్మమ్మా అని పిలిచాడు," కాని తను ఎంతకీ స్పందించలేదు. ఎవరు నన్ను చూడటం లేదని, ఆ నాణెం గనుక తను తీసుకుంటే చాక్లెట్టు కొనుకోవచ్చని, అప్పుడు ఎవరూ కూడా తనను ఎగతాళి చేయరని, ఎవరు నన్ను గుర్తించరు కాబట్టి దాన్ని నేను తీసుకుంటానని జీవస్ అనుకున్నాడు. కొన్ని నిముశాల తరువాత వాళ్ళ అమ్మమ్మ బయటకి వచ్చి అతనికి ఒక కప్పు చక్కెర ఇచ్చింది.**

## 6వ ప్రధాన పాఠం

**గత వారం మనం పరీక్షలో ఉత్తీర్ణత పొందడాన్ని నేర్చుకున్నాము. శారీరక విషయాల కంటే ఆత్మీయ విషయాలకు నిలకడగా మనం విలువ ఇవ్వడాన్ని ఈరోజు మనం నేర్చుకుందాం.**

**అబ్రాహాము పెరిగి పెద్దయి తన స్వంత కుటుంబాన్ని ఏర్పరచుకున్నాడు. తనకు తానే ఒక భార్యని ఎంచుకోవడానికి బదులు, అతని తండ్రియే అతని కోసం ఒక భార్యని ఎంపిక చేసేలా అనుమతిచ్చాడు (ఆదికాండము** 24). **తరువాత ఇస్సాకు మరియు అతని భార్య రిబ్కాకు ఏశావు మరియు యాకోబు అను ఇద్దరు కవలలు జన్మించారు.**

**ఒకరోజు ఏశావు వేట నుండి విపరీతమైన ఆకలితో ఇంటికి వచ్చాడు, అంత ఆకలితో చచ్చిపోతానేమో అనుకున్నాడు. తిండి కోసం ఎంతగా తపించాడంటే దాని కోసం ఏదైనా ఇచ్చేయలనుకున్నాడు! ఇలాగే ఏదైనా ఇచ్చెంతలా మీరు తపించారా? యాకోబు ఏశావుని మోసం చేయాలని ప్రయత్నించాడు. జ్యేష్ఠత్వమును (పెద్దరికాన్ని) ఇస్తే దానికి బదులుగా**

భోజనము ఇస్తానని అతను అన్నాడు, దానికి ఏశావు అంగీకరించాడు! ఒక పాత్రెడు తిండి కోసం తన జీవిత విధి మొత్తాన్ని మార్పిడి చేసుకున్నాడు!!

ఆరోజుల్లో తండ్రులు వారు చనిపోక ముందే కుమారులను ఆశీర్వదించేవారు. ఇస్సాకు ముసలివాడై తన కంటి చూపుని కోల్పోయినందున ఏశావుని ఆశీర్వదించాలని అనుకున్నాడు. కాని యాకోబు తన తల్లి మాట విని, ఏశావు లాగానే దుస్తులు ధరించి మోసపూరితంగా ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు! ఒక పాత్రెడు తిండి పెద్ద నష్టమేమి కలిగించదని ఏశావు అనుకున్నాడు, కాని తన జ్యేష్ఠత్వమును తిరిగి పొందడానికి ప్రయత్నించినపుడు, తాను పొందలేకపోయాడు! అతను దాన్ని శాశ్వతంగా కోల్పోయాడు!

ఇస్సాకు ఆత్మీయమైన వస్తువులకు విలువిచ్చాడు.

తన వారసులు భూమిని పొందుతారనే దేవుడి వాగ్దానాన్ని విశ్వసించి, యకోబుని ఆ వాగ్దానముల ద్వారా ఆశీర్వదించాడు.

మనలో అందరి కొరకు దేవుని దగ్గర ఒక జ్యేష్ఠత్వము, ఒక ప్రణాళిక మరియు ఆశీర్వాదము వుంటాయి. కాని మనము జాగ్రత్తగా గనుక ఉండకపోతే, మనమే ఆ ప్రణాళికను మన ఎంపికలకు పణంగా పెట్టి వ్యాపారం చేసే ప్రమాదం వుంటుంది! నీవు అబద్ధమాడి, సంపాదించిన మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చాయని చెబితే, కొంత సమయం వరకు నువ్వు మంచిగానే కనిపించొచ్చు, కాని వాస్తవానికి నువ్వు విశ్వసనీయతను కోల్పోయావు! ఇంతకు ముందు, జీవన్ వాళ్ళ అమ్మమ్మ వాళ్ళ ఇంట్లోని నాణేన్ని తీసుకుందాం అనుకున్నాడు, కాని అంతలోనే దీవెన ఇంట్లోకి వచ్చి అతన్ని రక్షించింది! ఆ నాణెం కన్నా కూడా అతని ఆత్మ విలువైనదని ఆమె అతనితో చెప్పింది, అతను వెంటనే ఆ నాణాన్ని తీసిన చోటే  తిరిగి పెట్టాడు.

మీకు వయసు పైబడిన కొద్దీ, ఇది ఇంకా ప్రమాదకరంగా మారుతుంది. ఎంతో మంది క్రైస్తవులు ఇతరుల హృదయాన్ని చూడకుండా కేవలం వారి అందం లేదా స్థాయిని చూసి పెళ్ళి చేసుకుంటారు. ఇక తరువాత వారు దేవునికి సేవ చేయాలనుకున్నప్పుడు, వారి జీవిత భాగస్వాములే దానికి అడ్డుపడతారు. ఎవరిని పెళ్ళి చేసుకోవాలనే విషయం శాశ్వతమైనది! ఇస్సాకుని మరియు రిబ్కాని విపరీతంగా విసిగించిన స్త్రీని ఏశావు పెళ్ళి చేసుకున్నాడు (ఆదికాండము 27:46). దానికి విరుద్దంగా, ఇస్సాకు మరియు తరువాత అతని కుమారుడు యాకోబు ఇద్దరూ కూడా తమ భాగస్వామిని ఎంచుకోవడంలో ఆత్మీయతకు విలువిచ్చారు.

ఈ జీవితంలోని బాధలు మరియు సంపద యొక్క మోహము, కపటము నిన్ను ఫలము పొందకుండా, నీ జ్యేష్ఠత్వమును పొందకుండా నిన్ను దూరంగా ఉంచుతాయి (మత్తయి సువార్త 13:22). ఎంతటి కోరిక ఉన్నప్పటికీ మీ జ్యేష్ఠత్వమును విలువ తక్కువ దానిగా పరిగణించి దానిని మరే ఇతర దానికోసమో బేరంగా పెట్టకుండ జాగ్రత్త వహించండి.

శారీరక విషయాల కంటే ఆత్మీయ విషయాలకే విలువ ఇవ్వడానికి నేను ఎంచుకున్నాను.

## 6వ పరిష్కారము



సమయానికి దీవెన ఇంట్లోకి వచ్చి జీవస్‌ని రక్షించింది! ఆ నాణెం కన్నా కూడా అతని ఆత్మయే విలువైనదని అతనితో చెప్పింది! జీవస్ తన తప్పుని తెలుసుకొని దీవెనకి ధన్యవాదాలు తెలుపుతూ ఆ నాణాన్ని వెంటనే తిరిగి అక్కడే పెట్టేశాడు.

## 6వ కార్యకలాపము

**నిర్ణయపు స్మారక చిహ్నాలు**



ఈ కార్యకలాపంలో పిల్లలు ఒక పిన్నీసుకి ఒక రిబ్బనును కట్టి ఈ వారంలో వారు తీసుకునే ముఖ్యమైన నిర్ణయాలను గుర్తుంచుకోవడానికి దానిని ఉపయోగిస్తారు. ఆ రిబ్బనుని దుస్తులకి కూడా కట్టవచ్చు. ఆత్మీయ ఎంపికలను చేసేందుకు వీలుగా ప్రభువు వారికి గుర్తుచేస్తాడని అందరూ కలిసి ప్రార్థించండి.

## 6వ కాలక్రమం


ఇస్సాకు జీవితం కొరకు గీత గీయండి.


ప్రశ్న: ఇస్సాకు జన్మించినపుడు అబ్రాహాముకి ఎంత వయసు? జవాబు: 100 సంవత్సరాలు

ప్రశ్న: ఇస్సాకు ఎంత కాలం జీవించాడు? జవాబు: 180 సంవత్సరాలు.

## పజిల్ జవాబులు 6

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| మం | యం | డం | గు | పా | ధ్ర | స్మృ | వా | డ | డం |
| కా | ని | ది | డం | డ్డి | మ | ష్టిం | ర | మం | యం |
| పా | పా | డ | డం | డు | త | యం | స | వే | ధ్ర |
| వి | శా | రీ | ర | క | మై | న | త్వ | చి | మ |
| యం | ధే | క | ఎం | చు | కొ | ను | ము | యుం | డ |
| యా | డం | య | మ | ష్టిం | స్తో | ద | రు | డు | మం |
| కో | మ | ష్టిం | త | పా | ర్వా | పా | డ | డం | డు |
| బు | ఇ | ధ్ర | స్మృ | శీ | ధ్ర | స్మృ | ఏ | మ | ష్టిం |
| ధ్ర | స్మృ | స్సా | ఆ | త్మీ | య | మై | న | శా | క |
| మ | ష్టిం | పా | కు | మ | ష్టిం | మం | యం | డం | వు |





## ప్రశ్నలు మరియు జవాబులు 6


**1. మనం శారీరక ప్రపంచానికి బదులు ఆత్మీయ ప్రపంచానికే విలువ ఇస్తామని చూపించే కొన్ని ఉదాహరణలు ఏవి? (విద్యార్థులను కొన్నింటిని ఆలోచించనివ్వండి: స్నేహితులు, పని, ప్రజాదారణ, చర్చిలో సేవ చేయడం, మొదలైనవి).**

**2. సరిగ్గా అనిపించేది మీకు అస్సలు నచ్చనపుడు మీకు ఎలా వుంటుంది? (వారి అనుభవాలను తెలిపేందుకు కావలసిన సమయాన్ని విద్యార్థులకు ఇవ్వండి).**

3. నేనొక్కడిని మాత్రమే అందులో పాల్గొనడం లేదనే విషయం మీకు ఎలా అనిపిస్తుంది? (ఇతరులు ఎవరూ చేయని సమయంలో సరైన పనిని చేయడానికి ఎంత కష్టంగా వుంటుందనే దాని గురించి మాట్లాడటానికి వారికి అవకాశం ఇవ్వండి. కొన్ని నిర్దిష్ట సందర్భాల గురించి మాట్లాడండి).

## 6వ ఆట

**మంచి మరియు చెడు**




మంచి మరియు చెడుల మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోవడం చాలా కష్టం. ఈ ఆటలో ఆత్మీయ విలువకి ప్రతినిధిగా వుండే ఏదైనా విషయాన్ని గుర్తించడాన్ని సాధన చేస్తాము.

రెండు జాడిలలో సగం వరకు బియ్యంతో నింపండి. ప్రతీ జాడీలో 15 పిన్నీసులను వుంచండి. (పిన్నీసులన్నీ గట్టిగా మూసి ఉండేటట్లుగా జాగ్రత్త వహించండి.) పిన్నీసులను మరియు బియ్యాన్ని చక్కగా కలపండి. రెండు జట్లని ఏర్పరచి, ప్రతీ జట్టులోని ఒక పిల్లవాడి కళ్ళకు గంతలు కట్టండి.

ఉపాధ్యాయుడు "రెడీ" అని చెప్పిన వెంటనే కళ్ళకు గంతలున్న ఇద్దరు పిల్లలు చూడకుండా ఆ జాడీల్లో చెయ్యి పెట్టి వెతికి వాళ్ళకు దొరికినన్ని పిన్నీసులను జమ చేస్తారు. వాళ్ళ చేతులతో బియ్యానికి మరియు పిన్నీసులకి మధ్య తేడాని కనుక్కోవడం కష్టమనే విషయాన్ని వాళ్ళు తెలుసుకుంటారు. ఇలా ఆడించి ప్రతీ పిల్లవాడు సంపాదించిన పిన్నీసులను లెక్కబెట్టడానికి సమయాన్ని కేటాయించండి. ఏ జట్టు అయితే ఎక్కువ పిన్నీసులని గెలుచుకుంటుందో దాన్నే విజేతగా మీరు ప్రకటించవచ్చు.

## 6వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:
ఇస్సాకు

## 6వ హోంవర్క్

**అప్పగించిన పని**

**మీరు ఎదగవలసిన జీవితం అనే జ్యేష్ఠత్వమును గురించి రాయడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని. మొదటగా మీ కుటుంబం యొక్క జ్యేష్ఠత్వముకు (పెద్దరికానికి) ఎటువంటి విలువ లేదని మాత్రం అనుకోకండి. దానికి చాలా విలువ వుంది. అది ఒక మెకానిక్, ఒక ఇంజనీరు, లేదా ఒక నర్సు లాగా అన్నమాట. మీరు మీ ఊరిలో గాని లేదా మీ దేశంలో గాని ఒక గొప్ప పని చేసినవారు కాగలరు. కాని మీ ఆత్మీయ జ్యేష్ఠత్వము గురించి కూడా రాయండి. నీవు దేవుని యొక్క కుమారుడివి మరియు నీవు అతని శక్తివంతమైన కుటుంబానికి చెందిన వాడవు. దేవుడు నీకు వివిధ రకాల నైపుణ్యాలను మరియు ఆశలను ఇచ్చాడు, ఇక వాటి ద్వారా తన ఆత్మీయ కుటుంబలో నిన్ను విజయానికి చేర్చగలడు. మీ ఉపాధ్యాయునికి దీనిని మీరు చూపెట్టవచ్చు, కాని అది అంతగా అవసరం లేదు. ఎందుకంటే మీ హృదయమే దేవునికి విలువైనది.**

**చదవడం**

1**వ రోజు: ఆదికాండము** 28:10-15

2**వ రోజు: ఆదికాండము** 28:16-22

3**వ రోజు: ఆదికాండము** 32:1-8

4**వ రోజు: ఆదికాండము** 32:22-27

5**వ రోజు: ఆదికాండము** 32:28-32

# 7. దేవుని ఆశీర్వాదము



**వీరుడు: యాకోబు**

**ఆదికాండము** 27:41-28:2, 28:10-15, 28:20-22, 31:3-13, 31:22-24, 32:9-12, 32:22-30, 33:1-11, 35:1-5, **హెబ్రీయులకు** 11:21

## కంఠస్థ వాక్యము 7

**"దానికి ఆయన, "అది నిజమే కానీ దేవుని మాట విని దాని ప్రకారం జీవించేవారు ఇంకా ధన్యులు" అని చెప్పాడు." లూకా 11:28**

## అవసరము అనే కథ 7



**తనని ఎప్పుడూ కూడా పార్టీలకి పిలిచే ఒక స్నేహితుడు వున్నాడు రవికి. కాని ఒకరోజు పార్టీలోని పిల్లలందరూ చెడ్డగా ప్రవర్తించడం రవి చూశాడు. ఆ పార్టీల వ్యవహారాలు రవికి అంతగా నచ్చలేదు. పిల్లలు చెడ్డగా ప్రవర్తించినపుడు దేవునికి నచ్చదని రవికి బాగా తెలుసు. తరువాత ఇంకొక సెలవు దినం రోజున అతని స్నేహితుడు రవికి ఇంకొక పార్టీకి ఆహ్వానించి, అది అన్నిటికంటే గొప్పగా ఉంటుందని తనతో చెప్పాడు. రవికి వోవాలని వుంది, కాని మనో ధైర్యంతో, "నేను రాను" అని అన్నాడు. అతని స్నేహితుడు ఆ మాట విన్న వెంటనే, "నువ్వు ఇప్పుడు నాతో రాకుంటే గనుక నేనిక నీతో ఎప్పటికీ మాట్లాడను. నీ గొప్ప స్నేహితున్ని కోల్పోతావు," అని అన్నాడు. ఆ మాట రవిని చాలా బాధించింది. ఏం చేయాలో అతనికి తెలియలేదు. పార్టీకి వెళ్ళడం తప్పు అని తనకి తెలుసు, కాని తన గొప్ప స్నేహితున్ని అతను వోగొట్టుకోవాలని అనుకోలేదు.**

## 7వ ప్రధానం పాఠం

**మన జీవితంలో భౌతికమైన (శారీరక) విషయాల కొరకు లేదా దేవుని ఆశీర్వాదము (ఆత్మీయమైన) కొరకు వోరాడే ఎంపికను కలిగివుంటాము. ఏశావు యొక్క జ్యేష్ఠత్వమును తీసుకొన్న తరువాత, అతను చంపివేస్తాడనే (శారీరకమైనది) భయంతో యాకోబు పారివోయాడు, కాని అదే సమయంలో అతని తల్లిదండ్రుల ఆజ్ఞని (ఆత్మీయమైనది) పాటించడం ద్వారా దేవుని ఆశీర్వాదాన్ని కూడా నెరవేర్చుకున్నాడు. తనకి మేలు చేసేటట్టుగా, తన దగ్గరున్న ఒకే ఒక భౌతిక వస్తువు తన కర్ర మాత్రమేనని బైబిల్ చెబుతోంది. నిద్రలో తనకి ఒక కల వచ్చింది, అందులో పరలోకానికి వేసియున్న ఒక నిచ్చెన పైనుండి కొందరు దేవుని దూతలు ఎక్కడం మరియు దిగడం అతను చూశాడు, అంతేకాక, అతనికి ఎంతో మంది**

వారసులు ఉంటారని, వారు ఆ దేశాన్ని కలిగివుంటారని దేవుడు అతనికి వాగ్దానము (ఆత్మీయమైన) చేశాడు. యాకోబు దేవుడిని తన వెంట ఉండమని (ఆత్మీయమైన) కోరాడు, అది దేనికన్నా కూడా ఒక గొప్ప స్వాధీనమని చెప్పవచ్చు.

యాకోబు విస్తరించిన తన కుటుంబాన్ని కలుసుకున్నాడు, పెళ్ళి చేసుకున్నాడు, పిల్లలను కన్నాడు, అంతేకాక తన మామ లాబాను కొరకు 21 సంవత్సరాలు పని చేశాడు! అతని మామ అతనిని మళ్ళీ మళ్ళీ మోసం చేసాడు (భౌతికమైనది). కాని దేవుడు యాకోబు వెంట వుండి, అతనికి ఒక పెద్ద కుటుంబం మరియు ఆస్తి (భౌతికమైనది) ఉండేలా అతన్ని ఆశీర్వదించాడు (అత్మీయమైనది). యాకోబు వలన లాబాను కూడా ఆశీర్వదించబడ్డాడు (ఆదికాండము 30:27). కొన్నిసార్లు దేవుని ఆశీర్వాదము మన చుట్టూ వున్న వాళ్ళకి కూడా తాకుతుంది. కాని యాకోబు బాధపడి, లాబాను నుండి పారిపోయినపుడు (శారీరకమైనది), దేవుడు లాబానుతో మాట్లాడి యాకోబును రక్షించాడు (అత్మీయమైనది).

యాకోబు తిరిగి ఇంటికి వెళ్ళడానికి తీవ్రంగా భయపడ్డాడు! ఎందుకంటే ఒకవేళ ఏశావు అతనిని ఇంకా చంపాలనే అనుకుంటుంటే ఎలా? అతను తన కుటుంబాన్ని మరియు తనకి చెందిన వాటన్నింటినీ సమూహాలుగా విభజించాడు. ఎందుకంటే ఒక సమూహం గనుక దాడికి గురైతే, ఇంకొక సమూహం తప్పించుకోవచ్చు (శారీరకంగా). రాత్రి సమయాల్లో ఆశీర్వాదం కొరకు అతను దేవునితో పోరాడాడు (అత్మీయమైనది).

యాకోబుని ఆశ్చర్యానికి గురిచేసే విధంగా, ఏశావు పరుగెత్తుకుంటూ వచ్చి అతన్ని కౌగిలించుకున్నాడు! ఇక యాకోబు ఏశావుకి ఒక పెద్ద బహుమతి ఇచ్చాడు. భౌతికమైన ఆశీర్వాదాల కంటే దేవుని యొక్క ఆశీర్వాదానికి మనం విలువనిచ్చినపుడు, జనం గురించి భయపడటానికి బదులు మనం ఔదార్యంతో కూడా మెలగగలము.

తరువాత దేవుడు యాకోబుని మరియు అతని కుటుంబానికి అన్యదేవతలను వదిలించుకొమ్మని చెప్పాడు, కాబట్టి వారు ఆ విగ్రహాలను, వారి చెవి పోగులను (భౌతికమైనది) పాతి పెట్టారు. వారు అలా చేసినపుడు, వారికి కీడు చేయదలచిన వారందరూ భయపడ్డారు! (అత్మీయమైనది) యాకోబు ఇలా అన్నాడు, "నేను వెళ్ళిన ప్రతీ మార్గమున దేవుడు నాకు తోడైయున్నాడు." (ఆదికాండము 35:3)

యాకోబు లాగానే, ఒకవైపు భౌతిక కోణం మరియు ఇంకోక వైపు ఆత్మీయ కోణం కలిగిన ప్రపంచంలో మనం జీవిస్తున్నాము. ప్రపంచం మొత్తం ఎక్కువ స్థాయి కొరకు, బొమ్మల కొరకు, అందం కొరకు, ప్రజాదారణ కొరకు, మరియు మెరుగైన అర్హతల కొరకు పోరాడుతోంది. క్రైస్తవులు కూడా చర్చికి వెళ్ళి బైబిలుతో ఏకీభవిస్తున్నామని చెప్పగలిగి, చివరికి భౌతికమైన విషయాల కొరకు పోరాటం చేస్తున్నారు, అది కూడా దేవుడిని మరియు డబ్బుని మీరు సేవించలేరని దేవుడు మీతో చెప్పియున్నప్పటికీ (లూకా సువార్త 16:13).

దేవుని ఆత్మీయ ఆశీర్వాదాల కొరకు పోరాటం చేయడమనేది ఉత్తమమైన పని. దేవునికి చేరువ అవడానికి, దేవునికి సేవ చేయడానికి, చర్చిలో సేవ చేయడానికి, మరియు దేవుడి గురించి ఇతరులకి తెలియజేయడం కొరకు మనం పోరాటం

చేయగలము. మన హృదయాలను పూర్తిగా దేవుని కొరకు తెరచి, అతని నుండి ఏదీ కూడా దాచలేని విధంగా మనం పోరాటం చేయగలము. ఇతరులను మన కంటే యోగ్యులుగా తలచి దేవుడిని సంతోషపరచే దానిని మనం చేయగలము. దేవుని వాక్యము విని దానిని గైకొనువారు ధన్యులని ఏసు ప్రభువు చెప్పాడు (లూకా సువార్త 11:28). యాకోబు జీవితంలో లాగా కొన్నిసార్లు దేవుని ఆశీర్వాదాలు భౌతిక విషయాల రూపంలో వచ్చి చేరతాయి; తరుచుగా అవి వేరే రూపంలో వచ్చి చేరతాయి, రక్షణ లాగా కావచ్చు లేదా మారిన హృదయాల రూపంలో కావచ్చు. ఇంతకు ముందు సందర్భంలో, రవి ఆ పార్టీలకు పోకుండా వుండటం ద్వారా దేవుని ఆశీర్వాదం కొరకు పోరాడవచ్చు.

భౌతికమైన ఆశీర్వాదాలకి బదులు ఆత్మీయమైన ఆశీర్వాదాల కొరకు పోరాడటాన్ని నేను ఎంచుకుంటాను.


## 7వ పరిష్కారము



అతను చాలా బాధతో వున్నాడు. ఎస్తేరా అతని దగ్గరికి వచ్చి ఇలా అడిగింది, "ఏమైంది, ఏంటి విషయం?" జరిగినదంతా రవి మొత్తం ఆమెకి వివరించి చెప్పాడు. అందుకు ఎస్తేరా అందులో బాధపడటానికి ఏమీ లేదని, దేవునిని ఆనందింపజేయుటే గొప్ప ఎంపికని అతనితో చెప్పింది. ఒక పార్టీకి వెళ్ళకపోవడం వలన ఒక స్నేహితున్ని పోగొట్టుకున్నందుకు బాధపడకూడదని ఆమె అతని భుజం తట్టి వెళ్ళిపోయింది. రవి విషయాన్ని అర్థం చేసుకొని పార్టీకి వెళ్ళడానికి బదులు దేవున్ని సంతోష పెట్టడానికే ఎంచుకొన్నాడు.

## 7వ కార్యకలాపము

**ఆశీర్వాదాల కొరకు పోరాడటం**




"ఆశీర్వాదాల కొరకు పోరాడటం" అని ఒక పోస్టరు బోర్డు మీద రాసి గోడకి అతికించండి. చిన్న చిన్న కాగితం ముక్కల మీద కొన్ని ఆశీర్వాదాలని రాయండి. కొన్ని వస్తువుల కింద మరియు పైన వీటిని దాచడం ద్వారా వాటిని గదిలో పంచే విధంగా ఏర్పాటు చేయండి. పిల్లలు ఈ ఆశీర్వాదాలని వెతికి పట్టుకుని వాటిని "ఆశీర్వాదాల కొరకు పోరాడటం" అని రాసి వున్న బోర్డు మీద అంటిస్తారు. కేటాయించిన సమయం అయిపోగానే ఆ బోర్డు ముందు పిల్లలను నిలబడమని చెప్పి, ఒక్కొక్కరూ ఆ ఆశీర్వాదాలని చదవమని చెప్పండి. ఆ చదివిన ఆశీర్వాదాలలో దేన్నైనా పిల్లలు పొంది వుంటే, ఆ పొందిన వారిని చేతులు ఎత్తమని చెప్పండి.

## 7వ కాలక్రమం

యాకోబు జీవితం కొరకు గీత గీయండి.
ప్రశ్న: యాకోబు జన్మించినపుడు ఇస్సాకుకి ఎంత వయసు?
ప్రశ్న: 60 సంవత్సరాలు
ప్రశ్న: యాకోబు ఎంత కాలం జీవించాడు? జవాబు: 147.

## పజిల్ జవాబులు 7

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | డు | షి | శా | కు | డ | ష్టిం | సో | సృ | జు |
| డ | నా | చం | ద్ర | ఏ | మా | డం | ద | ష్టిం | ర్యు |
| వు | మ | ను | బు | ఆ | శా | రు | రు | డం | డు |
| పా | డ | కో | షి | శీ | దే | వు | డు | యం | డం |
| ష్టిం | యా | ప | చం | ర్వ | డ | వ | డు | ష్టిం | ఇ |
| డం | డ | ద్ధ | వు | దిం | వు | మ | దూ | డం | జ్రా |
| స్వ | పో | న | పా | చ | పా | డ | ద్ర | త | యే |
| డు | ప్న | రా | సో | బ | డం | గో | త్ర | ము | లు |
| వు | మ | ము | డి | డి | షి | శా | డ | హే | ష్టిం |
| పా | డ | ద్ర | సృ | న | చం | ద్ర | రా | డు | డం |





## ప్రశ్నలు మరియు జవాబులు 7

1. నా కొరకు ఏదైనా గొప్పగా కోరుకోవడం తప్పా? (దీని గురించి మాట్లడటానికి ప్రయత్నించండి. గొప్పదాని కొరకు దేవునితో పోరాడటం యాకోబుకి మంచి చేసింది. ఇతరులను మన కంటే యోగ్యులుగా తలచాలి, అయినప్పటికీ మన జీవితాల కొరకు గొప్ప ఆశీర్వాదాలను కోరుతూ మన ఆత్మ మరియు జీవముపై మంచి శ్రద్ధ వహించాలి!).

2. నన్ను ప్రతీ ఒక్కరూ ప్రేమిస్తున్నారనేదే అత్యంత ముఖ్యమైనది, అవునా? (నీ పొరుగువాడిని ప్రేమించడం, కాని దేవునిని యోగ్యునిగా తలచడం మధ్య వున్న ఒత్తిడి గురించి వారిని చర్చించనివ్వండి. సాధ్యమైతే మన చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండాలి అని బైబిల్ చెబుతోంది (రోమీయులకు 12:18), కాని ఇతరులు ఏ నిర్ణయాలు తీసుకున్నప్పటికీ మనం దేవునిని అనుసరించాలి (యోహాను సువార్త 21:22). కొన్ని నిర్ధిష్ట సందర్భాల గురించి చర్చించండి.).

3. నేను పొరబడితే లేదా తప్పులు చేస్తే గనుకా నేను దేవుని ఆశీర్వాదాన్ని కోల్పోతానా? (గత వారం చెప్పుకున్న పాఠం గుర్తుందా? ఏశావు అంతటినీ కోల్పోయాడు ఎందుకంటే అతని విలువలు తప్పు కాబట్టి. యాకోబు అధిక ఆశీర్వాదాన్ని పొందాడు, ఎందుకంటే అతడు దాని గురించి పోరాడాడు కాబట్టి!).

## 7వ ఆట

**సీసా యుద్ధం**

**ఒక ఖాళీ సోడాకి కొంత బరువుని ఇవ్వడానికి దానిలో కొంత ఇసుకని నింపండి.**

- ఒక నిర్ణీత స్థలాన్ని ఎంచుకోండి.
- అన్వేషిగా (దేవుని) వుండటానికి ఒక పిల్లవాన్ని ఎంచుకోండి.
- ఆ అన్వేషి వీలయినంత దూరంగా ఈ సీసాని పడవేస్తాడు.
- సీసాని పడవేసిన స్థలం నుండి దూరంగా, వ్యతిరేఖ దిశలో పిల్లలందరూ దాక్కోవడానికి పరుగెత్తుతారు. అన్వేషి సీసాని చేరేలోపు వీళ్ళందరూ దాక్కోవాలి.
- సీసాని నిర్ణీత స్థలానికి తిరిగి చేర్చిన తరువాత, దాక్కున్న పిల్లలలో ఒకర్ని పట్టుకోవడానికి అన్వేషి వెతుకుతాడు.
- అతనికి ఒకరు దొరికిన తరువాత, వారు ఆ స్థలం వద్దకి పరిగెత్తుతారు. ఆ అన్వేషి సీసాని తీసుకొని స్థలానికి కొడుతూ ఇలా అంటాడు, "1, 2, 3, రమ్య చెట్టు వెనకాలే వుంది." తరువాత అన్వేషి ఇంకొక బందీ కోసం వెతుకుతాడు.
- ఇంకా దాక్కొని వున్న పిల్లలు మిగతా వాళ్ళని ఈ విధంగా కాపాడవచ్చు: అన్వేషి అతన్ని పట్టుకోనివ్వకుండా, రాజు ఆ స్థలం దగ్గరికి పరిగెత్తి, సీసాని తీసుకొని దాన్ని నేలకేసి కొడుతూ ఇలా అంటాడు, "1, 2, 3 నాకోసం మరియు నా స్నేహితుల కోసం." అప్పుడు అన్వేషి ఆ బందీలను వదిలి పెడతాడు. ఆ విధంగా రాజు తన తోటి వారిని కాపాడిన వాడవుతాడు.
- అలా కాపాడటం జరగకపోతే, అన్వేషి ఆటగాళ్ళందరినీ పట్టుకుంటే గనుక అతనే విజేత అవుతాడు.
- మళ్ళీ ఆడటానికి, మొదట పట్టుబడ్డ బందీ కొత్త అన్వేషి అవుతాడు.

## 7వ హాజరు

**తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:**

**యాకోబు**



## 7వ హోంవర్కు

**అప్పగించబడిన పని**

**గత రెండు వారాలు మీరు దేని గురించి ఆలోచించారో మరియు దేని గురించి రాశారో వాటిని గుర్తు చేసుకోవడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని; అవి మీ కలలు మరియు మీ జ్యేష్ఠత్వము కావచ్చు. వాటి గురించి మళ్ళీ ఆలోచించండి, కొన్ని పనులు చేయడం ద్వారా మీరు వాటిని ఏ విధంగా నాశనము చేయగలరో కూడా ఆలోచించండి. ఇంట్లో మీరు తిరుగుబాటుదారునిగా వుంటే, అది మీ సహజ జ్యేష్ఠత్వమును దెబ్బతీసే అవకాశముంది. మీరు ఒక వైద్యుడు లేదా ఇంజనీరు కావాలని కలలు కంటే, పాఠశాలలో సరిగ్గా చదవకపోవడం ద్వారా ఆ కలల్ని మీరే పాడుచేసుకోవచ్చు. మంచి ఆరోగ్యమే మీ కల అనుకుంటే, దాన్ని సిగరెట్లు తాగడం ద్వారా, మత్తు మందులు లేదా మద్యం సేవించడం ద్వారా పాడుచేసుకోవచ్చు. మీ కలల్ని మరియు మీ జ్యేష్ఠత్వమును సాధించడానికి ఏ విధంగా జీవించాలో రాయండి.**

**చదవడం**

1వ రోజు: **ఆదికాండము** 37:1-11

2వ రోజు: **ఆదికాండము** 37:12-14

3వ రోజు: **ఆదికాండము** 37:25-36

4వ రోజు: **ఆదికాండము** 41:1-13

5వ రోజు: **ఆదికాండము** 41:25-41

# 8. దేవుని యందు విశ్వాసము



**వీరుడు: యోసేపు**

**ఆదికాండము** 37:2-11, 37:17-36, 39:1-41:13, 41:14-16, 41:28-40, 41:56-42:5, 45:1-15, 47:5, **హెబ్రీయులకు** 11:22

## కంఠస్థ వాక్యము 8

**"మనం మేలు చేస్తూ ఉండడంలో అలసిపోకుండా ఉందాం. మనం వదిలిపెట్టకుండా ఉంటే తగిన కాలంలో పంట కోసుకుంటాము." గలతీయులకు 6:9**

## అవసరము అనే కథ 8



**షాలిని పాఠశాలలో చదువుకుంటోంది, ఆమెకి దగ్గరిలోనే తన స్నేహితుడు డేవిడ్ కూర్చొని ఉంటాడు. వాళ్ళకి పాఠశాలకి వెళ్ళడమంటే చాలా ఇష్టం. ఈరోజు ఉదయం ఉపాధ్యాయురాలు ఒక కథని రాయమని వారికి చెప్పింది. షాలిని అది చేయడానికి ఇష్టపడింది, కాబట్టి దాన్ని అతి త్వరగానే పూర్తి చేసింది. అందరి కంటే తానే ముందుగ దాన్ని పూర్తి చేసి, "అయిపొయింది, టీచర్" అని అంది. మరి ఇంతకీ ఏమైందో తెలుసా? ఉపాధ్యాయురాలు ఆమెను పట్టించుకోలేదు, జవాబు కూడా ఇవ్వలేదు. పది నిమిశాల తరువాత డేవిడ్ కూడా రాయడం పూర్తి చేసి, "టీచర్, అయిపొయింది" అని అన్నాడు. ఉపాధ్యాయురాలు వెంటనే అతని దగ్గరికి వచ్చి, "డేవిడ్, నీ కథ చదవడానికి ఆసక్తికరంగా వుంది," అని అంది. ఇలా జరిగినందుకు షాలినికి చాలా కోపం వచ్చి ఇలా అంది, "టీచర్ అసలు నన్ను పట్టించుకోలేదు కాబట్టి నేనిక ఆమె చెప్పేదేది వినసే వినను. అయినా కూడా, నేను చేసేదాన్ని దేన్నీ కూడా ఆమె గుర్తించదు."**

## 8వ ప్రధాన పాఠం

**మనం గత వారం తెలుసుకున్న యాకోబుకు 12 మంది కుమారులు వున్నారు. యాకోబుకి ఇష్టమైన కుమారుడు యోసేపు. కాబట్టి అతనికి ఒక అందమైన చొక్కాని బహూకరించాడు. తరువాత, వారందరినీ పరిపాలించినట్లు తనకి కలలు వచ్చినట్టుగా యోసేపు తన సోదరులతో అంటాడు. సోదరులు అతన్ని వీపరితంగా అసహ్యించుకొని, అతన్ని చంపడానికి పథకం వేస్తారు! కాని దానికి బదులు వారు అతన్ని బానిసగా అమ్మివేస్తారు. దేవుని ఆశీర్వాదం ప్రతీ చెడుని**

మన నుండి దూరంగా ఉంచుతుందని క్రైస్తవులు తరచుగా భావిస్తారు. కాని దేవుడు మన కొరకు పథకాన్ని రూపొందించడానికి కష్టతరమైన పరిస్థితులను ఉపయోగించుకుంటాడు, మనం ఆయనని విశ్వసించవచ్చు.

ఐగుప్తు దేశంలోని రాజ సంరక్షక సేనాధిపతియైన పోతీఫరుకి యోసేపు అమ్మివేయబడతాడు. ఇలా జరిగినందుకు బాధపడటానికి బదులు, అతను దేవుడిని నమ్మి తనకు సాధ్యమైనదంతా చేశాడు, పోతీఫరు యొక్క ఇంటి పనులకి అధికారిగా నియమించబడ్డాడు! పోతీఫరు యొక్క భార్య యోసేపుని ఇష్టపడి తనతో పడుకోవాలని అనుకుంటుంది. యోసేపు దేవుడికి భయపడి, ఆ తప్పుడు పని చేయకూడదని అనుకుంటాడు. ఎవరైనా మిమ్మల్ని ఎల్లప్పుడూ ఒక తప్పుడు పని చేయడానికి పురిగొల్పితే గనుక, యోసేపు ఏది చేసాడో అది చేయండి: ఆ వ్యక్తితో ఒకే గదిలో కలిసి ఉండటానికి కూడా నిరాకరించండి. యోసేపు ఏ తప్పు చేయనప్పటికీ కూడా, ఆమె అతనిపై ఒక తప్పుడు నింద వేస్తుంది. దాని కారణంగా అతను అన్యాయంగా చెరసాలలో బంధించబడతాడు!

యోసేపు దేవునిని విశ్వసించాడు, దేవుడు అతనిని ఆశీర్వదించాడు కాబట్టి అతను ఆ జైలు మొత్తాన్ని నడిపించాడు! ఫరో యొక్క పానదాయకుడు మరియు భక్ష్యకారుడు ఆ చెరసాలకి వెళ్ళారు, అక్కడ ఒకరోజు రాత్రి వారికి ఒక కల వచ్చింది. వాటి యొక్క అర్థాన్ని దేవుడు తనకి తెలియజేస్తాడని యోసేపు విశ్వసించాడు. భక్ష్యకారుడు చనిపోయాడు, పానదాయకుని ఉద్యోగము తిరిగి మళ్ళీ తనకే ఇప్పించబడింది, సరిగ్గా యోసేపు చెప్పినట్టుగానే. కాని పానదాయకుడు యోసేపుని మరచి పోయాడు! మళ్ళీ ఇది కూడా ఒక అన్యాయమే!

రెండు సంవత్సరాలు గడిచిన తరువాత, ఫరో ఒక కలని కంటాడు. అప్పుడు పానదాయకుడు యోసేపుని గుర్తుకి తెచ్చుకొంటాడు. యోసేపు దేవునిని విశ్వసించడం సాధన చేసిన వాడు, కాబట్టి అతను ఫరో ముందు దేవునిని విశ్వసించాడు. ఆ దేశంలో 7 సంవత్సరాలు పంట పండుతుందని, ఇంకొక 7 సంవత్సరాలు భయంకరమైన కరవు ఉంటుందనేదే ఆ కల యొక్క అర్థం. ఇక యోసేపు యొక్క 13 సంవత్సరాల బానిసత్వం మరియు చెరసాల తరువాత ఫరో యోసేపుని ఐగుప్త దేశమంతటికీ పాలకుడిగా నియమిస్తాడు! దేశాన్ని సరిగ్గా నడిపేలా దేవుడు యోసేపుకి శిక్షణ ఇస్తాడు, యోసేపు కేవలం తన ప్రయోజనం కొరకు కాదు, కాని ప్రతీ ఒక్కరినీ కాపాడటానికి ఆ విధిని నిర్వహిస్తాడు.

కరువు ఎంత భయంకరంగా వచ్చిందంటే ప్రతీ ఒక్కరూ ఆకలితో అలమటించారు, యోసేపు వాళ్ళ కుటుంబంతో సహా. ఏ సోదరులైతే యోసేపుని బానిసగా అమ్మివేశారో, ఆ సోదరులకే బ్రతకడానికి కావాల్సిన దాన్యం ఇవ్వడానికి యోసేపు అవసరమయ్యాడు! కాని వాళ్ళు అతనిని గుర్తు పట్టలేదు, వాళ్ళు మారిపోయారో లేదో చూడటానికి వారిని యోసేపు పరీక్షించాడు. యోసేపు తన సోదరులను క్షమించి వారికి ఆ దేశములోనే ఒక స్థలమును ఇచ్చాడు. మనము దేవునిని విశ్వసించినపుడు, ఇతరులని మన్నించి వారిని దయతో చూడగలము.

యోసేపు లాగానే ఏసు క్రీస్తు కూడా ఎంతో దౌర్జన్యానికి గురైయ్యాడు. ఆయన ఏ తప్పూ చేయనప్పటికీ అన్యాయంగా ఆరోపించబడ్డాడు. తరువాత ఆయన శిలువపై చంపబడ్డాడు! యోసేపు లాగానే, ఏసు క్రీస్తు కూడా అన్ని పరిస్థితులలో

తన తండ్రిని విశ్వసించాడు. యోసేపు అధికారి అయ్యాడు, కాని ఏసు సృష్టి మొత్తానికి రాజు అయ్యాడు! కష్ట సమయాల్లో తనని విశ్వసించమని మనలని కోరుతూ, వాటన్నింటిలో మన వెంట వుండి నడిపిస్తానని దేవుడు మనకి వాగ్దానము చేస్తున్నాడు. అన్నింటిలోను తనని ప్రేమించే వారి మేలు కొరకు దేవుడు పని చేస్తాడని గ్రంథము చెబుతోంది (రోమీయులకు 8:28). తన చిత్తము ప్రకారము మిమ్మల్ని సిద్ధపరచడానికి కష్ట సమయాలను ఉపయోగించడానికి మీరు దేవునికి అనుమతిస్తారా?

నేను నా జీవితంలో దేవునిని విశ్వసించడానికే ఎంచుకుంటున్నాను, పరిస్థితులు కఠినంగా మారిన సమయంలో కూడా.


## 8వ పరిష్కారము



ఇక తరువాత షాలిని స్నేహితుడు డేవిడ్ ఆమెకి జరిగినదాన్ని గుర్తించాడు. ఆమెతో మాట్లాడి, విధేయత అనే గుణము క్రైస్తవులు ప్రతీరోజు తమతో ఉంచుకోవాలని తనకి అర్థమయ్యేలా చెప్పాడు. తన పిలుపు ఆ ఉపాధ్యాయురాలుకి వినబడలేదు కావచ్చు, అందుకనే ఆరోజు ఆమెని అలా పట్టించుకోలేదు. తన ప్రవర్తన అలా వుండటం మంచిది కాదని షాలిని గ్రహించింది. తరువాత ఇక వాళ్ళ ఉపాధ్యాయురాలితో మంచిగానే వుండటాన్ని కొనసాగించింది.

## 8వ కార్యకలాపము

విశ్వాసపు దినచర్య



వారం మొత్తం దేవున్ని ఎలా నమ్మడం అనే దాని గురించి పిల్లలు దినచర్య రాస్తారు. ప్రతీ పిల్లవాడికి రెండు పావు వంతుల కాగితాన్ని ఇవ్వండి. పిల్లలు ఆ ముక్కలని కలిపి, మడత పెట్టి, మధ్యలో పిన్నులు కొట్టి ఒక చిన్న పుస్తకంగా తయారు చేస్తారు. దాని కవరుని రంగులతో అలంకరిస్తారు. ఈ వారంలో ప్రతీరోజు దేవునిని వారు ఎలా విశ్వసించగలరో ఈ దినచర్య పుస్తకంలో రాయండి. మొదటి రోజు దీన్ని చేయడం ద్వారా వారికి సహాయం చేయండి.

## 8వ కాలక్రమం


యోసేపు జీవితం కొరకు ఒక గీత గీయండి.

ప్రశ్న: యోసేపు జన్మించినపుడు యాకోబుకి ఎంత వయసు? జవాబు: సరైన సమయం అందుబాటులో లేదు, కాని అతనికి అప్పటికి 100 సంవత్సరాల వయసు ఉంటుందని చెప్తారు.

ప్రశ్న: యోసేపు ఎంత కాలం జీవించియున్నాడు? ప్రశ్న: 110 సంవత్సరాలు.

## పజిల్ జవాబులు 8

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| జు | ఐ | డ | డం | జు | కు | మం | యం | ద్ర | సృ |
| ర్యు | గు | మం | యం | రం | వు | మా | ష్టిం | మ | ష్టిం |
| డు | ప్తు | క | నే | గు | పా | ము | రు | డ | డం |
| ద్ర | సృ | క | ల | లు | క | ను | వా | డు | ద్వే |
| మ | ష్టిం | జు | రు | ధ | ప్ర | మం | యం | ట | షిం |
| డ | డం | ద | ఫ | మం | యం | తి | చు | మం | ప |
| ద్ర | పో | మం | యం | రో | జు | యిం | దం | క | ఒ |
| మం | యం | స | మ | యో | క్ర | వు | జు | డ | డి |
| క | ని | వు | చొ | వి | సే | పా | ర్యు | జు | న |
| బా | వి | పా | క్కా | మం | యం | పు | డు | డం | డు |






## ప్రశ్నలు మరియు జవాబులు 8


1.దేవుడు చేయలేని పనులు ఏమైనా ఉన్నాయా? (లేవు, దేవుడు సర్వ శక్తిమంతుడని బైబిల్ చెబుతోంది. అతను ప్రతీదీ చూడగలిగి, కాలం మొదలైనప్పటి నుంచి ఈరోజు వరకు, ఇంకా భ్యవిషత్తులోని విషయాలు కూడా చూసి అర్థం చేసుకోగలడు).

2. మనకి చెడు సంఘటనలు జరిగేలా దేవుడు ఎందుకు అనుమతిస్తాడు? (యోసేపు విషయంలో, దేవునికి కావలసిన చోట యోసేపుని వుంచి, అతనికి శిక్షణ ఇవ్వడానికి వీలుగా అతనికి జరిగిన చెడ్డ సంఘటనలను దేవుడు ఉపయోగించుకున్నాడు. దేవుడు మన జీవమును గురించి ఎంతో శ్రద్ధ వహిస్తాడు. చెడు సంఘటనలు నిజానికి మనకు చెడ్డవి, అవి మన మంచి కోసం మాత్రమే. ఎంతో పాపం వున్న ఈ ప్రపంచంలో మనం జీవిస్తున్నామని, దేవుడు సాతానుకు ఈ భూమి మీద నడిచే అనుమతిని ఇచ్చాడనే విషయం మనం గుర్తు పెట్టుకోవాలి. కాబట్టే మరణాలు, యుద్ధాలు,

భూకంపాలు, విపత్తులు సంభవిస్తున్నాయి. అంతేకాకుండా ఎందరో మనుషులు చెడ్డ పనులు చేస్తున్నారు, అలా చేయడం అటు క్రైస్తవులని ఇటు అవిశ్వాసులని ఎంతగానో ప్రభావితం చేస్తుంది.)

3. మిగతా మతాలూ ఎందుకు మంచివి కావు? (ఏసు క్రీస్తు ఒక్కడే రక్షణకి మార్గమని బైబిల్ చెబుతోంది. దేవునితో నీతి కలిగివుండటానికి నిన్ను ఏమి చేయవలసిందిగా మిగతా మతాలు చెబుతున్నాయి?)

## 8వ ఆట




తాడు

- కనీసం ఒక్కో మీటరు దూరంగా వున్న వేరు వేరు చెట్లకి లేదా స్తంభాలకి తాళ్ళు కట్టి 1, 2 మరియు 3 అనే సంఖ్యలను సూచించే చిట్టీలను రాయండి.
- ఇతరులని తాకడానికి వీలుగా ఒక ఆరుగురు ఆటగాళ్లను పిలవండి. (మీ తరగతిలో ఎంత మంది విద్యార్థులు వున్నారు అనే దాని మీద ఆధారపడి).
- మిగతా పిల్లలందరూ చెట్లకి దాదాపు 10 మీటర్ల దూరంలో అర్ధ చంద్రాకారంలో నిలుచొని వుంటారు. ఆ మిగతా పిల్లలకి మరియు చెట్లకి మధ్యన ఈ తాకే ఆటగాళ్ళని వుంచండి.
- ఉపాధ్యాయుడు "తాడుని పట్టుకోండి" అనగానే పిల్లలందరూ అందులో ఏదో ఒక తాడుని పట్టుకోవాలి. ఆ సమయంలో ఆ ఆరుగురు తాకే ఆటగాళ్ళు వీరిని తాకకుండా ఈ పిల్లలు జాగ్రత్త తీసుకోవాలి. తాకబడ్డ వాళ్ళందరూ అక్కడే బొమ్మలా నిలుచుంటారు.
- వాళ్ళు ఒక తాడు దగ్గరికి చేరితే, అక్కడ అంతకు ముందు నుండే ఒక పిల్లవాడు నిలుచొని వుంటే గనుకా, ఒక వరుసని మొదలు పెట్టడానికి లేదా విస్తరించడానికి వాళ్ళు ఆ పిల్లవాడి చేతిని పట్టుకోవాలి. అలా తాడుని పట్టుకొని వున్న పిల్లలు లేదా ఆ తాడుని పట్టుకొని వున్న పిల్లలతో ఒక వరుసలో అనుసంధానించబడ్డ పిల్లలందరూ సురక్షితంగా వుంటారు.
- పిల్లలందరూ కూడా అలా అనుసంధానించబడితే లేదా బొమ్మలా నిలుచోవడం పూర్తయితే గనుక ఆటని కొనసాగించడానికి ఒక ఈల వేయండి. ఉపాధ్యాయుడు 1 లేదా 2 అని లెక్కపెడతాడు. అప్పుడు ఆ తాడుకి అనుసంధానించబడి వున్న పిల్లలందరూ ఆ తాడుని వదిలిపెట్టి తమను ఎవ్వరూ తాకకుండా చూసుకుంటూ ఇంకొకదాన్ని పట్టుకోవాలి. ఆ సమయంలో బొమ్మలా నిలుచున్న పిల్లలు కూడా పరిగెత్తవచ్చు. తాకడానికి వున్న ఈ ఆరుగురు ఆటగాళ్ళు మళ్ళీ మొదలుపెట్టే ముందు పిల్లలు పరిగెత్తడానికి వీలుగా ఒక ఆరు అడుగులు వెనక్కి వెళ్ళాలి.
- ఉపాధ్యాయుడు ఎప్పుడూ కూడా 1 అని అరవడు. ఎందుకంటే పిల్లలందరూ 1వ తాడు దగ్గరికి చేరినా లేదా అందరూ బొమ్మలుగా మారినా, ఆట ముగుస్తుంది.

- తాము ఎప్పుడూ కూడా 1వ తాడు మీద ఆధారపడొచ్చని, అక్కడికే అందరూ ముందుగా పరిగెత్తుతారనే విషయం పిల్లలు తెలుసుకొనేదాకా ఆడిస్తూనే వుండండి.
- 2వ మరియు 3వ తాడు ఖాళీగానే వున్నపుడు అసలు అందరూ కూడా 1వ తాడు దగ్గరికే ఎందుకు పరిగెడుతున్నారో చెప్పమని పిల్లలని అడగండి.
- అది సరిగ్గా దేవుడిని విశ్వసించడాన్ని ఏ విధంగా పోలి వుందో దాని గురించి మాట్లాడండి. ఆయన ఎల్లప్పుడూ విశ్వసించదగినవాడు, మొదటగా ఆయన దగ్గరికే మనం పరిగెడితే, ఇంకెక్కడికీ మనం పరిగెత్తాల్సిన అవసరం లేదు.

## 8వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి!
ఈరోజు కార్డు ఏంటంటే:
యోసేపు

## 8వ హోంవర్క్

**అప్పగించబడిన పని**

మనుషులను మన్నించడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని. మనందరినీ బాధించిన అనుభవాలు కొన్ని మనకు ఖచ్చితంగా వుంటాయి. వాటి గురించి మనం కోపం తెచ్చుకొని పగని పెంచుకోగలం, లేదా వారిని మన్నించడానికి ఎంచుకొని దేవుణ్ణి విశ్వసించగలము. ఈ వారంలో నిన్ను బాధపెట్టిన వారి గురించి ఎప్పుడైనా ఆలోచిస్తే, అప్పుడు "నేను వాళ్ళని మన్నిస్తాను," అని కూడా ఆలోచించండి. ఇది మీరు ఆ వ్యక్తికి చెప్పనవసరం లేదు, కాని మీరు ఒంటరిగా వున్నప్పుడు కూడా దీన్ని గట్టిగా చెప్పవచ్చు. అలా చేయడం మిమ్మల్ని ఆ కోపం నుండి విముక్తున్ని చేస్తుంది, మీరు మళ్ళీ ఆనందంగా ఉండొచ్చు. మీరు కూడా దేవుడైన మీ పరలోకపు తండ్రి లాగే వుంటారు, ఎందుకంటే ఆయన మనందరినీ క్షమిస్తాడు. మీరు ఎంతగా మనుషుల్ని మన్నిస్తే, అంతగా మీరు స్వతంత్రులు అవుతారు.

**చదవడం**

**1వ రోజు: నిర్గమకాండము** 3:2-10

**2వ రోజు: నిర్గమకాండము** 7:10-11, 20-21, 8:6-8, 16-22

**3వ రోజు: నిర్గమకాండము** 9:2-3, 6-19, 10:3-5, 21-23

**4వ రోజు: నిర్గమకాండము** 11:4, 12:12-14, 29-30

**5వ రోజు: నిర్గమకాండము** 14:5-9, 13, 21-27

# 9. పాపాన్ని వదిలివేయుట



వీరుడు: మోషే

నిర్గమకాండము 1:1-2:15, 3:1-12, 4:10-17, (7:8-13:42), 14:5-31, అపొస్తలుల కార్యములు 7:20-34, హెబ్రీయులకు 11:23-29

## కంఠస్థ వాక్యము 9

"ఎవరైనా ఘనహీనమైన వాటిలో చేరకుండా తనను శుద్ధి చేసుకుంటే వాడు పవిత్రమై, యజమాని వాడుకోవడానికి అర్హుడై అన్ని మంచి కార్యాలకూ సిద్ధపడి, ఘనత కోసమైన గిన్నెగా ఉంటాడు." 2 తిమోతికి 2:21

## అవసరము అనే కథ 9

రవి దుకాణానికి పరిగెత్తుకుంటూ వస్తున్నాడు. ఎందుకంటే వాళ్ళ అమ్మగారు వంట చేస్తోంది, అత్యవసరంగా ఒక కోడి గుడ్డు కావాలని తనకి చెప్పింది. దుకాణంలోకి వచ్చి గట్టిగా అరిచాడు, కాని అక్కడ ఎవరూ లేరు. అప్పుడే అతను కౌంటరు మీద కొన్ని డబ్బులు ఉండటాన్ని చూశాడు. వాటిని అక్కడెవరో మరచి పోయారు. చుట్టు పక్కల ఎవరూ లేకపోయే సరికి ఆ డబ్బుల వైపు బాగా చూసి వాటిని తీసుకున్నాడు.



## 9వ ప్రధాన పాఠం

యాకోబు యొక్క కుటుంబం ఇజ్రాయిలు దేశంలోకి కూడా విస్తరించి వుంది. కాని ఐగుప్తీయులు వారిని బానిసలుగా మారుస్తారు మరియు ఫరో వారి యొక్క మగ పిల్లలను చంపివేయడానికి నిర్ణయిస్తాడు. ఒక ఇజ్రాయిలు తల్లి తన బిడ్డని ఒక పెట్టెలో పెట్టి నదిలో వదిలి పెడుతుంది. ఫరో యొక్క కూతురు అతనిని కనుగొని అతనికి మోషే అని పేరు పెడుతుంది. ఐగుప్తు యొక్క రాజ కుటుంబంలోని తన స్థానాన్ని వదులుకొని దేవుని జనసమూహములో భాగంగా చేరడం ద్వారా మోషే దేవుని యందు తన విశ్వాసాన్ని ప్రకటించాడు. అతడు ఇజ్రాయేలును రక్షించాలనుకున్నాడు, కాని అతని పాపం మధ్యలో అడ్డుపడుతుంది. ఒకరోజు మోషే ఒక ఇజ్రాయేలు వ్యక్తిని కొట్టినందుకు ఒక ఐగుప్తున్ని చంపివేశాడు. కాని మోషే హృదయంలో ఇంకొక పాపం వుంది: అదే గర్వం. తనకి నచ్చిన మార్గంలో ఇజ్రాయేలుని రక్షించగలనని మోషే అనుకున్నాడు. దేవుడు గర్వంతో ఉన్న వారిని వ్యతిరేకిస్తాడని, కాని వినయంతో వున్న వారిపై దయ చూపిస్తాడని బైబిల్ చెబుతోంది. యోసేపు హృదయము మీద ఏ విధంగా దేవుడు పని చేశాడో, ఆ విధంగానే మోషే యొక్క హృదయం మీద

కూడా దేవుడు పని చేయవలసి వచ్చింది. మోషే కనుగొనబడినపుడు, తన ప్రాణాలు దక్కించుకోవడం కోసం పారిపోయి ఒక ఎడారిలో తల దాచుకుంటాడు.

40 సంవత్సరముల తరువాత, ఎంతకూ కాలిపోని ఒక మండుతున్న పొదలోంచి దేవుడు అతనితో మాట్లాడతాడు. మోషేని వెనక్కి వెళ్ళమని దేవుడు ఆదేశిస్తాడు. కాని ఈసారి మాత్రం దేవుడే ఇశ్రాయేలీయులను రక్షించడానికి సిద్ధపడతాడు, మోషే దేవుడు ఆదేశించిన మార్గంలోనే పనులు చేస్తాడు. తను ఇశ్రాయేలును రక్షించలేనని, గొప్పగా మాట్లాడటంలో మరియు ప్రజలను నడిపించడంలో అంత నేర్పరితనము తనకి లేదనే విషయాన్ని మోషే గుర్తించాడు. అది చాలా గొప్ప విషయం! మనకు అంత గొప్ప నేర్పరితనము లేని పనిలో కొన్నిసార్లు దేవుడు మనలని ఉపయోగించుకుంటాడు. కాబట్టి దేవుడు మన ద్వారా కార్యములు చేస్తున్నాడనేది చాలా స్పష్టమైన విషయం.

ఇంతకు ముందు రవి దుకాణం నుండి డబ్బులు దొంగతనం చేయడం గురించి విన్నాము. రవి అలా దొంగతనం చేస్తున్న సమయంలో దేవుడు అతనిని ఉపయోగించుకోలేదు. మనం పశ్చాత్తాపపడి మన గర్వాన్ని వదిలేస్తే దేవుడు మనలని ఉపయోగించుకోవచ్చు. ఇక ఆ తరువాత దేవుడు మనలని పిలిచినపుడు, మనకి ఎటువంటి భయం లేకుండా వుంటుంది. ఎందుకంటే ఆ కార్యాన్ని దేవుడు మన ద్వారా చేయబోతున్నాడనే విషయం మనకి తెలిసి వుంటుంది.

ఐగుప్తు దేశంలో చరిత్రలోనే గొప్పగా ప్రదర్శింపబడిన దేవుని శక్తి ద్వారా ఇశ్రాయేలీయులను రక్షించడానికి దేవుడు మోషేని ఉపయోగించుకున్నాడు. దేవుడు ఐగుప్తు దేశం మీదకి 10 తెగుళ్లను తెప్పించాడు: నీరుని రక్తముగా మార్చుట, పేలు, ఈగల గుంపుని పంపించుట, పశువులు చనిపోవుట, దద్దురులు (పొక్కులు), వడగండ్లు, మిడతలను రప్పించుట, చీకటిని రప్పించుట, ఇక చివరికి ఐగుప్తు దేశం యొక్క తొలి పిల్లలు కూడా చనిపోతారు. చివరి తెగులు సమయంలో గొర్రె పిల్లలను చంపి వాటి రక్తాన్ని వారి ఇంటి గడపలపై ఉంచమని దేవుడు ఇశ్రాయేలీయులకు చెప్తాడు. దేవుని ఆజ్ఞని పాలించిన ప్రతీ ఇంటిలోని తొలిచూలు పిల్లలు బ్రతుకుతారు. దేవుడు తన కుమారుడు ఏసుని మన కోసం ఒక గొర్రె పిల్లలాగా చనిపోవడానికి పంపించడం లాంటి సన్నివేశం అది. ఏసు యందు విశ్వాసం ఉంచడానికి, పశ్చాత్తాపపడటానికి, మరియు దేవునికి విధేయుడై ఉండటానికి బదులు చాలా మంది తాము ఎంచుకొన్న మర్గంలోనే తమని తాము రక్షించుకోవాలనుకుంటారు. మీరు దేవుని మార్గమును ఎంచుకుంటారా?

ఇశ్రాయేలీయులు దేవుడిని ఎర్ర సముద్రం వరకూ అనుసరించారు, అప్పుడు ఐగుప్తీయులు వారిని వెంబడించారు! భయపడాల్సిన అవసరం లేదని, దేవుడు వారి గురించి పోరాడి వారిని రక్షిస్తాడని మోషే ఇశ్రాయేలీయులతో చెబుతాడు. తరువాత దేవుడు ఎర్ర సముద్రాన్ని వేరు చేయగా, ఇశ్రాయేలీయులు ఆ మధ్యలో వున్న పొడి నేల మీది నుండి తమకి రెండు వైపులా వున్న నీటి గోడల మధ్య నుంచి నడుచుకుంటూ వెళ్ళిపోతారు, అయితే ఐగుప్తీయులు మాత్రం మునిగిపోతారు. దేవుని యందు వినయం మరియు పూర్తి విధేయతతో మోషే ఇశ్రాయేలీయులను తన జీవితమంతా నడిపిస్తాడు.

నా పాపము కొరకు పశ్చాత్తాపాన్ని కలిగివుండి, దేవుని ముందు పరిశుద్ధంగా ఉండటాన్ని నేను కోరుతున్నాను.

## 9వ పరిష్కారము



ఆ డబ్బుని తిరిగి దుకాణందారునికి ఇచ్చి ఒక మంచి పని చేసే అవకాశం రవికి వచ్చింది. అతను దాని గురించే ఆలోచిస్తూ వున్నాడు, అంతలోనే ఏంతో యదార్థతని కలిగివున్న తన స్నేహితురాలు ఎస్తేరా అక్కడికి వచ్చింది. "నీ స్నేహం నాకు పనికొచ్చింది," అని రవి అన్నాడు. తన స్నేహితురాలి సహాయంతో, ఆ డబ్బులు తిరిగి ఇచ్చేసి చాలా మంచి పని చేశాడు.

## 9వ కార్యకలాపము

ఒక కథ చెప్పండి.



వార పత్రికలు తీసుకొని రండి లేదా మనుషులు, ప్రదేశాలు, మరియు వస్తువుల యొక్క ఫోటోలు కత్తిరించి తరగతికి తీసుకొని రండి (అసహజమైన లేదా సరిగ్గా లేని చిత్రాలను ఎంచుకోకండి). పిల్లలను 2 లేదా అంతకంటే ఎక్కువ బృందాలుగా ఏర్పరచండి. పాపము, మారు మనస్సు, నూతన జీవితము మొదలైనవి కలిగివున్న ఒక కథని తయారు చేయడానికి ప్రతీ బృందము కత్తిరించిన వార పత్రికలోని ఈ చిత్రాలను ఉపయోగిస్తుంది.

## 9వ కాలక్రమం

మోషే జీవితం కొరకు గీత గీయండి.

ప్రశ్న: యోసేపు జననం నుండి మోషే జననం వరకు ఎన్ని సంవత్సరాలు గడిచాయి? జవాబు: ఖచ్చితమైన సమయం అందుబాటులో లేదు, కాని దాదాపు 380 సంవత్సరాలు.

ప్రశ్న: మోషే ఎంత కాలం జీవించియున్నాడు? జవాబు: 120 సంవత్సరాలు.

## 9వ ఆట

**10 ఆజ్ఞలు**

- ఈ కార్యకలాపం కోసం మీకు 10 గుడ్లు, తుడుచుకునే గుడ్డలు, మురికిగా తయారవ్వడానికి సిద్ధపడే ఒక వ్యక్తి కావాలి.
- ఈ 10 ఆజ్ఞలలోని ప్రతీ ఒక ఆజ్ఞకి పిల్లవాని చేత ఒక గుడ్డుని పట్టించండి. అలా పట్టుకోవడానికి ఎన్నో పద్ధతులను ఎంచుకోవచ్చు. ఉదాహరణకి: అతని చేతిలో, పాదం మీద, మోకాళ్ళ మధ్యన, సంకల కింద, అతని నోట్లో, మొదలైన విధంగా ఆ గుడ్డుని పెట్టుకోవచ్చు.

- ప్రతీసారి ఆ గ్రుడ్డుని పడకుండా నిలపడం కష్టమవుతుంది. చివరగా, #10వ ఆజ్ఞ వచ్చేసరికి ఆ గ్రుడ్డుని అతని తల మీద పెట్టండి.
- ఆట సమయంలో ఈ ఆజ్ఞల గురించి మాట్లాడండి, ఒక్కదానితో పని చేయడం ఎంత సులభమో, కాని పది ఆజ్ఞలతో పని చేయడం ఎంత కష్టమో చెప్పండి. ఉదాహరణకి, 6వ ఆజ్ఞకి ఒకరిని చంపడం అంత తేలిక కాదని చెప్పండి. కాబట్టి ఆ గ్రుడ్డుని ఒక సులభమైన ప్రదేశంలో పెట్టండి (ఆ గ్రుడ్డుని ఎక్కడ ఉంచాలో పిల్లలు గట్టిగా చెప్పవచ్చు). దీని ఉద్దేశ్యమేమిటంటే అందరం పాపం చేశామని, అందుకని ఒక గ్రుడ్డుని కింద జార విడిచామని పిల్లలకు తెలపడం.
- చివరలో పిల్లవాడి తల మీద గ్రుడ్డుని పగలగొట్టండి. (పిల్లల నుండి దాచబడిన ఒక రాయితో ఆ గ్రుడ్డుని పగలగొట్టండి. పిల్లవాడి తలకి తాకించకండి, ఎందుకంటే అది నొప్పిని కలిగిస్తుంది). తను మురికిగా అవబోతున్నాననే విషయం ఆ పిల్లవాడికి తెలిసేలా చూడండి. ఇది ఒక శక్తివంతమైన దృశ్య పాఠం.


**10 ఆజ్ఞలు**

1. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
2. విగ్రహములు నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు.
3. దేవుని నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు.
4. విశ్రాంతి దినముగా ఒక రోజుని కేటాయించుము.
5. నీ తండ్రిని నీ తల్లిని గౌరవించుము.
6. నరహత్య చేయకూడదు.
7. వ్యభిచరింపకూడదు.
8. దొంగతనము చేయకూడదు.
9. నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు. (ఎవరినైనా ఆపదలో పడేయడానికి అబద్ధం చెప్పకూడదు)
10. పొరుగువానిదేది కూడా ఆశించకూడదు.

## పజిల్ జవాబులు 9

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఐ | స్పృ | క | ధ్ర | స్పృ | ఎ | ము | వు | గం | మ |
| డం | గు | మ | జ్ఞ | మ | ర్ర | స్పృ | జు | ప | రో |
| మం | యం | ప్త | నే | డ | స | ష్టిం | ర్యు | ఫ | వు |
| క | నే | మ | దే | మం | ము | తె | ధ్ర | స్పృ | జు |
| వ | డ | డం | డు | శ | ధ్ర | గు | మ | ష్టిం | చం |
| పో | ద | డం | మే | ఘ | ము | లు | డ | డం | పు |
| మం | యం | లి | క | నే | డ్డ | డం | మం | యం | టు |
| క | నే | ర్యు | వె | బి | ర్యు | ప్ర | స్పృ | మం | మ |
| మో | షే | డు | టి | ళ్ళు | డు | మ | భు | క | నే |
| క | నే | చం | ధ్ర | స్పృ | టు | క | నే | వు | డం |




## ప్రశ్నలు మరియు జవాబులు 9

1. దేవుడు నన్ను గనుక మన్నిస్తే, నేను పాపం చేసినపుడు అది ఎలా పని చేస్తుంది? (రోమీయుల సందిగ్ధ స్థితి 7. దేవుడు మనలని మన్నించబోతుంటే పాపం చేయకుండా ఎందుకు జాగ్రత్త తీసుకోవాలి? పాపము ఎప్పుడూ కూడా దేవునికి వ్యతిరేఖమైనది, కాబట్టి శిక్షించబడాలి. ఏసు మనలని మన్నిస్తాడు, కాని పాపమునకి సంబంధించిన ఫలితాలు ఎప్పుడూ వుంటాయి. ఉదాహరణకి, నేను తరగతిలో చెడ్డగా ప్రవర్తిస్తే గనుక, దేవుడు నన్ను క్షమించినప్పటికీ నేను శిక్షించబడతాను).

2. నేను ఏదైనా పెద్ద తప్పు చేస్తే ఎలా మరి? (ఈ ప్రశ్నకు గల ఉద్దేశ్యమేమిటంటే దేవుడు పెద్ద పాపాలను మన్నిస్తాడని తెలుసుకునేలా విద్యార్థులకి సహాయం చేయడం. కాని మనం అప్పటికీ కూడా పశ్చాత్తాపపడి పాప క్షమాపణ కోసం ప్రార్థించాలి. అంతేకాకుండా, మనం ఎవరినైనా తీవ్రంగా బాధిస్తే, దేవుడు మనలని మన్నించినప్పటికీ మనం జైలుకి వెళ్ళవచ్చు. మత్తు మందులు, హింస, లేదా శృంగారం మొదలైనటువంటి వ్యవహారాలు మన భవిష్యత్తుని మనం కోరుకొని విధంగా మార్చేయవచ్చు).

3. నేను ఏదైనా మంచిని చేయ ప్రయత్నిస్తూ పాపము చేస్తే సరైనదేనా? (దీన్ని మన ఉద్దేశ్యాలకు మరియు మన క్రియలకు మధ్యగల యుద్ధమని చెప్పవచ్చు. దేవుడు మన ఉద్దేశ్యాల గురించి పట్టించుకుంటాడు, పౌలు ఇలా అంటాడు, "మేలు కలుగుటకు మనము పాపము చేయడాన్ని కొనసాగిస్తూనే వుండాలా?" జవాబు ఏంటంటే, "ఖచ్చితంగా కాదు!" - రోమీయులకు 3:5-8).

## హాజరు 9




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి!
ఈరోజు కార్డు ఏంటంటే:
మోషే

## 9వ హోంవర్క్

**అప్పగించబడిన పని**

మీరు పాపము చేసిన ఎలా స్పందిస్తారనేదాన్ని , ఉదాహరణకి; దాన్ని దాచడం లేదా దాని గురించి అబద్ధమడటం, ఇంకొక పాపం చేయడం మొదలైన వాటి గురించి రాయడమే మీకు అప్పగించబడిన పని. కొన్నిసార్లు ఇలా అనుకోవడం ద్వారా మనల్ని మనం శిక్షించుకుంటాము, "నేను మంచి వ్యక్తిని కాను, కాబట్టి నేను దీన్ని గాని దాన్ని గాని చేయుటకు అనుమతింపబడకూడదు." ఈ విధంగా మనం కుంగుబాటుకి లోనవుతాము. కాని గొప్ప స్పందన ఏంటంటే మనం పాపము చేశామని ఒప్పుకొని ఆ పాపాన్ని క్షమించమని దేవుడిని కోరడం. మీ పాపము వలన మీరు కుంగుబాటుకి లోనుకావడం దేవుడు కోరుకోడు. దాన్ని క్షమించాలనే కోరుకుంటాడు, ఆ విధంగా ఇతరులు కూడా చేయడాన్ని మీరు ప్రోత్సహించవచ్చు.

**చదవడం**

1వ రోజు: సంఖ్యాకాండము 13:1-3, 17-25

2వ రోజు: సంఖ్యాకాండము 13:26-33

3వ రోజు: సంఖ్యాకాండము 14:1-9

4వ రోజు: సంఖ్యాకాండము 14:10-16

5వ రోజు: సంఖ్యాకాండము 14:17-24

# 10. అవును నీవు చేయగలవు



వీరుడు: కాలేబు

సంఖ్యాకాండము 13:1-3, 13:17-14:9, 14:7-24, 14:30-45

## కంఠస్థ వాక్యము 10

"అయితే పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి పొందుతారు. కాబట్టి, మీరు యెరూషలేములో, యూదయ సమరయ దేశాల్లో, ప్రపంచమంతటా నాకు సాక్షులుగా ఉంటారు" అన్నాడు." అపొస్తలుల కార్యములు1:8

## అవసరము అనే కథ 10



తమ విశ్వాసాన్ని అందరితో పంచుకోవాలని, ఆ విధంగా మిగతా పిల్లలు కూడా ఏసుని విశ్వసిస్తారనే విషయాన్ని ఆదివారపు బడిలో ఎస్తేరా తెలుసుకుంది. సోమవారం విరామం తరువాత తన తరగతిలోకి తిరిగి వెళుతుండగా, ఒక అమ్మాయి ఒక బెంచి మీద ఒంటరిగా కూర్చోవడాన్ని ఎస్తేరా చూసింది. తరగతికి వెళ్ళే మార్గంలో తన స్నేహితుడు రవితో ఇలా అంది, "ఆ బెంచి మీద కూర్చున్న అమ్మాయిని చూశావా? ఖచ్చితంగా ఆమె ఒంటరితనాన్ని అనుభవిస్తోంది." అప్పుడు రవి ఇలా అన్నాడు, "అయితే ఆమెని నువ్వు ఓదార్చవచ్చు. ఏసు క్రీస్తు గురించి కూడా ఆమెకి తెలియజేసి చర్చికి రమ్మని ఆమెని ఆహ్వానించవచ్చు. ఆ విధంగా ఆమెకి ఇక ఎటువంటి ఒంటరితనమూ వుండదు." అప్పుడు ఎస్తేరా ఇలా అంది, "కాని ఇంతకీ నేనేం చేయగలను? తనకి ఏం చెప్పాలో నాకు తెలియడం లేదు. అలా చేస్తే నా మిగతా స్నేహితులు నా గురించి ఏమి అనుకుంటారో?"

## 10 ప్రధాన పాఠం

కొన్ని వందల సంవత్సరాల తరువాత, అబ్రహాము, ఇస్సాకు, మరియు యకోబుకి ఇచ్చిన తన వాగ్దానమును నెరవేర్చుట కొరకు దేవుడు ఇశ్రాయేలును నడిపించుచున్నాడు. తను వాగ్దానము చేసిన దేశమును సంచరించి చూడటానికి 12 మంది గూఢచారులను పంపమని దేవుడు మోషేతో చెబుతాడు. వారు తిరిగి వచ్చి ఆ దేశంలో పాలు, తేనే సమృద్ధిగా వున్నాయని, ఇద్దరు మనుషులు కర్ర మీద మోసుకెళ్ళేవన్ని ద్రాక్షలు అక్కడ వున్నాయని వారు చెప్పారు. వారు పెద్ద శరీరాలు కలవారు కాబట్టి మనము ఆ దేశముని తీసుకోలేమని అందులోని 10 గూఢచారులు అన్నారు. వారిని వారిస్తూ కాలేబు, "మనం దాన్ని ఖచ్చితంగా చేయగలము," అని అన్నాడు. తన శక్తివంతమైన దేవుడు తనని రక్షిస్తాడని అతను విశ్వసించాడు. దేవుడు అటువంటి విశ్వాసాన్ని ప్రేమిస్తాడు.

కాని ప్రజలు మిగతా గూడచారులను విశ్వసించారు, భయంతో గొణిగారు, వెళ్ళడానికి నిరాకరించారు. దేవుడు వారి మీద ఆగ్రహించి, ఆ 10 మందికి మరణ శిక్ష విధించాడు! వారందరూ ఎడారిలో తిరుగుతూ ఉండటమే వారికి ఇవ్వబడిన శిక్ష. దానిని నిరాకరించిన వారు సులువుగా ఓడించబడ్డారు, ఎందుకంటే దేవుడు వారితో లేడు. అలా 40 సంవత్సరాలు తిరిగిన తరువాత, ఆ తరంలో మిగినవారు కేవలం కాలేబు మరియు తనతో ఏకీభవించిన ఇంకొక గూడచారి అయినటువంటి యెహోషువ మాత్రమే. వారి విశ్వాసానికి బహుమతిగా, దేవుడు వారు చూసిన దేశమును వారికీ ఇచ్చాడు.

ఇంతకు ముందు సందర్భంలో ఎస్తేరా భయానికి గురైంది, రవి తన విశ్వాసాన్ని ధైర్యంగా వుంచుకొని ఎస్తేరాకు సాయం చేసాడు. అసాధ్యంగా కనిపించే దేని గురించైనా మనం దేవునికి విధేయత చూపించి మన విశ్వాసం కొరకు నిలబడ్డప్పుడు దేవుడు చాలా సంతోషిస్తాడు. మీరు గనుక అంగీకరిస్తే మీ జీవితం కొరకు మీరు ఊహించేదాని కంటే కూడా గొప్ప ప్రణాళికను దేవుడు కలిగివుంటాడు.

మీ అల్పవిశ్వాసము చేతనే; మీకు ఆవగింజంత విశ్వాసముండినయెడల ఈ కొండను చూచి ఇక్కడనుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును అని ఏసు చెప్పాడు (మత్తయి సువార్త 17:20). మన చర్చిలోని నాయకులను అనుసరించడం ద్వారా మనం మన విశ్వాసాన్ని ఒక విత్తనం లాగా పెంచుకోవచ్చు. యెహోషువ మోషే యొక్క పరిచారకుడు (నిర్గమకాండము 24:13). దేవునితో మాట్లాడటానికి మోషే గుడారములోనికి వెళ్ళేవాడు, కాని అతను బయటకి వెళ్ళిన తరువాత యెహోషువ మాత్రం దేవునితో ఒంటరిగానే ఉండేవాడు (నిర్గమకాండము 33:11). బైబిల్ చదవడం ద్వారా, ప్రార్థన చేయడం ద్వారా, ఇతరులతో కలిసి మాత్రమే కాకుండా ఒంటరిగా మనం వున్నప్పుడు కూడా పాటలు పాడటం ద్వారా మనం కూడా దేవునితో సమయాన్ని గడపవచ్చు. దేవుడు బైబిల్లో మరియు మన జీవితాల్లో చేసిన విషయాలను మనం గుర్తు చేసుకోగలము. దేవుడు ఐగుప్తు దేశంలో చేసిన అద్భుతాలను కాలేబు మరియు యెహోషువ చూసారు. మనల్ని ప్రోత్సహించే స్నేహితులను మనం ఎంపిక చేసుకోవచ్చు, సరిగ్గా ప్రతీ ఒక్కరినీ ప్రోత్సహించడానికి యెహోషువ ఎలా అయితే ఎంపిక చేసుకున్నాడో. దీనికి విరుద్ధంగా మిగతా ఇశ్రాయేలు ప్రజలందరూ దేవుడిని విశ్వసించని గూడచారులను ఎంపిక చేసుకున్నారు. ఒక స్నేహితుని యొక్క అవిశ్వాసము మిమ్మల్ని ప్రభావితం చేస్తుంటే గనుక, మిమ్మల్ని మీరు వారి నుండి దూరంగా వుంచుకొని, దేవునిని విశ్వసించే స్నేహితులతో ఎక్కువ సమయం గడపవచ్చు. మీయొక్క విశ్వాసము మీదనే పని చేయండి. ఎందుకంటే దేవుడు పిలిచిన సమయంలో మీరు అతని ఆదేశాల్ని పాటించడం, మీ కొరకు అయన ఏర్పరచిన జీవితాన్ని జీవించడం మాత్రమే కాకుండా, మిగతా వారిని కూడా అది చేసే విధంగా ప్రోత్సహించడం కూడా చేయవచ్చు.

దేవునికి నా అంగీకారమును తెలుపడానికే నేను ఎంచుకుంటాను. ప్రభువా, నీవు చేయదలచిన దానిని చేయడానికి నా జీవితాన్ని నీకు అర్పిస్తున్నాను, అది పెద్దదైన కావచ్చు, చిన్నదైనా కావచ్చు, లేదా ప్రమాదకరమైనదైనా కావచ్చు. నా

జీవితం నీది. భయమూ మరియు గొణగడం లేకుండా నీ కొరకు జీవించేటట్లుగా నాకు సహాయము చేయుము. నా కొరకు నీవు ఏర్పరచిన గొప్ప ప్రణాళికలను చూసే విధంగా నా కళ్ళను తెరిపించుము. నీకు ధన్యవాదాలు.

## 10వ పరిష్కారము



మధ్యాహ్న భోజన సమయంలో రవి ఇలా అన్నాడు, "ఏయ్, నేను నీతో వస్తే ఎలా వుంటుంది? ఆ అమ్మాయితో భోజనం చేసే టేబుల్ దగ్గర మనిద్దరం కలిసి కూర్చుందాం. ఏమి చెప్పాలో నాక్కూడా తెలియదు. కాని ఆమెతో దయతో వుండే విధంగా దేవుడు మనకు సాయం చేయవచ్చు." రవి తన స్నేహితుడు అయినందుకు, ఆ అమ్మాయితో తన విశ్వాసాన్ని పంచుకోవడంలో తనకి సాయం చేసినందుకు ఎస్తేరా చాలా సంతోషించింది. ఆ అమ్మాయికి ఇంటి దగ్గర ఎన్నో సమస్యలున్నాయి, కాని కొత్త స్నేహితులని సంపాదించుకొని, ఏసు తనని ప్రేమిస్తున్నాడనే విషయాన్ని తెలుసుకోవడం ఆమెకు ఏంతో తృప్తినిచ్చింది.

## 10వ కార్యకలాపం

**దేవునికి ఉత్తరం**



ఈ కార్యకలాపంలో, దేవుడు తమ జీవితాలలో ఏమి చేయాలని వారు అనుకుంటున్నారో దాని గురించి దేవునికి ఒక ఉత్తరం రాయాలి. ఇది గొప్ప కలల్ని కనడానికి పిల్లలని ప్రోత్సహిస్తుంది. ఈ అభ్యర్థన కొరకు వారం మొత్తం ఇంటి దగ్గరే ప్రార్థన చేయమని చెప్పి, అవసరమైతే ఇంకా ఎక్కువ విషయాలను ఆ ఉత్తరంలో జోడించమని పిల్లలకు చెప్పండి.

## 10వ కాలక్రమం


కాలేబు జీవితం కొరకు గీత గీయండి.


ప్రశ్న: కాలేబు జన్మించినపుడు మోషేకు ఎంత వయసు? జవాబు: ఖచ్చితమైన సమయం అందుబాటులో లేదు, కాని దాదాపుగా 40 సంవత్సరాలు అని చెప్తారు.

ప్రశ్న: కాలేబు ఎంత కాలం జీవించియున్నాడు? జవాబు: ఖచ్చితమైన సమయం అందుబాటులో లేదు, కాని అతను 110 సంవత్సరాలు జీవించాడని చెప్తారు.

## పజిల్ జవాబులు 10

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| యం | డం | క | నే | వ | చం | ద్ర | స్ృ | జ | బు |
| నే | రై | డు | షు | చం | వు | స్ృ | వి | లే | స్ృ |
| మం | చం | హో | డం | భు | గో | ష్టిం | కా | ల్లు | ష్టిం |
| చి | యె | డు | ప్ర | డు | త్ర | డ | డం | క | నే |
| క | నే | డ | డం | జ | ము | మం | యం | తే | నె |
| చం | ద్ర | మం | యం | పా | లు | క | నే | చం | ద్ర |
| నే | ల | క | నే | రు | స్ృ | స | బు | గు | ట |
| యం | డం | డం | చా | చం | ష్టిం | న | వా | డం | స్ృ |
| నే | రై | డ | క | నే | డ | యం | డం | గ్గా | ష్టిం |
| డం | గూ | చం | ద్ర | దం | డు | నే | రై | చం | నం |





## ప్రశ్నలు మరియు జవాబులు 10

1. ఎటువంటి కష్టమైన పనులు దేవుడు నిన్ను చేయమని కోరాడు? (వారి యొక్క జీవితాల్లోని వివిధ సందర్భాల గురించి మీ విద్యార్థులతో మాట్లాడండి).

2. దేవుడు నన్ను చేయమని తలచిన ఒక పనిని నేను చేయడం ద్వారా నన్ను నేను గాయపరచుకోవడం గాని లేదా వేరొక పరిస్థితిలోకి పడిపోవడం గాని జరిగితే ఎలా? (దేవుని ఆదేశాల్ని పాటిస్తూ ఎందరో మరణించారు, కాబట్టి ఎంత కష్టమైనప్పటికీ, దేవునిని అతిక్రమించడం కన్నా ఆయనకు విధేయత కలిగివుండటమే మేలు).

3. దేవుని స్వరమే విన్నానని ఎలా ఖచ్చితంగా ఉండగలను? (ఈ సూచించబడిన 3 నియమాల ద్వారా మీరు ఏ నిర్ణయాన్నైనా పరీక్షించుకోవచ్చు: 1. బైబిల్: అది బైబిల్లో మంచి విషయంగా చూపించబడిందా? 2. నా అధికారులు: దాని

గురించి మా తల్లిదండ్రులు, లేదా మా పాస్టరు గారు ఏమంటారు 3. నా ఆత్మ: మనము ఒక మంచి గొర్రెల కాపరి యొక్క గొర్రెలమని మరియు అయన స్వరమును తెలుసుకోగలమని బైబిల్ చెబుతోంది. మనము ఒక పనిని చేయాలి లేదా చేయకూడదు అని మనకి అనిపించినపుడు మన యొక్క ఆత్మని ఎలా వినాలనేదాన్ని కూడా మనం నేర్చుకోవాలి. ఈ నియమాలని అనుసరిస్తూ, అది ఖచ్చితంగా దేవుని స్వరమే అని మనం నిర్ణయించుకుంటే, దాన్ని ఖచ్చితంగా పాటించాలి, అది అసాధ్యంగా కనిపించినప్పటికీ కూడా!)

## ఆట 10

**మాయమైంది ఎవరు?**



- పిల్లలు వలయాకారంలో కూర్చొని వాళ్ళ కళ్ళు మూసుకుంటారు.
- ఉపాధ్యాయుడు ఒక పిల్లవాన్ని తాకుతాడు, అతను వెంటనే దాక్కోవడానికి వెళ్ళిపోతాడు.
- ఎవరు మాయమైయ్యారో ఊహించమని పిల్లలకి చెప్పండి.
- ఎంపిక: మీరు ఆ వలయం మధ్యలో కొన్ని వస్తువులను పెట్టవచ్చు. పిల్లలు వారి కళ్ళు మూసుకున్న తరువాత, ఉపాధ్యాయుడు అందులోంచి ఒక వస్తువుని తొలగిస్తాడు. పిల్లలు ఏ వస్తువు తొలగించబడిందో ఊహించి చెప్పాలి.

## 10వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి!
ఈరోజు కార్డు ఏంటంటే:

చారిత్రక పుస్తకాలు

## 10వ హోంవర్క్

**అప్పగించబడిన పని**

దేవుడు మీ కొరకు చేసిన ఐదు మంచి పనులని రాయడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని. తరువాత అవి మంచి విషయాలేనని మీ జీవితంలో ఎవరు అంగీకరిస్తారో ఆలోచించండి. మీరు ఎవరితోనైతే ఎక్కువ సమయం గడపాలనుకుంటారో వాళ్ళు అయివుండాలి. ఆ స్నేహితులతో మీరు ఎక్కువ సమయం గడపడానికి వీలుగా మీరు రోజు చేసేదాంట్లో ఏది మార్చగలరో దాని గురించి ఆలోచించండి. మీకు ఇప్పటికే కొంత విశ్వాసము వుంది. మీ విశ్వాసము పెరిగేలా ఇది చేస్తుంది, ఎలాగైతే ఒక మొక్కకి నీరు పోయడమనేది దాన్ని పెరిగేలా చేస్తుందో.

**చదవడం**

**1వ రోజు: సంఖ్యాకాండము** 22:1-8

**2వ రోజు: సంఖ్యాకాండము** 22:9-17

**3వ రోజు: సంఖ్యాకాండము** 22:18-25

**4వ రోజు: సంఖ్యాకాండము** 22:26-33

**5వ రోజు: సంఖ్యాకాండము** 22:34-41

# 11. దాని గురించి అస్సలు ఆలోచించకండి



**బైబిల్ కథ: బిలాము**

**సంఖ్యాకాండము** 22:1-6, 22:9-38, 23:13-21, 24:10-13

## కంఠస్థ వాక్యము 11

**"పిల్లలారా, ప్రభువులో మీ తల్లిదండ్రులకు లోబడండి. ఇది మంచిది." ఎఫెసీయులకు 6:1**

## అవసరము అనే కథ 11



**వాళ్ళ నగరంలో జరుగుతున్న ఒక సమావేశానికి హాజరవుదామని డేవిడ్ అనుకున్నాడు. వాళ్ళ అమ్మకి ఇల్లుని శుభ్రం చేయడంలో సాయపడటానికి వీలుగా తన హోంవర్కుని త్వర త్వరగా చేస్తున్నాడు. ఆ విధంగా అతనికి వెళ్ళడానికి అనుమతి వెంటనే దొరుకుతుందని. పని పూర్తి చేసి వాళ్ళ అమ్మగారితో ఇలా అన్నాడు, "అమ్మా నగరం నడిఒడ్డున ఈ సాయంత్రం జరుగబోతున్న సమావేశానికి నేను వెళ్ళొచ్చా?" "ఈ సాయంత్రం కుదరదు. మేము బయటకి వెళుతున్నాము. నువ్వు ఇంట్లో ఉంటేనే మంచిది," అని వాళ్ళ అమ్మ అతనితో చెప్పింది. డేవిడ్ ఏంతో బాధకి మరియు అయోమయానికి గురైయ్యాడు. వాళ్ళ అమ్మగారు తనకి అనుమతి ఇవ్వకపోవడం ఎలా సాధ్యం? అదే సమయంలో అతని ఆదివారపు బడిలో స్నేహితుడైన శీను డేవిడ్‌కి ఫోన్ చేసి ఇలా అడిగాడు, "నువ్వు వస్తున్నావా? నీ కోసం మమ్మల్ని ఎదురు చూడమంటావా?" అతను ఇలా జవాబిచ్చాడు, "లేదు, నేను రావడం లేదు." శీను ఇలా అన్నాడు, "డేవిడ్ ఇది దేవుడికి సంబంధించింది. నువ్వు రావొచ్చు. దేవుడు దేనికన్నా కూడా ముఖ్యం!"**

## 11వ ప్రధాన పాఠం

**గత వారం, ఇశ్రాయేలీయులు ఎడారిలో** 40 **వరకూ తిరుగుతూ వున్నారని చెప్పుకున్నాం. వాళ్ళు అలా ప్రయాణం చేస్తున్నపుడు, వారు మోయాబు భూభాగం నుండి వెళ్ళవలసి వచ్చింది. మోయాబీయులు వారి గురించి భయపడ్డారు. కాబట్టి మోయాబు రాజైన బాలాకు వారిని శపించడం కోసం బిలాము అనే ఒక వ్యక్తి కొరకు దూతలను పంపిస్తాడు. ఏమి చేయాలి అని అతను దేవుడిని అడిగినప్పుడు, దేవుడు అతన్ని వెళ్ళవద్దని చెప్పాడు. కాని బాలాకు దానికి నిరాశపడి అతను ఖచ్చితంగా రావాలని కోరుకుంటూ, పెద్ద పెద్ద అధికారులను పంపించి గొప్ప బహుమతిని ఇస్తానని ప్రమాణం చేశాడు. బిలాము వారిని ఆగమని చెప్పి దేవుడు తనతో ఏమంటాడో చూడమని చెప్తాడు. కొన్నిసార్లు మనం దేవునితో అంగీకరించము, ఆయనిని మళ్ళీ మళ్ళీ అడిగి ఆయన మనస్సుని మార్చే ప్రయత్నం మనం చేస్తుంటాము. దేవుడు అతన్ని వెళ్ళమని అనుమతించాడు, కాని అతని మీద తీవ్రమైన కోపంతో వున్నాడు. కొన్నిసార్లు దేవున్ని మనం ఒత్తిడికి**

గురి చేసినపుడు, ఆయన మనం కోరిందానికి అనుమతివ్వడం మరియు దాని ఫలితాలను కూడా అనుభవించేలా చేయడం ఈ రెండూ చేస్తాడు. అలా బిలాము మోయాబుకి వెళుతున్నపుడు, ఒక దూత మార్గ మధ్యలో అతని ముందు నిలుచున్నాడు. బిలాము అతన్ని చూడలేదు, కాని అతనిని బిలాము యొక్క గాడిద చూసింది. మొదట ఆ గాడిద ప్రక్కనున్న పొలములోనికి పరిగెడుతుంది, గోడమీద పడుతూ బిలాము యొక్క కాలుని గోడకి అదిమి, తరువాత అది మార్గంలోనే పడిపోయింది. బిలాము తన గాడిద మీద కోపంతో వున్నపుడు, దేవుడు ఆ గాడిదకి వాక్కుని ఇస్తాడు! అది ఇలా అంటుంది, "నీవు నా పైన ఎందుకు కోపంగా వున్నావు? ఇది వరకు నేనిలా ఎప్పుడైనా చేశానా?" అప్పుడు దేవుడు బిలామును చంపడానికి ప్రయత్నించిన దూతని బిలాముకి కనబడేలా చేశాడు. బిలాము తను చేస్తున్నది తప్పూ అని తెలుసుకున్నాడు. ఇశ్రాయేలుని శపించడాన్ని దేవుడు కోరుకోవడం లేదనే విషయాన్ని బిలాము తెలుసుకున్నాడు, తను బాలాకు రాజు నుండి ఎంత పెద్ద బహుమతిని పొందినప్పటికినీ. వారు అక్కడికి చేరినపుడు, బిలాము ఇశ్రాయేలుని నాల్గింతలు ఎక్కువగా దీవించాడు. ఇక దేవుడి మాట మీరడం గురించి ఎంత మాత్రమూ ఆలోచించలేదు.

ఇంతకు ముందు డేవిడ్ వాళ్ళ తల్లిదండ్రుల మాట మీరి సమావేశానికి వెళ్ళాలనుకోవడం గురించి మనం విన్నాము. వెళ్ళడానికి అతనెన్నో కారణాలను తీసుకొని రావడం చాలా సులభం, ఉదాహరణకి, ఆ సమావేశం దేవుడి గురించి కదా అని శీను కూడా అతనితో అన్నాడు. కాని తల్లిదండ్రులకి విధేయులై ఉండాలనేది మనకు దేవుడిచ్చిన ఆజ్ఞ. కాబట్టి కేవలం ఒక సమావేశం కొరకు దేవుని ఆజ్ఞ మారదు. శోధనలోకి (దుర్బుద్ధి పుట్టడం) పడకుండా మెలకువగా వుండి ప్రార్థన చేయమని ఏసు అన్నాడు (మత్తయి సువార్త 26:41). మీ ఆలోచనలని గమనించుకోండి. ఎందుకంటే, తప్పుచేయడం గురించి మీరు ఎంత ఎక్కువగా ఆలోచిస్తూ వుంటే, మంచి చేయడం మీకు అంత కష్టమవుతుంది.

దేవుని ఆజ్ఞ పాలించడంలో త్వరపడి, తప్పుడు పని చేయడానికి ఆలోచించకుండా నన్ను నేను కట్టడి చేసుకోవడానికే ఎంచుకుంటాను.


## 11వ పరిష్కారము



ఆ సమయంలో, మనం మన తల్లిదండ్రులకి విధేయులై వుండాలని, మనం విధేయులుగా ఉండటాన్ని దేవుడు ఇష్టపడతాడనే వాక్యాన్ని డేవిడ్ గుర్తు చేసుకున్నాడు. తరువాత తను ఇలా అన్నాడు, "నేను రావడం లేదు." మనం ఏం చేయాలని వాక్యము చెబుతుందో ఆ విషయాన్ని శీనుతో చెప్పాడు.

## 11వ కార్యకలాపము

**రబ్బరు బ్యాండు ఉంగరాలు**




**వారం మొత్తం దేవుడిపై ఒత్తిడి చేయకుండా ఉండటాన్ని గుర్తుంచుకోవడానికి తరగతి సమయంలో పిల్లలు ఒక రబ్బరు బ్యాండు ఉంగరాన్ని లేదా గాజుని తయారు చేస్తారు. వాటిని తయారు చేయడానికి ఈ క్రింది బొమ్మలని చూడండి, లేదా మీరు ప్లాస్టిక్ రింగులను కూడా ఉపయోగించవచ్చు.**

1. **ఒక రబ్బరు బ్యాండుని తీసుకొని దానిని మధ్యలోకి మడవండి.**
2. **మొదటి రబ్బరు బ్యాండు యొక్క మడతలోంచి ఇంకొక్క రబ్బరు బ్యాండుని దూర్చండి.**
3. **ఒక గొలుసును ఏర్పరచడానికి రబ్బరు బ్యాండుని మధ్యలోనికి మడవండి. మీకు కావలసిన సైజు వచ్చేంత వరకూ ఇదే స్టెప్పుని మళ్ళీ మళ్ళీ చేయండి.**
4. **చివరలను కలిపి కట్టడానికి ఇంకొక మడత పెట్టిన రబ్బరు బ్యాండుని ఉపయోగించండి.**

## 11వ కాలక్రమం

**బిలాము యొక్క గాడిద కథ జరిగిన ప్రాంతాన్ని కాలంలో గుర్తు పెట్టండి.**

**ప్రశ్న: దేవుని ప్రజలు అరణ్యములలో తిరిగినపుడు మోషేకి ఎంత వయసు? జవాబు: 80 సంవత్సరాలు.**

**ప్రశ్న: దేవుని ప్రజలకు వ్యతిరేకముగా బిలాము ఎప్పుడు పనిచేయడం మొదలు పెట్టాడు? జవాబు: వారు ఎడారిలో తిరుగుతున్న సమయంలో.**

## పజిల్ జవాబులు 11

**బైబిల్లోని పుస్తకాలు**

**ఆదికాండము నుండి ఎస్తేరు గ్రంథం వరకు బైబిల్లోని పుస్తకాల పేర్లు రాయండి.**

1. **ఆదికాండము**
2. **నిర్గమకాండము**
3. **లేవీయకాండము**
4. **సంఖ్యాకాండము**
5. **ద్వితీయోపదేశకాండము**

6. **యెహోషువ**

7. **న్యాయాధిపతులు**

8. **రూతు**

9. **సమూయేలు (మొదటి గ్రంథము)**

10. **సమూయేలు (రెండవ గ్రంథము)**

11. **రాజులు (మొదటి గ్రంథము)**

12. **రాజులు (రెండవ గ్రంథము)**

13. **దినవృత్తాంతములు (మొదటి గ్రంథము)**

14. **దినవృత్తాంతములు (రెండవ గ్రంథము)**

15. **ఎజ్రా**

16. **నెహెమ్యా**

17. **ఎస్తేరు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| టు | ను | కొ | సు | వే | లు | ము | ర | డా | గు |
| గా | మ | చం | ద్ర | డం | ధి | సో | జ | యం | వే |
| ద్ర | డి | వు | మ | ని | చం | ద్ర | ర | ను | సు |
| డం | డు | ద | లే | ము | వు | ము | క్షిం | ష్టిం | లు |
| దే | సో | మం | యం | సృ | పా | ద్ర | చ | డం | ను |
| వ | డా | ద్ర | ఖ | ష్టిం | ప | ట్టు | బ | ట్టు | టు |
| దూ | డం | ర | డ్గ | డం | ము | డం | డి | సృ | జు |
| త | బి | లా | ము | డం | డు | ష్ర | న | ష్టిం | వు |
| డం | కు | మా | రు | లు | చం | ద్ర | భు | డం | భు |
| చం | ద్ర | ద్ర | ను | సో | మం | యం | డం | వు | ప్ర |

## ప్రశ్నలు మరియు జవాబులు 11

1. నేను ఎవరి మాట వినాలి? (మొదటగా దేవుడి మాట వినాలి, తరువాత భూమిపై వున్న నీ అధికారుల మాట వినాలి. గుర్తుంచుకోండి, మనము దేనిని అయితే వింటున్నామని అనుకుంటున్నామో దానితో మన పెద్దవారు ఏకీభవిస్తే అప్పుడు మనం దేవునినే అనుసరిస్తున్నామనే విషయాన్ని కొన్ని సార్లు ఖచ్చితంగా నమ్మగలము.)

2. నా తల్లిదండ్రులు ఏదైనా తప్పు చేయమని నన్ను కోరితే ఎలా? (మీ తల్లిదండ్రులు తప్పు చేయగల వివిధ సందర్భాల గురించి రాయండి. తలిదండ్రుల యొక్క దృష్టి కోణాన్ని అర్థం చేసుకునేలా మీ విద్యార్థులకు సహకరించండి. ఎందుకంటే, చాలా సందర్భాలలో తల్లిదండ్రులు మంచి నిర్ణయాలే తీసుకుంటారు).

3. నేను అధిపతిని ఎప్పుడు అవుతాను? (నా అనుభవంలో, వారు పెద్దవారు అయినప్పటికీ, దేవుడు ఇతరులకి సేవ చేయమని అడగడానికి ఇంకొన్ని సంవత్సరాల కాలం ఉండొచ్చు. ప్రతిభావంతులైన పిల్లల విషయంలో, దేవుడు వారికి సంఘాన్ని అప్పగించేవరకు ఎదురుచూసేలా వారిని ప్రోత్సహించండి. ఉదాహరణకి, ఏసు క్రీస్తు మతపరమైన అధిపతులకి తన పన్నెండేళ్ళ ప్రాయంలో సవాలుతో కూడిన ప్రశ్నలను విసిరాడు, కాని ఆయనకి ముప్పై ఏళ్ళు వచ్చేటంతటి వరకూ తన సంఘాన్ని ప్రారంభించడానికి దేవుడు అనుమతింపలేదు).

## 11వ ఆట

గాడిదను పొడవకండి



- ఒక కార్డుని తీసుకొని మధ్యలో గాడిద బొమ్మ గీయండి, ఖడ్గానికి ఖాళీ ప్రదేశాన్ని వదిలిపెట్టండి. గాడిద చుట్టూ వున్న ఖాళీ ప్రదేశానికి సమానంగా ఒక ఖడ్గం బొమ్మను కూడా గీయండి.
- పిల్లలను రెండు లేదా మూడు బృందాలుగా ఏర్పరచి, ప్రతీ బృందం నుండి ఒక పిల్లవాన్ని ఎంచుకోండి.
- ఎంచుకున్న పిల్లవాడికి కత్తి ఇచ్చి, అతని బృంద సభ్యులను కళ్ళు మూసుకొమ్మని చెప్పండి.
- ఆ పిల్లవాడికి అతని బృంద సభ్యులు అరుస్తూ దిశలను తెలుపుతారు (కుడి, ఎడమ, పైన, క్రింద). కార్డు బోర్డు యొక్క ఖాళీ ప్రదేశంలో గాడిదను తాకకుండా ఖడ్గాన్ని ఉంచేటట్టుగా వాళ్ళు అతన్ని నిర్దేశిస్తారు.
- ప్రతీ బృందం పోటీ పడుతుంది, చివరికి ఒక విజేత బృందాన్ని ఎంచుకోవడం జరుగుతుంది.

## 11వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:

దేవుని ఖడ్గము

## 11వ హోంవర్క్

అప్పగించబడిన పని

మీరు దేనికైతే వ్యతిరేఖంగా తిరుగుబాటు చేస్తున్నారో దాని గురించి రాయడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని. అది మీరు చేయాల్సిన పని, కాని దాన్ని చేయడం మీరు కోరుకోవడం లేదు కావచ్చు. లేదా మీరు ఒకటి చేయాలని కోరుకుంటున్నారేమో, కాని అది మీరు చేయకూడనిది కావచ్చు. అది ఈ హోంవర్క్ లాంటిదే కావచ్చు, లేదా మీ తల్లిదండ్రులు నువ్వు చేయాలని కోరుకునేది ఏదైనా కావచ్చు. మీ హృదయానికి, మీ స్నేహితులకి, మీ కుటుంబానికి లేదా దేవునికి సేవ చేయడానికి సంబంధించిన మీ భవిష్యత్తు ఆశలకి మరియు కలలకి ఇది ఎలాంటి నష్టాన్ని కలుగజేస్తుందో ఆలోచించండి. తరువాత ఏసు మీ యొక్క రాజు అని చెబుతూ ఆయనని మిమ్మల్ని మన్నించమని కోరి

**దానిని మీ హృదయము నుండి కడిగివేయండి. ఆ తిరుగుబాటుతనం మీ నుండి దూరంగా పోయిందో లేదో కనిపెడుతూ వుండండి, అంతేకాకుండా మీకు కావలసినంత సేపు ఆ ప్రార్థనని మళ్ళీ మళ్ళీ చేయండి.**

**చదవడం**

**1వ రోజు: యెహోషువ** 5:13-6:5

**2వ రోజు: యెహోషువ** 6:6-11

**3వ రోజు: యెహోషువ** 6:12-19

**4వ రోజు: యెహోషువ** 6:20-23

**5వ రోజు: యెహోషువ** 6:24-27

# 12. దేవుని పక్షము



**వీరుడు: యెహోషువ**

**యెహోషువ** 1:1-11, 2:1-21, 3:14-4:7, 4:15-18, 5:10-6:11, 6:15, 6:20-25,

**హెబ్రీయులకు** 11:30-31

## కంఠస్థ వాక్యము 12

**"తనను ఎవరెవరు అంగీకరించారో, అంటే తన నామంలో నమ్మకం ఉంచారో, వారికందరికీ దేవుని పిల్లలు అయ్యే హక్కును ఆయన ఇచ్చాడు." యోహాను1:12**

## అవసరము అనే కథ 12



**శీను ఈ సంవత్సరపు పాఠశాల చదువును పూర్తి చేసుకోబోతున్నాడు. చివరి పరీక్షలు వచ్చేసాయి. తనకు తెలుసు తన ఉపకార వేతనాన్ని కాపాడుకోవాలంటే తను బాగా చదవాలని. కాని ఈరోజు మాత్రం అతను అతని స్నేహితులతో ఆడుకుంటున్నాడు, కార్టూన్లు చూస్తున్నాడు. ప్రతీరోజు ముగిసిన తరువాత, అతను పడుకునే ముందు ఇలా ప్రార్ధిస్తాడు, "దేవుడా, దయచేసి నాకు రేపటి పరీక్షలో సాయం చేయమని నిన్ను వేడుకుంటున్నాను. నా ఉపకార వేతనాన్ని కాపాడుకోవాలంటే నేను ఈ పరీక్షని బాగా రాయాలి. నా ప్రార్థన విన్నందుకు ధన్యవాదాలు. నాకు తెలుసు నువ్వు నాకు సాయం చేస్తావని."**

## 12వ ప్రధాన పాఠం

**యెహోషువ తన విశ్వాసాన్ని ఎలా నిర్మించుకున్నాడో గుర్తుందా? దేశముము నడిపించడానికి దేవుడు యెహోషువాని ఎంచుకుని తనతో ఎల్లప్పుడూ ఉంటానని వాగ్దానము చేశాడు.** 40 **సంవత్సరాలు నడిచిన తరువాత ఇక వాగ్దానము చేయబడిన దేశమును పొందవలసిన సమయం వచ్చింది. యెహోషువ యెరికోకు ఇద్దరు గూడచారులను పంపించాడు. రాహాబు అనే ఒక వేశ్య ఆ గూడచారులను దాచిపెట్టి పట్టణ ప్రాకారము మీద వున్న ఆమె ఇంటి కిటికిలోంచి వారు పారిపోయేలా వారికి సాయం చేస్తుంది. కిటికీకి ఒక ఎర్ర తాడు కడితే ఆమెని ఆమె యొక్క కుటుంబాన్ని కాపాడటానికి వారు అంగీకరిస్తారు.**

**యోర్దాను నదిని దాటడానికి, దేవుడి స్థానాన్ని సూచించే నిబంధన మందసమును ఎత్తుకొని యాజకులు నది మధ్యలోకి వెళ్ళి నిలుచుంటారు. ఆశ్చర్యకరమైన రీతిలో వరద స్థాయిలో వున్న నీరు ఒక్కసారిగా ఏకరాశిలో ఒక గుట్టలాగా నిలుస్తుంది. మీ చేతిలో నీటిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టుగా ఊహించుకోండి. ఇశ్రాయేలీయులు పొడి నేలపై నడిచి దేవుడు చేసిన దానిని ఎల్లప్పుడూ గుర్తుంచుకునే విధంగా అక్కడి నుండి ఒక** 12 **రాళ్ళను తీసుకొని వచ్చారు. మనం**

కూడా మన జీవితాల్లో దేవుడు ఏమి చేస్తున్నాడో రాయవచ్చు. ఇశ్రాయేలీయులు పస్కా పండుగను జరుపుకున్నారు: వారు వారి ఇంటి ద్వారముల వద్ద గొర్రె యొక్క రక్తాన్ని వుంచడం మీకు గుర్తుంది కదా?

ఒకరోజు దూసిన కత్తిని చేత పట్టుకున్న ఒక వ్యక్తిని చూశాడు. అతని దగ్గరికి వెళ్లి అతను ఇశ్రాయేలీయుల పక్షమా లేకా వారి విరోధుల పక్షమా అని అతనిని అడిగాడు. రెండు పక్షముల వైపునా కాదని, తను దేవుని యొక్క సేనాధిపతినని చెప్పాడు. అతనెవరో కాదు ఏసు క్రీస్తు!

మనం క్రైస్తవులం కాబట్టి లేదా చర్చికి వెళతాం కాబట్టి దేవుడు మన పక్షాన నిలిచాడని కొన్నిసార్లు మనం భావిస్తాము. కొన్నిసార్లు మనం తప్పులు చేస్తాము, ఉదాహరణకి, ఒక పరీక్ష కొరకు చదవకపోవడం కావచ్చు, లేదా ఒక పాపము చేయవచ్చు, ఇక తరువాత మన కోరిక కోసం దేవుడిని ప్రార్థించి చివరికి ఆయన ఎందుకు వినడం లేదని ఆలోచిస్తాము. కాని మనం దేవుని పక్షానా చేరాలి, అంతేకాని వేరొక పక్షాన కాదు. ఇశ్రాయేలీయులు పస్కా పండుగలో దేవుని పక్షాన చేరారు, ఏసుని విశ్వసించడానికి సంబంధించిన ఒక సంఘటనలో. దేవుని జనులకు సహాయం చేయడం ద్వారా మరియు తన ఇంటి కిటికీకి ఒక ఎర్రని తాడుని కట్టడం ద్వారా రాహాబు దేవుని పక్షాన నిలిచింది, ఏసుని విశ్వసించడానికి సంబంధించిన ఇంకొక సంఘటనలో. ఏసు యొక్క కాలంలో జీవించిన ఇశ్రాయేలు దేశ మతాధికారులైనటువంటి పరిసయ్యులు తాము దేవుని పక్షానే ఉన్నామని అనుకున్నారు. కాని ఏసుని నమ్మక పోవడం ద్వారా మరియు ఇతరులను దేవుని నుండి దూరంగా నెట్టడం ద్వారా వారు దేవునికి కోపం తెప్పించారు. విశ్వాసము వలన సున్కరులు మరియు వేశ్యలు వారి కంటే ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశిస్తున్నారని ఏసు వారితో చెప్పాడు (మత్తయి సువార్త 21:31-32). మన తల్లిదండ్రుల యొక్క విశ్వసములో గాని, లేదా చర్చికి వెళ్ళడంలో గాని మన విశ్వాసాన్ని పెట్టలేము. అంతేకాదు, వచ్చిన ప్రదేశముని బట్టి మనము ఇతరులను విమర్శించకూడదు. మీరు ఎక్కడి నుండి వచ్చినా సరే, మీరు రక్షించబడటానికి ఏసు క్రీస్తుని విశ్వసించాల్సిందే.

ఇశ్రాయేలీయులు నగరము చూట్టూ తిరుగుతూ అరిచారు. రాహాబు ఇంటి గోడలు తప్పా మిగతా అన్ని గోడలు క్రింద పడిపోయాయి, అంతేకాక ఇశ్రాయేలీయులు నగరాన్ని కాల్చి వేశారు. రాహాబు దేవుని జనులలో చేరడమే కాదు, ఆమె భవిష్యత్తు రాజైన దావీదుకి ముత్తమ్మగా మరియు ఏసుకి కూడా ముత్తమ్మగా మారింది. (మత్తయి సువార్త 1:5-6, 16). ఇక యెహోషువ తన మిగిలిన జీవితమంతా దేశమును నడిపించాడు.

క్రైస్తవులలో ఉన్నంత మాత్రానా దేవుడు నా పక్షాన ఉండడనే విషయాన్ని నేను గుర్తిస్తాను. ఏసుని నమ్మడం ద్వారా మరియు ఆయనకి విధేయుడై వుండడం ద్వారా నేను దేవుని పక్షాన చేరడానికి ఎంచుకుంటాను.


## 12వ పరిష్కారము



శీను రాసిన పరీక్ష చాలా కష్టతరంగా వుంది, కేవలం బాగా చదవడం వల్ల మాత్రమే ఆ పరీక్ష పాసయ్యి ఉండేవాడు. పరీక్ష పూర్తి చేసి, ఏదో విధంగా దేవుడు తనకి సాయం చేస్తాడని ఆశించాడు. కొన్ని రోజుల తరువాత అతని పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి, చదవక పోవడం వలన ఆ పరీక్షలో శీను ఫెయిల్ అయ్యాడు. అతని ఉపకార వేతనాన్ని కూడా పోగొట్టుకున్నాడు. అతను చాలా బాధపడి తన ఫోన్ తీసుకొని తన స్నేహితురాలు దీవేనకి ఫోన్ చేశాడు, ఎందుకంటే తనపై ఆమె కొంత జాలి చూపిస్తుందేమోనని.

## 12వ కార్యకలాపము

యెరికో యొక్క ప్రాకారములు (గోడలు)



పిల్లలు ప్రార్థన చేసి కొన్ని నిమిశాలు వారిని దేవుని నుండి ఏది వేరు చేస్తుందో దాని గురించి ఆలోచించనివ్వండి. యెరికో యొక్క గోడలను ఇటుకలుగా సూచిస్తూ ప్రతీ పిల్లవాడికి ఒక కాగితపు ముక్కని ఇవ్వండి. ఆ ఇటుకల పైన వారిని దేవుని నుండి అడ్డగించే లేదా వేరు చేసే విషయాన్ని రాయమని చెప్పండి. ఆ తరువాత పిల్లలను ఆ కాగితాన్ని మడిచి ఇంటికి తీసుకొని పొమ్మని చెప్పండి. వారం మొత్తములో ఆ కాగితాన్ని చూస్తూ దేవుని నుండి వారిని వేరు చేసే ఆ గోడని ఆయన కూలగొడతాడని ప్రార్థించేలా వారిని ప్రోత్సహించండి.


## 12వ కాలక్రమం

యెహోషువ జీవితం కొరకు గీత గీయండి.


ప్రశ్న: యెహోషువ జన్మించినపుడు మోషేకు ఎంత వయసు? జవాబు: ఖచ్చితమైన వయసు అందుబాటులో లేదు, కాని 40 సంవత్సరాలుగా చెప్తారు.

ప్రశ్న: యెహోషువ ఎంత కాలం జీవించాడు? జవాబు: 110 సంవత్సరాలు.

## పజిల్ జవాబులు 12




| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్యు | యె | డం | ది | న | ము | లు | డం | ర్యు | కో |
| డు | సృ | హో | డ | డం | ఆ | మం | యం | రి | డం |
| ప్రా | సో | మం | షు | సో | సృ | శీ | యె | ర్యు | వి |
| డం | కా | బూ | దే | వ | దూ | త | ర్వా | డు | జ |
| గూ | డ | ర | క్షిం | చ | బ | డి | న | ద | య |
| డ | ప | క్ష | ము | సో | మం | కు | టుం | బ | ము |
| చ | శ | త్రు | వు | లు | రెం | డు | డ | ధ్ధ | బు |
| రా | సో | మం | ము | డం | వు | ర్యు | యు | హో | డం |
| ధ్ర | హో | న | డ | దే | యొ | క్క | బు | హో | రా |
| డ | సృ | బు | మం | ప | డి | పో | యి | న | వి |



## ప్రశ్నలు మరియు జవాబులు 12


1. దేవుని చిత్తములో లేని దానిని దేనినైనా కోరుతూ చివరి సారిగా మీరు దేవునిని ఎప్పుడు ప్రార్థించారు? (టి.విలో ఎవరి కొరకైనా ప్రార్థన చేయడం, ఏ పనీ చేయాల్సి రాకుడదని ప్రార్థన చేయడం, ఇంకొక విద్యార్థి ఒక ఆటలో ఓడిపోవాలని ప్రార్థన చేయడం మొదలైన నవ్వు పుట్టించే ప్రార్థనల గురించి మాట్లాడండి.).

2. దేవుడు చాలా గొప్పవాడు; ఆయన నాకు గొప్ప స్నేహితుడిగా ఎలా ఉంటాడు? (దేవుని యొక్క వివిధ అంశాల గురించి మాట్లాడండి, అయన గొప్పతనం, అదే కాకుండా అయన ప్రేమ. ఆయన మనలని ఎరిగియున్నాడనే నిజం గురించి కూడా మాట్లాడండి).

3. దేవుడు నా నుండి ఏమి కోరుతున్నాడు? (దేవుని నుండి మనకు వివిధ బహుమతులు మరియు వివిధ శారీరక సామర్థ్యాలు ఇవ్వబడ్డాయి. అయన మహిమను ఈ ప్రపంచంలో చూపించడానికి మరియు అయన కొరకు ఇంకెందరో మనుషులను చేరడానికి దేవుడు మనందరినీ ఒక మార్గములో లేదా ఇంకొక మార్గములో ఉపయోగించుకుంటాడు. మీరు ఏ బహుమతుల్ని కలిగి వున్నారు? ఏ శక్తి సామర్థ్యాలను కలిగివున్నారు? మనకు ప్రతిభ లేని చోట, సామర్థ్యం లేని చోట కూడా దేవుడు మనలని ఉపయోగించుకోగలుగుతాడనే విషయాన్నీ కూడా గుర్తుంచుకోండి. కొన్నిసార్లు మన బలహీనత ద్వారా అయన గొప్పతనాన్ని చూపించాలనుకుంటాడు. ఆయన మన నుండి కోరిన దానికి సిద్ధంగా వుండే మరియు అందుబాటులో వుండే హృదయం గురించి ఆయన ఎక్కువ శ్రద్ధ వహిస్తాడు).


## 12వ ఆట

ఈ బొమ్మ గీయండి



- కంఠస్థ వాక్యముతో కూడిన ఒక పోస్టరును సిద్ధం చేయండి. మధ్య మధ్యలో కొన్ని పదాలను వదిలి పెట్టి ఖాళీలను ఏర్పరచండి.
- ఇది ఆడే క్రమంలో, విద్యార్థులు ఆ వాక్యాన్ని బైబిల్లో కనుగొని, ఆ పోస్టరు మీది వాక్యములో ఏ పదాలు తొలగించబడ్డాయో చెప్తారు.
- ఖాళీ ప్రదేశాల్లో తొలగించబడిన పదాలను సూచిస్తూ విద్యార్థులు బొమ్మలు గీస్తారు. (ఒకటి కంటే ఎక్కువ మార్గాలలో ఆ తొలగించబడిన పదాలు చూపించబడవచ్చు.)
- మీ బృందం చాలా పెద్దదయితే, దాన్ని 4 నుండి 6 బృందాలుగా విభజించి ప్రతీ బృందం కొరకు ఒక కాపీని తయారు చేయండి.
- అన్ని బొమ్మలు గీయబడిన తరువాత, వారు ఆ వాక్యమును చక్కగా నేర్చుకునేంతటి వరకూ వారితో దాన్ని కొన్నిసార్లు పలికించండి.

## 12వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:
యెహోషువ

## 12వ హోంవర్క్

**అప్పగించబడిన పని**

**ఒక సమూహంలో ఉండటానికి మాత్రమే మీరు ఒక క్రైస్తవుడిలా నటిస్తున్నారో, లేదా మీరు నిజంగానే ఏసుని నమ్ముతున్నారో అనే విషయాన్ని ఆలోచించడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని. ఇది మీకు మొదటి సారి అయితే లేదా, మీకు ఖచ్చితంగా తెలియకపోతే, ఏసుని నమ్మడం ద్వారా దేవుని కుటుంబంలో ఎలా చేరాలో మీ యొక్క ఆదివారపు బడిలోని ఉపాధ్యాయున్ని అడగండి. మీరు ఇదివరకే దేవునిని విశ్వసించి వుంటే గనుక, మీకన్నా వేరుగా వున్న ఇంకొకరికి ఏదైనా మంచి మాట చెప్పండి, ఉదాహరణకి వారి దుస్తులను పొగడటం ద్వారా లేదా వారి ఆటలు ఆడే తీరుని మెచ్చుకోవడం ద్వారా.**

**చదవడం**

**1వ రోజు: యెహోషువ** 7:1-12

**2వ రోజు: యెహోషువ** 7:13-19

**3వ రోజు: యెహోషువ** 7:20-26

**4వ రోజు: యెహోషువ** 8:1-13

**5వ రోజు: యెహోషువ** 8:14-29

# 13. ఏదియూ ఉంచుకోకు



**బైబిల్ కథ: ఆకాను**

**యెహోషువ** 6:17-19, 7:1-12, 7:20-8:7, 8:18-27

## కంఠస్థ వాక్యము 13

**“కాని, మన పాపాలు మనం ఒప్పుకుంటే, మన పాపాలు క్షమించడానికీ, సమస్త దుర్నీతి నుండి శుద్ధి చేయడానికీ ఆయన నమ్మదగినవాడు, న్యాయవంతుడు.” 1 యోహాను1:9**

## అవసరము అనే కథ 13



**టీచరు అడగక ముందే ఇవ్వడానికి తరగతిలో తన సైన్సు పనిని పూర్తి చేసే పనిలో వున్నాడు రవి. అతనికే ఎక్కువ మార్కులు రావాలని అనుకుంటున్నాడు. ఇంతలోనే ఒక స్నేహితుడు పరిగెత్తుతూ వచ్చి, రవి చేస్తున్న పనికి తాకి దానిని కింద పడేశాడు. అది కింద పడి పూర్తిగా పాడై పోయింది. దాని వలన ఇక టీచరుకి అప్పగించడానికి రవి దగ్గర ఏదీ లేదు. రవికి విపరీతమైన కోపం వచ్చింది, కాని ఆ పిల్లవాడు సహ విద్యార్థులందరి ముందు, టీచరు ముందు క్షమాపణ చెప్పాడు. ఇక అప్పుడు రవి చేయాల్సింది ఏదీ లేదు. "నువ్వు క్షమాపణ కోరావు, కాబట్టి నేను నిన్ను క్షమిస్తున్నాను," అని అనడం కన్నా వేరొక మార్గం అతనికి లేదు. కాని నిజానికి రవి అతన్ని క్షమించలేదు. అతను ఇలా నుకున్నాడు, "నేను కూడా ఏదో ఒకరోజు ఇతనికి ఇలానే చేస్తాను, ఇక అప్పుడు ఒక ముఖ్యమైన దానిని నష్టపోతే ఎలా వుంటుందో అతనికి తెలుసొస్తుంది." దాని తరువాత టీచరు ఇచ్చే ఒక పెద్ద, ముఖ్యమైన పని గురించి ఎదురు చూశాడు. ఒకరోజు టీచరు అలాంటి ఒక పనినే వారికి అప్పగించింది. "ఇప్పుడు ఇది నా అవకాశం!" ఇక తన పగని తీర్చుకునే క్రమంలో, రవి దుకాణానికి వెళ్లి సోడా కొన్నాడు. తన సహ విద్యార్థి చేస్తున్న పని మీద "పొరపాటున" ఆ సోడాని పడవేయడమే అతని ఉద్దేశ్యం.**

## 13వ ప్రధాన పాఠం

**గతవారం, యెహోషువ మరియు ఇశ్రాయేలీయులు యెరికో పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ పట్టణములో ప్రతీదీ తనకు చెందినదే అని దేవుడు వారికి చెప్పాడు, కాబట్టి దానిని పూర్తిగా కాల్చివేసి తమ కొరకు ఏమియూ ఉంచుకోకూడదని అతని ఉద్దేశ్యం. మిగతా పట్టాణముల నుండి కొల్లగొట్టినదంతా ఇశ్రాయేలు కోసం. మన జీవితాలలో, ప్రతీదాంట్లో మొదటిది దేవునికి చెందినది, కాబట్టి మనము దానిని దేవునికే అర్పించాలి.**

యెహోషువ మరియు ఇశ్రాయేలీయులు తరువాతి నగరమైన హాయిని స్వాధీనం చేసుకోవడం చాలా సులభమని అనుకున్నారు. ఇశ్రాయేలీయులు అంత వరకు గెలిచిన యుద్ధాలతో పోలిస్తే అది చాలా చిన్నది. మన పాపము మీద విజయం సాధించడానికి మరియు దేవుని కొరకు మంచి పనులు చేయడానికి మనలోనే దేవుడు పరిశుద్ధాత్మను ఇచ్చాడు, ఉదాహరణకి తల్లిదండ్రులతో దయగలిగి వుండటం లాంటిది. దేవుని సహాయంతో అది మనకు సులభంగా కూడా అనిపిస్తుంది. ఇశ్రాయేలీయులు ఆ నగరం మీదకి కొద్ది మందిని మాత్రమే పంపిస్తారు, కాని ఈసారి మాత్రం వారు చాలా సులభంగా ఓడిపోతారు! అప్పుడు యెహోషువ దేవునితో ఈ విధంగా మొర పెట్టుకున్నాడు, "నీవు మా వెంబడి ఎందుకు లేవు? ఈ దేశపు ప్రజలు మమ్మలినందదరినీ చంపి వేస్తారు, ఇక నీవు గొప్ప దేవుడివని ఎవ్వరూ నమ్మరు కూడా!" దేవుడు అతనిని ఏడవడం మాని లేచి నిలుచొమ్మని చెప్పాడు. దేవునికి అవిధేయత ప్రదర్శిస్తూ, ఆయనకి అబద్ధము చెబుతూ ఎవరో యెరికో పట్టణములో కొల్లగొట్టినది కొంత ఇంకా వారి దగ్గరే దాచి పెట్టుకున్నారని, అందుకే ఓడిపోయారని దేవుడు అతనితో చెప్పాడు. మీరు ఒకరోజు మీ తల్లిదండ్రులతో అబద్ధము చెప్పారనుకోండి. మీరు మీ తల్లిదండ్రుల నుండి, మీ ఉపాధ్యాయుల నుండి, మీ స్నేహితుల నుండి ఏదైనా దాచడం మీకు కుదురుతుందేమో. కాని దేవుడు అన్నింటినీ చూడగలడు, ఆయనకు అన్నీ తెలుసు. కొన్ని రోజుల తరువాత మీ తల్లిదండ్రులతో దయగలిగి వుండడం కష్టమని తెలుసుకుంటారు, తరువాత మీరు దేవునికి మొరపెట్టుకుంటూ ఆయన మీ వెంబడి ఎందుకు లేడని ప్రశ్నిస్తారు. దానికి బదులుగా, యెహోషువ ఎలా చేశాడో అలా చేసి, మీరేమైనా తప్పు చేశారేమో దేవుడిని అడగండి. అలా మీరు చేసినపుడు, దేవుడు మీకు త్వరగా సాయం చేస్తాడు. ఎందుకంటే, ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు, మరియు మీకు ఏది ఉత్తమమైనదో దాన్ని చేయగోరుతున్నాడు. ఎలా అయితే పొరుగు దేశాలు ఆలోచించిన దాని మీద కాకుండా ఇశ్రాయేలీయులు చేసిన దాని మీద దేవుడు ఎక్కువ శ్రద్ధ వహించాడో, అలాగే ఆయన మీ ఖచ్చితమైన విజయం గురించి కాకుండా, మీయొక్క హృదయం కొరకు ఎక్కువ శ్రద్ధ వహిస్తాడు. మన పాపములను మనము ఒప్పుకుంటే, దేవుడు నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులుగా చేస్తాడని బైబిల్ అంటోంది. మీరు చేసిన తప్పుని దేవుడు మీకు చూపిస్తే, వెంటనే వెనక్కి వెళ్ళి సరిదిద్దుకోండి. మీ తల్లిదండ్రులతో అబద్ధం చెబితే, వారికి నిజం చెప్పండి. మీరు దేన్నైనా దొంగిలిస్తే, వెంటనే తిరిగి ఇచ్చేయండి. ఎవరితోనైనా చెడ్డగా ప్రవర్తిస్తే, వారికి క్షమాపణ తెలియజేయండి. రవి లాగానే మీరు కూడా ఏదైనా పగని పెంచుకుంటే, ఆ వ్యక్తిని మన్నించి వారిపై ప్రతీకారం తీర్చుకోవడం మానేయండి. దేవునికి చెందినది మీరేదైనా తీసుకుంటే, దానిని తిరిగి ఇచ్చేయండి. మీరు ఎంత త్వరగా పశ్చాత్తాపపడితే, దేవుడు అంత త్వరగా ముందుగు వెళ్ళడంలో మీకు సాయం చేసి, మీకు విజయం దక్కేలా సాయం చేస్తాడు.

దేవుని నుండి ఏదైనా ఉంచుకోవడం లేదా దాచడానికి నేను ప్రయత్నించను, మరియు నేను తప్పు చేసినపుడు పశ్చాత్తాప పడటానికి ప్రయత్నిస్తాను.

## 13వ పరిష్కారం



కాని ఈ అవకాశం కోసం రవి ఎదురు చూస్తున్నపుడు, అతను ఏమి చేయబోతున్నాడో దీవేనకి అర్థంమైంది. హృదయంలో ప్రతీకారాన్ని వుంచుకొని ఇంకొకరిని మన్నించక పోవడం తప్పు అని దీవెన అతనితో చెప్పింది. దేవునికి ఇటువంటి విషయాలు నచ్చావు. తను తప్పుగా ఆలోచిస్తున్నానని రవి అర్థం చేస్తుకున్నాడు. అతను దేవునిని ప్రార్థించి, అతని స్నేహితున్ని క్షమించాడు.

## 13వ కార్యకలాపం

ఇది నాది కాదు



టేబుల్ మీద వారికి సంబంధించిన వ్యక్తిగత వస్తువులను పెట్టమని పిల్లలకు చెప్పండి. అందులోంచి ఒక దానిని తీసుకొని, "ఇది మీకు కావాలా?" అని ఎవరినైనా అడగండి. అది ఆ పిల్లవాడిది గనుక కాకపోతే, అతను వెంటనే, "అది నాది కాదు, నేను పరుల సొమ్ముని ఆశించను, నాది కానిది నేను తీసుకొను." అందరూ పాల్గొనేలా ప్రతీ వస్తువుతో మళ్ళీ మళ్ళీ ఇదే చేయండి. పిల్లలు చాలా చిన్నవాళ్ళు అయితే, ఈ జవాబుని కుదించి, "అది నాది కాదు" అని మాత్రం చెప్పించండి.

## 13వ కాలక్రమం

ఆకాను యొక్క అవిధేయత కథ జరిగిన సమయాన్ని కాలక్రమంలో గుర్తు పెట్టండి.

ప్రశ్న: హాయిని జయించినపుడు యెహోషువాకి ఎంత వయసు? జవాబు: ఖచ్చితమైన వయసు అందుబాటులో లేదు, కాని అతనికి 70 సంవత్సరాలు ఉంటాయని చెప్తారు.


ప్రశ్న: ఆకాను ఎప్పుడు దేవునికి అవిధేయునిగా వున్నాడు? జవాబు: యెహోషువ మరియు ఇశ్రాయెలీయులు యెరికోని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో.

## పజిల్ జవాబులు 13

| 1 | 5 | 7 | 0 | 8 | 4 | 6 | 2 | 9 | . |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 40 | 25 | 10 | 52 | 27 | 19 | 21 | 17 | 30 | 39 |

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 5 | 0 | 4 | 9 | 0 | 8 | 0 | . | 2 | 1 | 4 | 8 | 0 |
| 0 | 1 | 5 | 6 | 1 | 6 | 9 | 4 | 1 | 0 | . | 0 | 6 | 1 |
| 6 | 9 | 1 | 0 | 9 | 7 | 1 | 0 | . | 5 | 8 | 1 | 5 | 8 |
| 0 | 6 | 9 | 2 | 5 | 0 | 8 | 5 | 0 | 6 | 0 | 7 | 4 | 2 |
| 7 | 1 | 0 | 6 | 1 | . | 9 | . | 2 | 1 | 9 | 0 | 9 | 1 |
| 8 | . | 4 | 0 | 8 | 0 | 1 | 5 | 0 | 4 | 8 | 1 | 5 | 6 |
| 4 | 0 | 9 | 7 | . | 4 | . | 9 | 8 | 5 | 6 | 2 | 5 | 0 |
| 1 | 2 | 1 | 4 | 1 | 5 | 0 | 1 | 5 | 6 | 1 | 0 | . | 8 |
| 4 | 8 | 4 | 8 | 6 | 0 | 2 | 5 | 9 | 1 | 9 | 2 | 5 | 1 |
| 8 | 5 | 0 | 9 | 8 | 1 | 8 | 7 | 0 | . | 8 | 1 | 6 | 8 |
| 1 | 9 | 1 | 0 | . | 4 | . | 2 | . | 5 | 9 | . | 0 | 9 |
| 6 | 0 | . | 4 | 1 | 0 | 1 | 0 | 1 | . | 1 | 0 | . | 0 |
| 0 | 8 | 5 | 6 | 0 | 8 | 5 | . | 0 | 9 | 0 | . | 5 | 6 |
| 1 | . | 1 | 0 | 1 | . | 6 | 1 | . | 5 | 1 | 2 | 4 | 8 |
| 9 | 6 | 9 | . | 9 | 7 | 8 | 0 | . | 4 | . | 0 | 9 | . |
| 2 | 0 | 8 | 0 | . | 4 | 9 | 8 | 2 | 8 | 0 | . | 6 | 0 |
| 7 | 2 | 1 | . | 5 | 0 | 1 | . | 7 | 9 | 1 | 9 | 7 | . |
| . | 4 | . | 0 | 2 | 4 | 6 | 0 | . | 4 | 6 | 2 | 0 | 8 |
| 9 | 5 | 9 | 9 | 0 | . | 7 | 9 | 1 | . | 0 | 5 | . | 9 |
| 0 | 2 | 8 | 5 | 9 | 5 | . | 8 | 6 | 0 | 2 | . | 0 | 1 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ర్యు | రె | నే | ర్రై | డం | డు | ర్యు | ఆ | డు | ర్యు |
| డు | డు | చ్చ | డీ | యం | డం | డు | ర్రై | కా | డు |
| యం | డం | పి | గొ | ట | కు | ష్టిం | ఉం | డ | ను |
| డు | దో | డ | చు | ట్టు | టుం | డం | చ | షి | శా |
| నే | ర్రై | షిం | నే | ర్రై | బ | యం | బ | చం | ద్ర |
| ప్ర | తో | వి | జ | య | ము | డి | డి | వు | మ |
| సం | భు | డ | డు | ద్ధ | ర్యు | డు | న | పా | డ |
| పా | డ | వు | యు | పా | డు | ము | నే | ర్రై | మి |
| హో | దే | డం | డు | డ | ప | పా | డ | ట | డ |
| డు | యి | యం | డం | కో | యం | ము | ఓ | పా | డ |




## ప్రశ్నలు మరియు జవాబులు 13

1. దేవునికి తెలిసిన ఏ విషయాలను గతంలో మీరు దాచిపెట్టారు? (మాట్లాడటానికి తగిన సమయాన్ని వారికిచ్చి ఎవరైనా అలాంటి సందర్భాన్ని ధైర్యంగా పంచుకుంటారేమో అడగండి, కాని ఈ ప్రశ్నని మళ్ళీ మళ్ళీ వారిని అడగకండి).

2. దేవుని నుండి రెండవ అవకాశం ఉందా? (నిస్సందేహంగా, మనం అదే పనిని మళ్ళీ మళ్ళీ చేయదలచినపుడు, మన తల్లిదండ్రులను రెండవ అవకాశాల కోసం అడుగుతూ మోసం చేయడానికి మనం ప్రయత్నించే మార్గాల గురించి కూడా ఆలోచించండి).

3. ఇది నా జీవితం, నా సమయం, నా డబ్బు కాదా? (మీరు క్రైస్తవునిగా ఒక స్థాయికి వెళ్లినపుడు, మీరు మొత్తాన్ని దేవునికి సమర్పించినపుడు, ఇక మీదంటూ ఏదీ లేదనే విషయాన్ని మీరు గమనిస్తారు).

## 13వ ఆట



**సంగీతంతో ఆట**

- ప్రతీ విద్యార్థికి ఒక బైబిల్ వాక్యం యొక్క అక్షరాన్ని కలిగిన ఒక కార్డుని ఇచ్చి, వారందరినీ గుండ్రంగా కూర్చోబెట్టండి. ఆ బైబిల్ వాక్యం యొక్క పదాలు వరుసలో ఉండకుండా చూడండి.
- సంగీతం ప్లే అయినపుడు, పిల్లలు గుండ్రంగా వారి కార్డులను ఒకరికొకరి ద్వారా దాట వేస్తుంటారు.
- సంగీతం ఆగిన వెంటనే, విద్యార్థులు వాక్యము యొక్క వరుసలో వారి దగ్గరున్న కాగితాలను చదువుతారు.
- ఇలా కొన్ని రౌండ్లు ఆడిన తరువాత, పిల్లలు వారి దగ్గరున్న కార్డులని తీసుకొని వచ్చి, వాటిని ఒక వాక్యపు క్రమంలో అమరుస్తారు.
- వాక్యాన్ని కలిపి మళ్ళీ మళ్ళీ పలకండి.

## 13వ హాజరు




తరగతికి హాజరైనందుకు ఈరోజు కార్డుని పిల్లలకి ఇవ్వండి. వారు హీరోస్ ఆటని ఆడే విధంగా ఇంకొక కార్డుని గెలుచుకోవడానికి తరువాతి వారం కూడా రమ్మని వారిని ప్రోత్సహించండి! ఈరోజు కార్డు ఏంటంటే:

దాచబడిన బంగారం

## 13వ హోంవర్కు

అప్పగించబడిన పని

మీరు దేవుని నుండి మరియు ఇతరుల నుండి దాచి పెడుతున్న ఒక విషయం గురించి, దానిని దాచడానికి గల కారణం గురించి రాయడమే ఈ వారం మీకు అప్పగించబడిన పని. తరువాత అది మిమల్ని ఎలాంటి ప్రభావానికి గురిచేస్తుందో రాయండి. దేవునితో మీకున్న సహవాసాన్ని అది దెబ్బతీస్తుంది, అది మీకు మంచిది కాదు. కాని సరిగ్గా హాయి పట్టణంలో జరిగినట్టే, అది మీ తరగతిని మరియు దేవునితో పాటు మీరు ఎవరితోనైతే నడుస్తున్నారో వారిని కూడా అది దెబ్బతీస్తుంది. కొన్ని కారణాల వలన వారు దాన్ని గుర్తించక పోవచ్చు, ఒక బృందంగా వారు అనుకున్నంత సమర్థవంతంగా, సంతోషంగా, లేదా స్నేహపూర్వకంగా వారు ఉండకపోవచ్చు. మీకు తెలుసు ఏమి చేయాలో. దేవునితో,

మీ తల్లిదండ్రులతో, లేదా మీరు నమ్మిన టీచరుతో లేదా పాస్టరుతో ఆ పాపాన్ని అంగీకరించండి. దేవున్ని పాప క్షమాపణ కోరి, ఆయన క్షమాపణ ఎటువంటి వత్యాసాన్ని చూపెడుతుందో చూడండి.

**చదవడం**

ఈ వారం ఎటువంటి చదివే హోంవర్కు ఇవ్వబడలేదు.